319157

ఆంధ్రపత్రిక

THE ANDHRA PATRIKA- MADRAS. సంపుటం 42. సంచిక 220 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO శుక్రవారం 11-11-1955 Reg. No. M. 1118 8 పేజీలు 1 అణా

విశ్వసంస్కృతిపరిషత్తు మహాసభ

సంస్కృతం నేర్వకపోవటం వాదంకోసం చెప్పే పసలేనిమాట

పాశ్చాత్యులు 4 భాషలు నేర్వగలుగుతున్నారు

విశ్వసంస్కృతి పరిషత్తు కృషికి డా॥ పట్టాభి ప్రశంస

"నిజిక ప్రాంతీయ భాషల పుట్టుకకు, అభివృద్ధికి కారణభూతమైన మన ప్రాచీన సంస్కృతిభావమను పునరుద్ధరించే నిమిత్తం దేశంలోని జాతీయ శక్తులన్నిటినీ సమీకరించి కృషి చేయవలసిన సమయం ఆసన్నమైనదినడంలో ఏవిధమైన సందేహమూ లేదు. కేవలం విదేశీ పాలకుల పీడను విరగడచేసుకోవడమే స్వరాజ్య సాధనకు ఆకాంక్షగా కాదు. మన సాంస్కృతిక ఆర్థ్యుదయం జాతీయ పెయ్యి పందత్సరాల క్రితమే ఆగిపోయింది. దాని అభివృద్ధికి సంబంధించిన సూత్రాలన్నీ తెగిపోయినవి. ఆ తెగిన సూత్రాలను తిరిగి చేబట్టడంకూడా స్వరాజ్యసాధనలక్ష్యాలలో ఒకటి. ఇంకేగాక, పూర్వసంస్కృతి పునరుద్ధరణకు దోహదకారులయేట్లు జాతిని శిక్షణగించడంకూడా మన విధ్యుక్తధర్మం. మన ప్రాచీనులు యెంత అమూల్యమైన విజ్ఞాన సంపన్నతను తమ ఆధ్యాత్మిక శాస్త్రీయ గ్రంథాలలో పొందుపరచగలిగారో తెలుసుకుంటే, మనకి ఆశ్చర్యం వేస్తుంది. అట్టి విజ్ఞానఖనులను పున్నవ శే విషయమే విదేశీయ పరిపాలనక్రింద ఇన్నేళ్ళుగా బలిగిపోయిన మనకు తెలియకపోవడం మరి ఆశ్చర్యహేతువుగాక మానదు.



మాతృభాషలో పాటు హిందీని, సంస్కృతభాషను కూడా

(2 వ పేజీ చూడుడు)

పాశ్చాత్యులు నాలుగు బాషలైనా చదువుతారు

మన అదృష్టవశాత్తూ నవభారతశాస్త్రాంగ అనుబంధంలో పొందుపరిచిన భాషలలో సంస్కృత భాషకు కూడా స్థానం లభ్యమైంది. ఇటీవల కొన్ని సంవత్సరాలక్రితంవరకు మన కాలేజీలలో ప్రతివిద్యార్థీ విధిగా సంస్కృతభాషను అధ్యయనంచాలనే నియమం వుండేది. కొన్ని విశ్వవిద్యాలయాలలో మెట్రిక్యులేషన్ పరీక్షలలో సంస్కృతం ఒప్పనీయ భాషగా కూడా వుండేది. అందుచేత కొందరి పాఠశాలలలో సంస్కృతభాషా ప్రాధాన్యాన్ని ప్రజలకు పెట్టగలరని మనం ధైర్యం చేసి ఆడగవలసింది; ఇది ఏమంత అసాధ్యమైన కోరిక కాదు. ఎటువేరీ ఒక అక్షేపణ తరుచూ వినవస్తున్నది. విద్యార్థులు అనేకభాషలను నేర్చుకోవలసివస్తుందన్న దే ఈ అక్షేపణ. జెర్మాన్, డచ్, పోలండ్ మొదలైన యూరప్ ఖండ కాలవిద్యా విధానాన్ని ఒకసారి పరిశీలించినట్లయితే, అక్కడి ప్రతి విద్యార్థీ విధిగా రెండుభాషలు అభ్యసిస్తున్నాడనే విషయం బోధపడుతుంది. మాతృభాషతోపాటు ప్రాచీన భాషలైన గ్రీక్, లాటిన్లను, ఫ్రెంచి, జర్మన్ మొదలైన ఆధునిక భాషలలో ఏదో ఒకదాన్ని గాని, లేదా, రెండిటినిగాని అభ్యసిస్తున్నాడు.

నేర్చుకొనలేకపోవటం పసలేని వాదం

భారతదేశంలో మనం మన

కే ఎం మున్షీ
ఉత్తర ప్రదేశ గవర్నర్

ప్రజాభిప్రాయాన్ని సమీకరించాలి

"మన జీవితాలపై వైజ్ఞానిక, నైతిక, ఆధ్యాత్మిక ప్రభావాన్ని ప్రసరింప జేసిన ఉదాత్త భావగా సంస్కృతాన్ని పరిరక్షించుకోవలసినదే. దాని అభ్యాసాన్ని ప్రోత్సహించే నిమిత్తం ప్రజాభిప్రాయాన్ని సముఖంగా సమీకరించడానికి మనం సమాయత్తం కావాలి."

కే ఎం మున్షీ
ఉత్తర ప్రదేశ గవర్నర్

సబహానాం ప్రేయః కంతుసర్వేషాం శ్రేయః

శ్రీ వేలూరు శివరామశాస్త్రి

ఆంధ్రేతరభాషా సంపన్నస్య భారతస్య సంస్కారవ్యవహారయోః స్నిగ్ధయే ఏకా భాషా అవశ్యకీర్తిత్రయ వ్యాపి వివాదః। పరంతు 'కాసాభాషా?' ఇతి పృచ్ఛ ఆంధ్రీ త్యాంధ్రో ద్రావిడీతి ద్రవిడో వంగీతి వంగోవ క్తి। ఏతయోరిత్యా పశ్యోపి స్వకీయా మేవ భాషాం మన్యతే। కిమత్ర కారణమ్? మమ్వా మేకమ్, పరభాషా పరిక్రమాద్ భియం చాపగమ్.

హిందీ

పాశ్చాత్యానా మాధిపత్యే పరతంత్రతా మతే కాలే స్వయం ఘూర్ణ తోఽపి। మహాత్మా గాంధీ — 'హిందీ రాష్ట్రభాషా భవతు.' ఇత్యాశశాసే। కారణమస్య హిందీభాషిణాం సంఖ్యా బాహుళ్య మేవ త్యాపాతితోఽప్యాకం గోచరీభవతి। కింతు మహాసంగ్రామాత్ మౌర్యాయ, అంతర్జాతీయ వ్యవహారాయ చేత్యస్యోపయుక్తతా అనుపదమేవ స్ఫురిష్యతి। తత్ర్కలికం స్థితిం పంక్తిలో చ్యాపరే ద శేషాయికా మహాత్మనోఽభిప్రాయసార మన్యేన న్యతి। దాక్షిణాత్యేషు స్వల్పతియా, ఔత్తరాహేషు బహులతయా చాప్యాః ప్రచారస్య మ జ ని। పోఽయం ప్రచారోఽద్యాపి ప్రవహతి

స్వాతంత్ర్యస్య సమనంతరమ్

బ్రిటన్ దేశీయా స్వాధిపత్యయుప సమూహార్థః। ఖండితోఽపి భారతఖండ స్వాతంత్ర్యమండితో ఽభూత్। తద

2 వ పేజీ చూడుడు

దేశభాషా పండితులకు ప్రోత్సాహము

శ్రీ బెజవాడ గోపాలరెడ్డిచే ప్రభుత్వ కర్తవ్య వివరణ

ఆంధ్రపత్రికవారు విశ్వపరిషత్ పేరూ దేశసందర్భమున ప్రత్యేక సంచికను ప్రకటిస్తున్నందుకు అభినందిస్తున్నాను. భారతదేశములోని అన్ని ప్రాంతములను కొన్ని శతాబ్దముల క్రితము సంస్కృతమే సంయుక్తపరచినది. పండితులయినవారు దక్షిణాదినుంచి ఉత్తరాదికి, లేక ఉత్తరాదినుంచి దక్షిణాదికి వచ్చినపుడు కళాభావద్వారానే తమ సంభాషణల, చర్చలు, మీమాంసలు జరుపుచుండేరు. సాహిత్య సంగీత విషయము లన్నియు ఈ సంస్కృతి భాషయందే

లిఖింపబడివుండుట నుదాహరణము. అట్టి ఉన్నతిని పొంది అన్ని ప్రాంతములలో ప్రచారము పొందిన సంస్కృతము ఆంగ్ల పరిపాలనలో కొంతి భాగా వెనుకపడినదని చెప్పవచ్చును.

మృగ్యమగునా అని భయము

శాస్త్రగ్రంథముల కాకిల్యము గా నేర్చిన పండితులసంఖ్య నానాటికి తగ్గిపోవుచున్నదో ఏ వందసంవత్సరములో, లేక, రెండువందలసంవత్సరములో సంస్కృతభాషా పండితులు మృగ్యమైపోవుదురేమో అనుభయము పొడముచున్నది. 'ప్రాచీన కాలము నుంచి వైభవము వహించి కాలగర్భములో విలీనమైపోయిన అనేక జంగుపతులు మాడ్కి యీ సంస్కృతభాష కూడా విస్మృతిమైపోవలయునా? లేక దానికి బలయు గౌరవమునుపడిగి దానిద్వారా కళాభావలకు కావలసిన శక్తిప్రతిపత్తులను పొందజేయుటయా?' అను ప్రశ్నయే నేడు ఉద్భవించుచున్నది.

కృషి అవశ్యము

దేశభాషలన్నియు సంస్కృతభాషా పారగములుండి యెంతో బలమునుపొందిన శక్తిగలవైనవి. అట్టి సంస్కృతము యొక్క పూర్వదశ దేశభాషలకు ఇంకా యెంతయో అవసరము అయి వున్నది. అట్టి తిరి సంస్కృతభాషా ప్రచారము తిగిసంతగా తిరిగివచ్చుటకు

2 వ పేజీ చూడుడు



శ్రీకల్లూరి చంద్రమౌళి

సందేశం

"సంస్కృతి భాషాప్రబోధాన్ని గూర్చి ప్రచారం చేయటం తగుప్రణాళికను నిర్ణయించి వాటిని ప్రత్యేక సంస్థల అధీనమందున్న పాఠశాలలందే గాక ప్రభుత్వానుమతి బడసిన అన్ని ఉన్నతి పాఠశాలలందును బోధించే అవకాశం కలిగిందడం ఎంతో వాంఛనీయం. సంస్కృతభాషా ప్రచారం గూర్చి పండితాభిప్రాయాలను మీరు ప్రకటిస్తూ వుండటం ముదావహం. మన మాతృభాష తెలుగు; సంస్కృతమును విడిచి అభివృద్ధి కాజాలదు.

శ్రీ కాశీ కృష్ణాచార్యులు—ఆంధ్ర సంస్కృత భాషా పండితులలగురువు



డా॥ రాజేంద్రప్రసాద్— మహాసభను ప్రారంభిస్తారు

మానవ ప్రవర్తనకు సంస్కృతియే ఆధారము

శ్రీ విశ్వనాథ సత్యనారాయణ

ఏభాషయైనను రెండువిధములు. అది నాగరకభాషయైనచో మొదటిది సామాన్యభాష. రెండవది సంస్కృతిభాష. ఉపకరణములు—దైనందిన వ్యవహారములందు దైనవాని కుపయోగించు భాష సామాన్యభాష ఇట్టిభాష అనాగరకులకుగూడ నుండును నాగరకభాషలలో ఆ జాతిసంస్కృతి నిరూపకమైన బహుశబ్దజాల ముండును. అది సంస్కృతిభాష. ఒక భాషయొక్క సాంప్రదాయము తిర్వంస్కృతిభావ నాశ్రయించి యుండును. సంస్కృతికల జాతిలో సామాన్యభాషలోకూడ నీ సంస్కృతియనైన బహుశబ్దములు, భావములు అ వ్యాపించియుండును. అందుచేత విశిష్టమైన సంస్కృతిగల జాతి యొక్క సామాన్యభాషకూడ విశిష్టలక్షణవంతమై యుండును.

సంస్కృత భాష యందు గల సంస్కృతినిబట్టి సంస్కృత భాషా ధిక్యము. అనగా సంస్కృతభాష యందు గల సంస్కృతి తదితర నాగరకభాషలయందు లేదన్న మాట. సంస్కృతియనగా బహువిషయములను గూర్చిన పరిజ్ఞానము గాదు. ఆధ్యాత్మిక ప్రపంచోన్నీలక భావసమ్మేళనపరమ్య బోధనము.

నడువడి సంస్కృతిచే నిర్ణయింపబడును

మనుష్యుడు విడిగా సామాన్యజీవితము నెస్కరుడును గడపడు. దైనందిన జీవితమునందు ఆధ్యాత్మిక జీవనము కలిసియే యుండును. ఇది రెండును విడిబరుపరానివి. అనాగరకజాతికి నిజ మిత్తిమని తెలియని యొక మొద్దువంటి దేవు డున్నాడన్న భావనమాత్ర ముండును. అదియ అల్పాల్పముగ పాపపుణ్య వివిక్తు చేయించుచుండును. పరమనాగరకజాతిలో సువిస్పష్ట ధర్మాధ్యవిర్ణాయకములైన శ్రుతి, స్మృతి పురాణేతిహాసములు, పాపపుణ్యములు, ధర్మాధర్మముల సదసత్తులు, జీవాత్మ పరమాత్మలు, ఇహపరములు, సర్వము సువిస్పష్టముగ నిర్ణయించి చూపుచుండును. ఈ జాతి యందు శ్రుతి స్మృతి పురాణేతిహాస పారభూతమైన తదర్థ నిశ్చయజ్ఞానము, ఈ దమ సంధిజీవయాత్రాప్రోత్సాహకా పిండీకృత మనోభావము, సంస్కృతి యనబడును. ఈ జాతి సంస్కృతి ఈ జాతిదే. వ్యక్తిగతము, సాంఘికము, రాజకీయము, ఆధ్యాత్మికము, మొద

2 వ పేజీ చూడుడు

విద్య, నీతి, తగ్గిపోయి నిరుద్యోగము ప్రబలినది

దీనితో విద్యాలయములు ఎక్కువగా కావలెనను ఘోష

శ్రీ కోరాడ రామకృష్ణయ్య సూచనలు

మనదేశములో ప్రస్తుత మవలంబింపబడుచున్న విద్యావిధానము ఎందును పొందనిదై, ఎవరికిని తృప్తికరమైనదిగ కనబడుటలేదు. పాశ్చాత్యసంచారము, విదేశీయవిద్యావిధానము వచ్చినతోడనే ప్రాచీన గురుకులపద్ధతి, దేశీయవిద్యానము, ఆచారవ్యవహారములు పతించిపోయినవని ఛాందసు లాక్షేపైపున మీరపెట్టుచుండగా, కళాశాలలు, విశ్వవిద్యాలయములు ఎన్ని పెరిగినా ఇంకను చాలడములేదని, చదువుకొనిన వాళ్ళ కుద్యోగములులేవని, ఉద్యోగస్తులలో నీతి, శక్తి తగ్గిపోవుచున్నదని, అసలు ఇప్పటి విద్యార్థులలో విద్యాప్రమాణమే తగ్గిపోవుచున్నదని — మరియొకవైపున ఘోష బయలుదేరుతున్నది. పరిశీలించిచూడగా నీ రెండూ కూడా వాస్తవమే యని తోచకపోదు.

ప్రయత్నములు సాగుచున్నవి

విదేశీయ పరిపాలనతొలగి — దేశము స్వాతంత్ర్యముబడసినదనుటచే, ఈ విరుమపరిస్థితులనుతొలగించి, మరల దేశీయులలో జాతీయతత్వమును పెంపొందించి, ప్రాచీనాన్నత్యమును పొందించువిధానము నవలంబించుటకు సర్వప్రయత్నములు చేయబడుచున్నవి. విద్యావిధానమున మార్పు లేవలయునను దృష్టితో అనేకములను పరిశీలు, కమిటీలు పర్చలు విచారణలు జరుగుచున్నవి. క్రమముగా వెనుకటివిధానము మారుచున్నది. ఈ సందర్భమున నే తామధ్య వెనుకబడియున్న మాతృభాషను, జాతీభావ యనదగి ప్రాచ్య విజ్ఞానమని యగు సంస్కృతమునకును, ఈ విద్యావిధానమున సర్వస్థానమును వహించునట్లుచేయుట విద్యాధికుల కందరకు ముఖ్యకర్తవ్యమై యున్నది.

భిన్నతత్వములు గల నేటి కుటుంబము

కాని, ఇప్పటి హిందూదేశము వెనుకటి హిందూదేశము కాదు. ప్రాచీన హిందూదేశ మొక ప్రత్యేక కుటుంబము "ఉదార చరితానాం తు వసు

2 వ పేజీ చూడుడు

పూర్వ విద్యలు-పరిశోధనలు

శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణ

మన పూర్వవిద్యల పరిశోధనసూర్చి తిరుపతిలో మహాసభ జరుగబోతున్నది. మన రాష్ట్రపతి శ్రీ రాజేంద్ర ప్రసాదు జ్ఞానిధ్యక్షుడు మన ఆంధ్ర విద్యామంత్రి నిర్వాహకుడు ఆంధ్ర రాష్ట్ర ప్రధానమంత్రియు విద్యామంత్రియు మన పూర్వవిద్యల పునరుద్ధరణయం దాసక్తి గలవారు కనుక మన యదృష్టము. కార్యము మన గ్రామం గ జరుగునని తలంచెదము.

మన పూర్వవిద్యలు వేదములు ఇవి లోకమున కంతటికిని ప్రాచీన విద్యలే కొన్ని శతాబ్దములనుండి మన దేశము పరదేశీయులవారి యధీనమున నుండుటచేత మనవిద్యలే మరచిపోతిమి. పరులు ఏది నుంచిదిం దెం అది నుంచిది ఏదికొదం దెం అది కొదనుటకు అలవాటు పడిపోయినాము. అంతేకాదు. పరులని నుంచిది మనని చెడుని అనేస్థితికూడ వచ్చాము. ఇక మాతృముతేలేదు.

గాంధీజీ మనకు స్వరాజ్యం తెచ్చాడు ఆయన యొనర్చిన దీర్ఘ సమరములో ఎవరికో పెట్టుకొని తంటాలు బడ్డాడుగాని ఆంగ్ల విద్యాధికులయిన పాలకవర్గమును, ఆంగ్ల విద్యాసంస్థలను పొన్నెమ్మల లాగున చెక్కు చెదరకుండా ఆంగ్లప్రభుత్వ పతనమునకే నిలచినవి. ఆంగ్లప్రభుత్వము అంతరించిన తరువాతకూడ అవి అట్లేయున్నవి అవి అట్లేయున్నవి అవ్వడమే ఎట్లాపోతామన్నవి. అవి పోవడానికి సంకల్పశక్తి కాలాయిదాయిలున్నారు. అవిపోయే ఉపకరణాలు కనపడడం లేదు. ప్రతి యేటా లక్షలుగ క్రొత్తవెన్నో తయారు చేసుకొంటున్నది. తిరిగి వాయిదాలు కోరుకుంటున్నది. తమ ఉద్యోగములు కదల్చకపోతే తిరిగి మరొక అర్థశతాబ్దము బ్రిటిషు కౌనుస్సెల్లు పొలువుక్రింద ఉంటేనే బాగుండునని తలంచెదరు. మన మంత్రులు పొలించుచున్నారన్న మాటేకాని పూర్వపు పాలకవర్గముయొక్క ప్రభావమే అన్నిశాఖలయందును నిలిచి యున్నది. ఈ వర్గము గోపాలరెడ్డిగారి యొక్కయు చంద్రమౌళిగారి యొక్కయు శేషులు మనకడ మిగిలియున్నారు.

వేద పరిశోధనము

మన పూర్వవిద్యలు వేదములు, వేదాంగములు, శాస్త్రములు, 14 విద్యలు, 64 కళలు, ఏవో, లెక్కకు మీరియున్నవి. అవియన్నియు పంటలే పరిశోధింపలేక పోయినను ముఖ్యములయిన వాటిని పరిశీలింప ప్రారంభించవలయును. ముఖ్యముగ 1 ఋగ్వేదము 2 ఆయుర్వేదము 3 జ్యోతిశ్శాస్త్రము 4 యోగశాస్త్రము పంటలే ప్రారంభింపవలయును. ఇందుకు ముఖ్యముగ వేద పరిశోధకులై అజ్ఞాతులుగ వెజవాడలో నున్నది. అనంతాచార్యులు. ఏ గారితో జ్ఞాటు అవసరము. వారు తిరుపతిపథలకు అహ్వానింపబడితేగాని తెలియదు.

ధనుర్వేదము

శాస్త్రాయణ ధారతములలో అస్త్రశస్త్రముల ప్రభావము అనేక స్థలముల వర్ణింపబడినది. అటుపాంబుల ప్రభావ చెలిగిపోతున్నయీరోజులలో అస్త్రములేమిటో తెలిసికొనవలసి యున్నది. హస్తిపాలురవలో కృపద్రోణుల అధ్వర్యమునను మిథిలలో మైత్రేయుని అధ్వర్యమునను జరుపబడుచుండిన మిలిటరీకళాశాలలో మానవికి మలయిన అణువులను ప్రజ్వలింపజేసి అస్త్రప్రయోగమునకు ఉపయోగించు తీరులను ప్రతివిద్యార్థికిని బోధించుచుండెడివారు ఎక్కువ ఏనియమములు గల బ్రహ్మాస్త్రములప్పు తక్కిన అస్త్రములన్నియు అందరికిని బోధించుచుండెడివారు. హిరోషీమాను భస్మమొర్చిన అణ్వస్త్రమువలెనే తక్కువ ప్రమాణతో ఖర్చు లేకుండా ఎక్కువ విధ్వంసకారులను అణ్వస్త్రములు తయారుచేయుచుండెడివారు. నేను కొన్ని పరిశోధనలలో ఏడాది కొకచోట జరుగుతున్నవి గత వార్షికసభ జాగపూరులో జరిగింది. ఈ ఏడాది పవిత్ర తిరుపతి క్షేత్రంలో జరుగబోతున్నది ధర్మకులు, యాత్రికులు చెల్లించే ముడుపుల ద్వారా ప్రతియేడాది కొంతగా ఆదాయం వచ్చే దేవాలయాల రాబడిని సంస్కృత భాషాభివృద్ధికి కేటాయించడం అవసరమనే నా అభిప్రాయం ఆ రాబడిలో కొంతభాగాన్నైనా ఇందుకు ప్రత్యేకించాలి"

శ్రీ శ్రీప్రకాశ

'జాతీయంతర్జాతీయ భాషలకు' ప్రాంతీయభాషలకు ఇవ్వవలసిన ప్రాముఖ్యాన్ని గురించి తాను చేసిన పలు పురుష్కరిస్తున్నాను మన ప్రాచీన సంప్రదాయం అవగాహన చేసుకుని సంరక్షించుకోవాలంటే సంస్కృతభాషాజ్ఞానికూడా ప్రముఖ స్థానంఇవ్వడం సాధ్యమవుతుంది సంస్కృతంద్వారానే ప్రాచీనతత్త్వవేత్తల భావాలు మన కవగాహన అవుతున్నాయి. సంస్కృతం మృతభాష కాదు కొంత ప్రయత్నం చేస్తే ఈ భాషాజ్ఞానం అంతకష్టంకాదు.

తన ప్రాచీన వాణిని పునరుద్ధరించడానికి సంస్కృత విశ్వపరిషత్తు ప్రశంసనీయమైన కృషిచేస్తున్నది ఈ సమావేశంలో ఈ సుభాషాభివృద్ధికి తగిన ప్రయత్నాలు జరగగలవని ఆశిస్తున్నాను.

నఖహానాం ప్రేయః...

(1 వ పేజీ తరువాయి)

పతి శ్రీ పెద్దాపురంపండిత ఉపన్యాసకర్తలు। యు ద్యమీన మనోజ్ఞాన్యాత్మీయ గ్రన్థంతథాపి సమ్యగవధారణీయ మేవ। పండితప్యాస్య అస్మిన్ వాక్యే 'ప్రజా' శబ్దస్య ఏకా జాత్యేవా తి సో జా ప్రజా ఇతిశాబ్దార్థః। కిం తు బహ్వ్యో ఏవేతి। తత్రాద యే సంస్కృత భాషాయాః ప్రాముఖ్య ముఖిలపంతి తైరవశ్యమ్ బహుళీ సంఖ్యాభిః ప్రజాభిః సంస్కృతభాషా కౌనుయితి వ్యేతి పర్యవసన్నమ్। బహ్వీవ ప్రజా సంస్కృతభాషాయా రాష్ట్రభాషాత్వం మాస్తు, తస్యా అవశ్య పఠనీయతాం వద కౌనుయేత్। అపరాః సంస్కృత భాషా చేయ మన్యత్రకేణ సంపాదనీయేతి బహుభాం లో కౌ జాగరూకాయాః।

ప్రవాహినీ

సంస్కృతభాషా పరస్పరాశ్రాణీ వత్సలాణీ ప్రవహతు శ్రీ ప్రవహతు శ్రీ కదా జా పరస్వతీత్వ కూపద్య అలంపతిరి న వయం జ్ఞాతుం శక్నుమః। తస్యాం వ భాషాయాం శ్రుతిస్మృతిపురాణానాం, సూత్రదర్శన భాష్యానాం కావ్య నాట కాఖ్యాయికాదీనాం వ శబ్ద సర్వస్వతయా ర్విస్ఫులింగా గోచరీభవన్తి। బహుమధ్య యాగేమ ప్రవృద్ధిస్య, బహోః కాలాత్ ప్రవహతః శబ్ద ప్రపంచస్య, ఆప్తాధ్యాయీ శ్రీడాకృతః। ప్రవాహత్వేనాపి దేశాం దేవభాషాం మత్వా ప్రజా వ కామయేయుః।

అధునా బహూనాం లోకానాం కస్యాంచదశాయాం భాషాయాం శాస్త్రప్రవేశః। ప్రవాహిణీ వ సర్వేషామపి మూలభా। మతః। రసజ్ఞాగ్రేసరశ్చాత్ ప్రవాహిన్యపి అర్థాత్ బలద్భాషా నియతి సంస్కృతభాషా తత్రాపి తత్రాపి మూలభేతి వక్తుం శక్యా। తస్మాత్ ప్రజానుకస్య తు కథమ్ బలంతీం భాషా మనుమతుస్యేత.

రాష్ట్రభాషా

అంతర్జాతీయా ఏవ సంస్కృతస్య రాష్ట్రభాషాత్వ మిచ్ఛన్తి। కస్మాత్? భాషాత్వేన భాషితు మర్హాయా భాషా గ్రామ్య స్థంస్కృతస్య విద్యమానత్వాత్ హిందీయా, అన్యస్యా వా భాషాయా స్తథాత్వే జాతేకాలేచిత్ తత్ప్రత్యక్ష సంస్కృతభాషా స్వస్య స్థాన కిం కర్తవ్యత్? సంస్కృతభాషాయా అనంగీకారే వ సర్వసాం దేశ భాషాణాం పూర్వపక్షాః స్థితే రవ పాయాత్। అధ్యాత్ సంస్కృత స్థాపకస్య పఠనీయ కాలంగీకారకస్యా అపి దేశభాషాయా అభివృద్ధి రభవాత్। యదీ మేం విషయా స్సర్వైరభ్యుపేతా స్తర్హి సంస్కృతభాషాం రాష్ట్రభాషాత్వేన స్వీకర్తుం సశేషలం బహూనాం జనానా మపి తుయస్య కస్యాపి భాషా విప్రతిపత్తిర్భవతి

వ్యవహరతో భ్రంశకియాన్

బహోః కాలాత్ ప్రాక్ సంస్కృతభాషా ప్రవాహోద్ ధ్రష్టేతి సైతత్ పర్యాంగీణం పశ్యన్। కర్తృ కర్మ క్రియా పరిపూర్ణో వాక్యప్రయోగ ఏవ వ్యవహారాద్ భ్రష్టః। పర్యాస్వస్వీ దేశ భాషాను తత్సమయాపేణ వా తద్భవ రూపేణ వా అవ్యయై ర్భాషుల్పిస్థాకం సంస్కృతభాషా స్వీకృతయత ఏవ। వ క్యా హా మపి భారతీయాం భాషాణాం సంస్కృతభాషై శోభ జీవికా। ఇయ మజ్ఞాత పారణామసాత్మకం కంకణమేగ। యదీ యం రాష్ట్రభాషా వ స్యాత్తర్హి సర్వేషా మపి బాలానాం ద్విగుణో బా త్రిగుణో వా శ్రమోఽపి ధనవనీయ స్యాత్। దేశ భాషా స్థ వశ్యేయః। యదృష్టిః వ సర్వంతత్ర తత్రాపి—'యావాన్ మాంప లోకే చ్యేయః, తస్య పుత్ర పుత్ర ప్రాదేశమాత్ర ఏవేతి న్యాయ స్య పాత్రతా మియః।

సంస్కృతభాషా క్లిష్టా

వ్యవహ్రియమాణాయా భాషాయా అవ్యవహృతా భాషా క్లిష్టతరా। మాతృభాషాతః పరభాషా శ్రమసాధ్యా। జన్మతో లబ్ధాయా భాషాయా దేశకోలబ్ధాభాషా కిం నులభా? భారతీయానాం మాంగ్లభాషాయాం శుద్ధో వ్యాపారో వా శుద్ధా గ్రంథరచనా వా కిం నులభా? అపిచ భారతీయానాం మాంగ్లతసంస్కృత భాషాపక్షపాతరాః। అస్మ త్దేశభాషాపరవానాం సంస్కృత పదాని కియంతి దేశ్యాని కియం తీతి కృతే సతి విమర్శ వాక్యగ్రథన మేవ వాక్యాభి వృద్ధుక్తి శక్యతీయ మిత్యవగమ్యతే। ఏతాదృశ్యా క్రేణ సందర్భేణ సంస్కృతభాషా నుల భేతి న వాదం వ్యయం కర్తుమిచ్ఛామి। శ్రీమాన్ విశ్వేంద్రలాలరాయః వాణీ నిం పర్యవాణీ దిత్యభాం జాతాః। అంగ్లభాషా జా హిందీ వా, అథవా యా కా చాచిత్ తూర్ణా భాషా త్రిభి ర్మాసైః కిం కిమ్? బద్ధగతి కిమ్?

వ్యాకరణాంధ్రవతి

కృతకృత్య తద్దిశాత్ప నిఘంటుకర్తృత్వ। అత్యేతదిత్యంతేదయ. 'స్వల్పగ్రహీతుం శక్యా। విద్యాలయేషు యది సంస్కృతభాషా అవశ్యపఠనీయా అభిమతస్థితి స్తర్హి వ్యాకృతిః స్వయమేవ అధ్యేతవ్యా। ఇదమేవ వాక్య రహస్యమ్। జనతయా ఇదమవగంతవ్య మ్, విద్వద్భిర్భవతా సంబోధయితవ్యా। ప్రజాస్వధికా సంఖ్యాభావమనుసరి ఇతిశైషా అపచేయా। తథా వ ప్రతిపద్య, సర్వేషామపి కంకణ స్వీయం రజ్జర్మబద్ధవ్యా। ఇదమ త్రాపి గంతవ్యమ్। క్రమశః యా అధ్యేతవ్యం యం విషయం పాఠశాలాభ్యః స్వీకరుతవ్యమ్। 'వ తత్ర మ పక్ష, ధర్మం చరా' ఇత్యాదీని త్రైకాలికాని వక్తవ్యాని సర్వేషాంచిత్ లోకేన, అథవా అధికసంఖ్యాకేన లోకేన అవలంబయితుం శక్యా కిన్నుయాత్? అథవా దండధారిణా కేనాచిత్ రాజ్ఞా శక్యతే వా? తథా వ శక్యత ఇతి యః కోచిత్ జనపదస్థ మాత్మీయ మతి స్థ వ్యాప్తిః ఇతి యః కోచిత్ జనపదస్థ జా జీవనమనీదాన్। తస్మాద త్రాప్తాభిరనుసంధాతవ్యం, — వ బహూనాం శ్రేయః కిం తు సర్వేషాం శ్రేయః। యది వ సంస్కృతభాషా అవశ్య పాఠ్యా క్రియేతి తర్హి బహుభి రస్యా మాతృయా ర్తి ర్న జ్ఞానగమ్యా భవతి। అపాఠ్య అవశ్యకతా యది జాచిత్కస్యచిత్ తర్హి అధికో లోక ఏకాం జాన్యమేవ వ్యక్తి। యు ద్యుస్మాదో జాచిదేవస్య ద్విజాతేర్లో జా ధ విద్యత్, యది విజాతేర్లో జాధిదిద్యు దుస్మాదో జాచిదేవస్యత్.

భాషా పండితులకు ప్రోత్సాహం

(1 వ పేజీ తరువాయి)

పండితులు, ప్రభుత్వములు, పాఠశాలలు యొక్కయు కృషిచేయు వలసి వున్నది. ప్రభుత్వాదరణ లేక ఇట్టి హీనస్థితికి వచ్చిన సంస్కృతమును తిరిగి ప్రభుత్వమువారు ఆదరించి, ప్రోత్సహించి, న్యాయమైన స్థానమును అలంకరించునట్లు చేయవలసి వున్నది

ఏడుకొండలవాని సమక్షమున

తిరుపతిలో ఈ సంయుక్త విశ్వ పరిషత్ సమావేశములు జరుగుట ఆంధ్రులందరము గర్వించదగిన విషయము అన్నిటికంటే తిరుపతికి సంస్కృత పండితప్రాయమగు పాఠశాలలు కలవు. అట్టిచోట ఈ సమావేశము జరుగుటయను, శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ పెనేటు ప్రారంభోత్సవము అనే పండర్భములో జరుగుటయుగూడ యెంతయు సంతోషకరమైన విషయము భారతి రిపబ్లిక్ అధ్యక్షులు కన్నుటయను, భారత అధ్వర్యమున ఈ పరిషత్ సమావేశములు జరుగుటయను ఎంతయు ముదావహము. ఈ పరిషత్తులో సంస్కృత ప్రచారమునకు వలయు యోచ్చాలనమూర్చి ఆలోచించగలరనియను, ముప్పుండు పండిత పామర ఆదరణ ఇతోధికముగ సంస్కృతమునకు కలిగించు మార్గములను సూచించగలరనియను ఆశించుచున్నాను.

దేశభాషా పండితులకు ప్రోత్సాహం

దేశములో విద్యాప్రవీణ, భాషాప్రవీణ పరీక్షలలో ఉత్తీర్ణులయినవారు ఎక్కువమంది కావలసి వున్నది. అట్టి పండితులకు ముందు ముందుగానే ఇంక్రిమెంటులు ఇచ్చుటకు ప్రభుత్వమువారు నిశ్చయించాలి. సంస్కృత భాషా పండితులు ఉన్నత పాఠశాలలలో తెలుగు చెప్పరాదను నిషేధమును మానా తొలగించిరి పీరియంటల్ స్కూళ్లు యొక్కువగా వెలయుటకు ప్రోత్సాహ మిచ్చుటకుగాను బాటికి వున్న నిబంధనలు సడలింపబడినవి. ఇంకను సంస్కృతభాషకు ఎక్కువ ప్రోత్సాహ మిచ్చి జానిని ప్రచారములోనికి తెచ్చుటకు ప్రభుత్వమువారు మార్గములు ఆలోచిస్తున్నారు. ఇతర ప్రభుత్వములు, విశ్వకళాపరిషత్తులు యెట్టి ఏర్పాట్లు చేయుచున్నారో కనుగొని సంస్కృతభాషకుద్ధరణకు ఆంధ్ర ప్రభుత్వమువారు సర్వయత్నములు చేసి గలరు. దేశములో సంస్కృతభాషకు యొక్కువ ఆదరణ కలిగి తద్వారా దేశభాషల అభివృద్ధికి అది దోహదము కాగలదని సంపూర్ణముగా నేను విశ్వసించుచున్నాను.

విద్య, నీతి-రెండూ లోపించినవి

1 వ పేజీ తరువాయి

కైక పటుంబక" మన్నట్లు అశాంతులు నిశారాతీయుల తమ యాధ్యాత్మిక విజ్ఞానము నితర భూభాగములలో వ్యాప్తి కొందింప యత్నించిరి ఇప్పుడో వసంధయంతయు ఆధునిక సత్వరయాన సాధన సౌకర్యములు మూలముగా ఏకపటుంబమే యగుట కట స్థించినది. కాని ఇది కాల పెద్దపటుంబము. భిన్నశాఖలు గలది. ఏకాకు మన వ్రత్వ మూఢాశి కాని, నన్నిహితులగుట చే సౌకరిభావముల ప్రభావ మింకొకరిపై నులభముగ ప్రసరించి మని చేయుట కవకాశము హెచ్చైనది

ప్రాచ్యపశ్చిమ పైఖరులు

పాశ్చాత్యశాఖల మన తత్త్వము ప్రవృత్తియే ప్రధానముగాగలది అని పాశ్చాత్యయోగవద్ధతిని ప్రవృత్తిపరిశీలనమునకే స్వాధీనపరచుకొని దానిని తమ విషయాను భవములకు వినియోగించుకొనవలయునని యే కారి ప్రధాన దృష్టి హైందవశాఖదృష్టి వేరు. ప్రవృత్తియం దాంతరంగికముగ జాత్మ స్వయం వ దర్శనమును పొందించి, తా మను దానికి లొంగక దానిని స్వాధీనమునకేసికొని, ఆత్మసాక్షాత్కారమునుబొంది ముక్తి పడియవలయునని యే హైందవశాఖ దృష్టి. వసుధ యేకకుటుంబమై - శాఖలకు సన్నిహితసంబంధ మేర్పడిన తర్వాత పాశ్చాత్యశాఖల ప్రభావ మీశాఖపై ప్రబలము కాజొచ్చినది వారి భౌతికదృష్టి పీరి జాతర్కించి యాత్మలమును తగ్గించి ఐహిక జాత్మ మా మను హెచ్చించినది

ఒక అపూర్వ సంఘటన

ఈ మధ్య లో మాంత్ర మొక యపూర్వ సంఘటనము జరిగినది ఏమనగా - మన దేశమున విదేశీయు లరి పాలనము విస్తరించిన కాలమునకే - యిప్పటి సంస్కృతి - సంస్కృత భాషా విజ్ఞానములు పాశ్చాత్య దేశము లందు ప్రసరింప ప్రారంభించినవి. సంస్కృత భాషావిజ్ఞానమునుండి - మేక్స్ముల్లర్ మహాకవి దయాగుణ మూహింపక్కిమును గూర్చి (Quality of mercy) చెప్పినట్లుగా, ఇటు ఇచ్చినవారికి, అటు పుచ్చుకున్నవారికి గూడ, మహోపకారకమై - ఇద్దరను ధన్యులు గాజేసిన మన సంస్కృతి పాశ్చాత్య దేశములందు హైందవ విజ్ఞానము ప్రసరింపదొడంగినతోడనే, వైదిక సంస్కృత గ్రంథము లా భాషలలోనికి తిర్గుమా చేయబడుటయేగాక, యూరోపు లోని భిన్న దేశములలో శాఖోపశాఖలుగా పంచ్రేందు విశ్వవిద్యాలయములలో సంస్కృత భాషా పరిశోధనకై ఆచార్య పీఠములు నెలకొల్పబడినవట

ఆంధ్ర దేశములో ఒక విశేషము

మన ఆంధ్ర దేశము లో విశ్వవిద్యాలయ మేర్పడి రజతోత్సవ కాలము కూడ దాటిన తరువాతగాని - సంస్కృతమునకు స్థానమే లేకపోయినది ఆ స్థానమున కర్హుడైన ఆంధ్రుడే లేకపోవుటకూడ మిక్కిలి శోచనీయస్థితి గదా. యూరపు విశ్వవిద్యాలయములలోని పండితులు తమ తమ భాషలకు సంస్కృతముతోగల సంబంధమును పరిశీలించి, గ్రీకు, లాటిన్, జర్మన్ మొదలగు భాషాశాఖలన్నియు సంస్కృతముతోపాటు - ఏక కుటుంబశాఖలే యనియు, వీ భాషలను వ్యవహరించిన ప్రాచీన జనములూడ ఏక కుటుంబమువారే యని నిర్ణయించిరి వీని పరిశోధనవలన భాషా తత్త్వశాస్త్రము మరి తత్త్వశాస్త్రము మొదలైనవి బయలుగోరినవి హైందవ విజ్ఞానతత్త్వమును తెలిసికొనుటకు, వైదిక, సంస్కృత సాహిత్యములందలి యద్గ్రంథములను బయటపడినవి పరిశోధించి ముద్రించి ప్రకటింపసాగిరి.

మరలకన్ను దెరచితిమి

ఈ మధ్యలో ద్యమ మనుపట్ట జరుగుచున్న సంవర్ధనలో - కొంతకాలమునుండి నిద్రాపుష్ట, పాశ్చాత్య జాగరకత వ్యామోహమునపడి, ఆత్మ సంపద్భారమును మరచి బాహ్యాడంబరములలో జిక్కుకొనియున్న హైందవ సంఘము - మరల కన్నుదెరచి, ప్రాగ్దిశయందే విజ్ఞాన భాను డుదయించి వెలుగొందుచుండుటను గ్రహించి, తన యిల్లు చక్కదిద్దికొన సంసిద్ధమైనది ఈ విధముగా పాశ్చాత్యజాతి మహత్వమును జూచి యాధ్యాత్మిక దృష్టిని, పాశ్చాత్య శాఖలవారి దృష్టిపథమున నిలుపుటకే గాక, వారు చేసిన పరిశోధనా కృషి మూలముగా, వీ పదమను దేశికి గలిగిన భౌతిక విజ్ఞాన వ్యామోహమునుండి వీరు బయటపడి మేల్కొని తమ యిల్లు చక్కదిద్దుకొనుటకు గూడ తోడ్పడినయీ సంస్కృత భాషావిజ్ఞాన మనునది - ఉభయతారకమై యొప్పుచున్నదనుటలో సందేహ మేమున్నది.

వారు మనలను మనము వారిని- అనుకరణ!

పాశ్చాత్య దేశములవారు భౌతిక విద్యలయం దగ్రస్థానము నందినను - శాంతిని పొందిరలేక - హైందవ విజ్ఞానమునకు ముగ్ధులై, ఆ తత్వారహస్యములను, ధర్మములు నవగాహన చేసికొనవలెనని యూచుచుండ, వారి భౌతిక దృష్టి, భవకాంక్ష, ఉద్యోగకాంక్ష ప్రబలుటచే, మన దేశమున వారికి సహకరించు విద్యా విధానమే యవలంబింపబడి - ప్రాచీన విద్యలయందు - వారికి మూలమగు సంస్కృతమునందు నశాదరము నిరసన కావము కలిగినది ఆంగ్ల విద్యా విధానము ప్రబలిన తరువాత, పేదరాష్ట్రములు పాశ్చప్రదేశములు ధనసంపాదన మార్గములు కాకపోవుటచే వారి ప్రయోజనమేమి యను ప్రశ్న బయలుదేరజొచ్చినది

ఆర్థికదృష్టి

ఇదివరకటి కాలములో "విద్యాధనం సర్వధనాత్ ప్రధానం" అను వాక్య మాదరింపబడెడిది. ఆ దృష్టి మారినయీ, ఆర్థిక దృష్టి ప్రబలి, ఆంగ్లవిద్యాభ్యాసము పలన గలుగు ప్రయోజనము మాతృభాషాభ్యాసమువలన సంస్కృతవిద్యవలన గలుగుటలేదు గాకుండ నవి నిష్ప్రయోజనములని తలంపబడుచున్నది తత్కారణముగా దేశమున ప్రాచీన విద్యాపండితులసంఖ్య తగ్గిపోతున్నదే కనిపిస్తున్నది. ఆంగ్లభాషలో సంస్కృతగ్రంథములు అల్పసంఖ్యకులకుగూడ దగిన ఉద్యోగములు లభింపకపోవుటచే, చదువు కొనుచున్న విద్యార్థులు దేశ సంస్కృత పాఠశాలలలోను, కళాశాలలలోను సంస్కృతభాష తెత్తి చేయవలసినస్థితి యేర్పడినది. చిరకాల ప్రసిద్ధిగలిగిన సంస్కృతవిద్యాసంస్థలు కూడ తెలుగు విద్యాపరీక్షలకు తయారుచేయుచు పాఠశాలలుగా మారిపోవుచుండుట మిక్కిలి శోచనీయము

మాతృభాషపై తీరని ఆశలు

మాతృభాషలో నున్నతవిద్య గరుపబడవలయుననుకొనుట కాదు. విశ్వవిద్యాలయశాఖలనుండియు తెలుగు దేశమున శీఘ్రముగ బ్యాకలించియుండినను, ఇప్పటికి నది పూర్ణరూపము నూనలు గానవచ్చుట లేదు. మనకంటె తమిళ ప్రాంతమువారే ముందంజ వేయుటట్లగపడుచున్నారు. ప్రాచీన పండితుల సంఖ్య తగ్గిపోవుచుండు నవీనపద్ధతులలో సంస్కృతవిద్య నేర్చుటకు తెలుగు దేశమున అవస్థ్యాకులే దేశపోవుట, పుణ్యాలు పుష్పస్వామిశాస్త్రి ఇన్స్టిట్యూటులు స్థాయికి వచ్చి తెలుగు దేశములో పనిచేయు రీతిని పెంపొందింపవలయును.

తిరుపతిలో సమావేశమగుచున్న సంస్కృత విశ్వపరిషత్తు కార్యకలాపములు - నిర్ణయములు - ఆంధ్రదేశమున సంస్కృత విద్యాభ్యాసికోద్యమ - ఆంధ్రదేశీయులకు మహోత్తేజము నుత్సాహము కలిగించుగాక!!!

ప్రవర్తనకు సంస్కృతి ఆధారం

1 వ పేజీ తరువాయి

లైన పనుప్రమైన నడవడియు నీ సంస్కృతిచేత నిర్ణయింపబడును.

మన సంస్కృతి మూల సిద్ధాంతం

సంస్కృత భాషయందలి సంస్కృతియు తదితర భాషలయందలి సంస్కృతియు భిన్నములు సంస్కృతభాషయందలి సంస్కృతి పరమేశ్వర కల్పితము. అది వేదసంస్కృతి. వేదములపారుషేయములు. 'యస్య విశ్వసితం వేదాః' అన్న మాట ప్రమాణము - ఇటట వేదములు పౌరుషేయములన్న వాదన పరామర్శింతము. వేదకాలమెప్పుడు? స్వసంస్కృతస్వరూప భావనా దుష్టులు పాశ్చాత్యులు బాల్యులు వేల ఏండ్లక్రిందనో మరి యా ప్రాంతమునకో యనవచ్చును. కాని అనిశ్చితము. వారే అంగీకరించిరి. ఈ వేదము నిర్ణయించిన సంస్కృతి మన సంస్కృతి తదితరుల -సంస్కృతి ఆ జాతులయందలి మేధావుల యుక్తివాదములచే నిర్మింపబడిన సంస్కృతి ఒకని వాదముకంటే మరియొకని వాద మధికము గానవచ్చును దీనిచేత మది పరాధీనతను కావచ్చును. ఒకప్పుడు భూమి తిరుగుటలేదు మరియొకప్పుడు భూమి తిరుగుచున్నది. వారి సిద్ధాంతములు మారును సంస్కృత సంస్కృతి మూలధూత సిద్ధాంతములు మారవు.

పాశ్చాత్యుల జాగరకతలో మంచి

సద సద్వివేకము

చెడ్డలు ఆశ్యోవ్యాశ్రయములు - ఈ సిద్ధాంతము చేసినది Spinoza. అద్భుతముగా నేదియు మంచికాదు. అద్భుతముగా నేదియు చెడ్డకాదు. భారతీయ సంస్కృతి దీని కిన్నియ మూటయొక్క సంస్కృతి దీని కిన్నియ మూటయొక్క సంస్కృతి దీని కిన్నియ మూటయొక్క

ఉత్తమ సాహిత్యం

1 శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి అనువాదాలు — జ్ఞాపకాలూను
మొదటి సంపుటం వల రు. 4-0-0
2 రఘువంశము (వచన) 4-0-0
3 ఆత్మబలి (వచన) 3-8-0
4 విష్ణుజంగం(శృంగారవాటిక)2-8-0
5. చిన్నకథలు (5 సంపుటాలు)6-4-0
6 కలం పోటు (8 రూపికలు) 1-8-0
7 రాజరాజా (నాటకం) 1-0-0
8 విగళబంధనం (నాటకం) 1-8-0
9 చంద్రగుప్తచక్రవర్తి(చరిత్ర)1-0-0

కళాభివర్ధనీ పరిషత్తు, రాజమండ్రి.

స్టాకిస్టులు: వెంకట్రామా & కో, అన్ని బ్రాంచీలు. 2. విశాలాంధ్రా ప్రచురణాలయం, విజయవాడ. 3. కొండపల్లి వీరవెంకయ్య & సన్సు, రాజమండ్రి 4. సుప్రీం బ్రదర్సు, విశాఖపట్టణము

కావలెను

రాజమండ్రి మునిసిపల్ హైస్కూలులో లెఖలు, మరియు ఇంగ్లీషు బోధించుటకు ఒక వి. ఇ డి, అసిస్టెంటును నియమించుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి దరఖాస్తులు 15-11-55 లేదీన రాగనీ లేక ఆలస్యముగాగని చేరవలెను. విద్యాయోగ్యతలు: వి. ఏ (లెఖలు) వి. ఇ డి కేతను స్కేలు. రు 75-5-145, మామూలు అలవెన్సులు

పనుకుబడిన జాతులవారికి ప్రత్యేకత చూపబడును. డి. రామరావు, (మునిసిపల్ ఇంజనీరు)

కమిషనరు-ఇన్-ఛార్జి, రాజమండ్రి

దక్షిణ రైల్వే
నోటీసు

దక్షిణ రైల్వేమీద త్వరములోనే మామూలుగా టిక్కెట్లు తనిఖీ చేయుయూనిఫారము నిబ్బందికి సహాయముగా పూదా దుస్తులతో కొందరు నియోగింపబడుదురు.

ఇలా చేసినచో, టిక్కెట్లు లేని ప్రయాణీకులను, హాకర్లను, చిక్కుకులను రైళ్ళలో సులభముగా కనిపెట్టుటకు వీలగునని భావింపబడుచున్నది.

పూదాదుస్తులలో నుండు టిక్కెట్ల తనిఖీ నిబ్బందికి గుర్తు పత్రము లండుగలవు. అవసర మున్నప్పుడు వాటిని ప్రయాణీకులు చూపెట్టగోరవచ్చును.

మద్రాసు 28-10-55 } చీఫ్ కమర్షియల్ మేనేజరు టెండెంటు.

దక్షిణ రైల్వే
టెండరు నోటీసు

టెండరు నెం S/WP/55-5-తుక్టు కాకితములు, కత్తిరించిన రైల్వే టిక్కెట్లు వగైరాలు క్రయము చేయుటకు - ఒక సంవత్సరపు కాంట్రాక్టు

దక్షిణ రైల్వేకు చెంది, మదరాసు, కుంబ్లి, గోల్డన్ రాక్ మైసూరు లందుగల వివిధ ఆఫీసులు, స్టోర్సు డిపోలను వినియందలి చెత్త కాకితములు, క్రెవ్ పేపరు కట్టింగులు, కత్తిరింపబడిన టిక్కెట్లు, దనికొరకు ఫారములను, 1-12-55 నుండి 30-11-56 వరకు ఒక సంవత్సర కాలములో పోనుచేసి క్రయము చేసి తీసికొనిపోవుటకు సీలుచేసిన కవర్లలో టెండర్లు, కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు ఆఫీసు, (పెరంబూరు) దక్షిణ రైల్వే, అయనవరం పోస్టు, మద్రాసు 23, నందు 1955 సంవత్సరం నవంబరు 21-వ తేదీ పని 3 గంటల లోగా దాఖలు చేసి కొందురు. దాఖలైన టెండర్లు 1955 నవంబరు 22 వ తేదీ ఉ॥ 11 గం॥లకు విప్పి పరీక్షింపబడును.

టెండర్లు నిర్ణయించిన ఫారములలో సంపబడెను పదరు ఫారములో దిగువ సంతకము చేసిన వారి ఆఫీసులో వారపు దినములలో ఉ॥ 10-30 నుండి సా॥ 3 గంటల వరకున్ను శనివారమున ఉ॥ 10-30 నుండి సా॥ 12 వరకున్ను కాపీ ఒకటికి రు 5/- వంతున మనియార్డరు ద్వారాగాని లేక రొఖముగా గాని (యీ సొమ్ము తిరుగురాదు) చెల్లించి, తమ పూర్తి పేరు, నివాసము, సొమ్ము చెల్లించుటకు గల కారణము తెలుపుమా, ఫారములు పొందవచ్చును కనీ విధముగా పైన పంపబడిన సొమ్ము అంగీకరింపబడదు టెండరు ఫారములు ఇతరులకు బదార్చుకూడదు.

టెండరు ఫారములకు గాను పంపు వరకూస్తులు 1955 నవంబరు 19 వ తేదీ సా॥ 12 గంటలపైన అంగీకరింపబడవు

పి ఎస్. తలాటి, కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు.

విద్యుచ్ఛక్తి పథకాలు
ఆగస్టు నెలలో మంజూర్లు

కర్నూలు, నవంబరు 9: ఆగస్టులో విద్యుచ్ఛక్తికొఱకు రు 5954590/- ఖర్చు కాగల 11 పథకాలను మంజూరు చేసింది. ఇదిగాక రు 956870/- ఖర్చు కాగల 11 పథకాలను విద్యుచ్ఛక్తి చీఫ్ ఇంజనీరు చేత మంజూరు చేయాలు ఆ నెలలో ఆంధ్ర పవర్ సిస్టంక్రింద 80 లక్షల 50 వేల యూనిట్ల విద్యుచ్ఛక్తి రాయలసీమ పవర్ సిస్టం క్రింద 10 లక్షల 60 వేల యూనిట్ల విద్యుచ్ఛక్తి వుత్పత్తి అయింది అవసర్తి, ఏడేద, ఆత్మకూరు, కోయిలకుంట్ల, పత్తికొండ ఆలంఖాన్‌పల్లి, రామరాజపల్లి, రామచంద్రపురం గ్రామములకు విద్యుచ్ఛక్తి సరఫరా అయింది. మాచ్‌ఖండ్ ప్రథమ ఉత్పాదక కేంద్రంనుంచి సరఫరా 19 నుంచి ప్రారంభమైంది. జలపుట్టి డాం' వద్ద రాతికట్టడపు పని సాగుతున్నది ద్వితీయ ఉత్పాదక కేంద్రంవద్ద కూడ పని బాగానే జరుగుతున్నది. కొల్వపద్ద విద్యుదుత్పాదక కేంద్రం నిర్మించడానికి సంబంధించిన త్రవ్వకం పని పూర్తయింది

రాష్ట్రంలో పన్నుల విధింపు
పరిశీలనకు త్వరలో సంఘం

కర్నూలు, నవంబరు 9: రాష్ట్రంలో పన్నుల విధింపు, అమలు ఎలా జరుగుతున్నదో విచారించడానికి ఒక సంఘాన్ని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించిందని మన్మథంగా తెలిసింది. పన్నుల ఎగవేత నిరోధానికి, వాణిజ్య పన్నులక్రింద రాబడి పెంచడానికి, ఈ సంఘం సిఫార్సు చేస్తుంది. సాధారణ అమ్మకపు పన్ను, ఇతర వాణిజ్య పన్నులక్రింద వేటా ప్రభుత్వానికి రు 8 కోట్ల 80 లక్షలు రాబడిపున్నది.

నవాకారభీమా దినోత్సవం

మదరాసు, నవంబరు 10 అఖిలభారత నవాకార సహకార ఉత్సవాల సందర్భాన నవాకార భీమా దినోత్సవం 11 వ తేదీ సా. 5-30 గం మాంట్ రోడ్ లోని దక్షిణభారత నవాకార భీమా సంస్థ భవనంలో జరుగుతుంది జ్యోతి శ్రీ డబ్ల్యు ఎస్ కృష్ణస్వామినాయుడు అధ్యక్షత వహిస్తారు

మదరాసు పరీక్షాఫలితాలు

మదరాసు, నవంబరు 11. మదరాసు విశ్వవిద్యాలయంలో గత సెప్టెంబరు అక్టోబరు లందు జరిగిన బి ఏ, బి ఎస్ సి. బి. కామ్. బి ఎస్ సి, (వర్సింగ్) ఎఫ్. ఎల్, (వ్యవసాయ) మొదటి రెండు పరీక్షల ఫలితాలు రేపు 11 వ తేదీ పత్రికలలో యూనివర్సిటీ భవనంవద్దను ప్రకటిస్తారు.

మెట్రో
శాస్వర్డ్సు - మద్రాసు-2.

నెం. 87 కాంపిటేషను ఫలితం.

1 1 1 2 1 2 2 1 2 1 2 1 1 1

ప్రతిపోట రిపోఏంట్లు, కలెక్టర్లు కావలెను

ప్రకటన

పల్నాడుతాలూకా కాళ్లపల్లిగ్రామ కాపురస్తులాలు కొడ్డా సుబ్బారెడ్డి భార్య అక్కమ్మ ప్రకటించుగాది ఏమనగా నాకును కొడ్డా రామిరెడ్డి, రామకోటిరెడ్డి వగైరాలకు జరిగిన వ్యవహారములో నా తరఫున ప్రయివేటయిన కాళ్లపల్లిగ్రామ కాపురస్తుడు పుసిరికోటి రెడ్డి కుమారుడు పోమిరెడ్డి వ్యవహార అవుపరములకని చెప్పి నన్ను మోసపరచి కాగితములపై వేలముద్రలు తీసికొనినాడు. ఇప్పుడు పుసిరికి పోమిరెడ్డి పదరు కాగితములపై నేను బ్రాసినట్లు ప్రోనోటు రకీదులు సృష్టించుచున్నాడని తెలియుచున్నది నేను ఎప్పుడు ఎవరికి ఏ చెల్లు రకీదులు గాని ప్రోనోట్లు గాని వ్రాసి యివ్వలేదు. కనుక లోపలు ఎవరును పుసిరికి పోమిరెడ్డి అతని అనుయాయులు చిట్టు లింగయ్య జూటూరు చిదలింగయ్య వగైరాలు నా వేలిముద్రలతో తయారు చేసే కాగితములను ప్రోనోట్లను, రకీదులను నమ్మి మోసపోయిన బాధ్యత ఏమీ లేదని యిందు మూలముగా తెలియచేయడమైనది. కొడ్డా అక్కమ్మ. 9-11-1955

సంస్కృతికి పుట్టినిల్లు ఆంధ్రభూమి

పరిషన్మహా సభకు ఆహ్వానం చెప్పుతూ చంద్రమౌళి భక్త్యంజలి

ఇంగ్లీషువచ్చి నెత్తి అణచేదాకా మేము భారతవాణి సంకీర్తనమే చేశాము

తిరుపతి, నవంబరు 11: మన దేశం యొక్క సర్వతోముఖాభివృద్ధికి సంస్కృత భాషాజ్ఞానము, సంస్కృతీజ్ఞానము నాడు ల్లంటివి. మరి సంస్కృతభాషానిగదితమైన జ్ఞానము, సంస్కృతి, అపూర్వమైనవి అనితర దేశ దుర్లభమైనవి. ఇందుకు మా ఆంధ్రులు జరిపిన కృషి చేసిన పని గూడా అమేయమైన సర్వజన విదితమైన విషయం. భారత దేశంలో ఉత్పన్నమైన సర్వభావాల సమన్వయము ఆది నుంచి ఈ ఆంధ్ర దేశంలోనే జరుగుతూ వచ్చింది ఇట్టి సందర్భంలో తిరిగి సంస్కృత భాషాప్రచారం నిమిత్తమై ఏర్పడ్డ ఈసభ ఇక్కడ జరగడం ముదావహంగా వుంది" అంటూ సంస్కృత విశ్వపరిషత్ ఆహ్వాన సంఘాధ్యక్షులు ఆంధ్ర రివిన్యూ మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి నేడు ఈమహాసభకు వచ్చిన ప్రతినిధులకు, సభాసదులకు స్వాగతం చెబుతూ అన్నారు.

ఆంధ్రప్రభుత్వం అధ్యక్షంలో ఏర్పాటయిన ఈ ఆహ్వాన సంఘం ఆహ్వానాన్ని పురస్కరించుకొని ఇంతమంది పండితులు మేధావులు, అధికారులు, ప్రతినిధులు ఈ సభకు వచ్చి సందర్శ అయిన అవకాశాన్ని వ్యక్తం చేశారు వీరి అందరి దర్శనం, సమాలోచనవల్ల ఈ విశ్వపరిషత్తు జయప్రదము కాగలదన్న ఆశను గూడా అయన ఈ సందర్భంలో వ్యక్తం చేశారు.

ఈ స్వాగతోపన్యాసంలో శ్రీ చంద్రమౌళి రాష్ట్రపతిని గూర్చి ప్రత్యేక ప్రశంసా వాక్యాలను పల్కారు

రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ భారత దేశ సంతానంలో అతి ఉత్తములలో ఒకరు. ఆయన ఈ సభకు అధ్యక్షత వహించడానికి, తన అఖండ విజ్ఞానంతోను, పాండిత్యంతోను ఇక్కడ జరిగే చర్చలకు చేరో హిత్యం వహించడానికి అంగీకరించినందుకు ఆయనకు భవ్యవాదం పల్కవలసివుంది కృతజ్ఞతను చూపవలసి వుంది సవర్నరు గారు అన్నట్లు రాష్ట్రపతి ఈ అధ్యక్షత సుధమాదకమే గాక, ఈ సభ విజయప్రదం అవుతుందనీ గూడా తావలం అవుతున్నది అన్నారు.

ఒక మహా ప్రదక్షిణం

ఈ సభ ఇప్పుడు ఇట్లు తిరుపతిలో జరగడంలో గూడా శ్రీ చంద్రమౌళి ఒక విశేషాన్ని అవలోకిస్తున్నారు ఈ విశేషాని తిరుపతి ప్రపంచ ప్రసిద్ధి వహించిన పుణ్యక్షేత్రం అవడమే గాక, దక్షిణ కాశీఅన్న మహిమాన్ని పొంది వుండం గూడా కమనీయ దనిగదని విశదంచేశారు. అదీకాక ఈ విశ్వ పరిషత్తు పశ్చిమ భారతంలో పోమనాథ మహాక్షేత్రంలో జన్మించి, వారాణసీ మహాక్షేత్రంలో తొలిపుట్టిన దిశాన్ని జరుపుకొని, తన రెండవ జన్మదినోత్సవాన్ని శేషాచలమహాక్షేత్రంలో జరుపుకోడానికి చేంచేసి వుండటంలో గూడా అనిశేషం ప్రాశస్త్యం అవుతున్నదని, ఇంతకీ ఇది ఆంధ్రుల అదృష్టంఅని, ఈ పారి ఈ పరిషత్తు జన్మదినోత్సవం పూర్తి జరగ్గాక మహాక్షేత్రం లో జరగకలదని తాను ఆశిస్తున్నానని వివరించారు. అప్పటికి పశ్చిమ భారతంలో పుట్టిన ఈ పరిషత్తు ఉత్తరానికివెళ్ళి, దక్షిణంలో పండుగ జేసుకొని, ప్రాగ్భారతంలో ఉత్సవాన్ని జరుపుకొని ఒక మహా ప్రదక్షిణాన్ని పూర్తి చేసినట్లు కాగలదని అన్నారు

ఆంధ్రులు చేసిన సేవ

ఈ సభ ఇప్పుడు ఆంధ్రదేశంలో జరగడం లో వున్న ఔచిత్యాన్ని గూర్చి మాట్లాడుతూ, ఆ భాషకు ఆంధ్రులుచేసిన సేవను, ఇచ్చిన పోషణను, తెచ్చిన పుష్టిని శ్రీ చంద్రమౌళి వివరించారు "సంస్కృతభాషను, సంస్కృత వాఙ్మయాన్ని, శాస్త్రాలను, శిల్పాలను వేదాంతాలను, మతాలను మంజూషాధిద్రంగా కాపాడి, ఆంధ్రులు ఆది నుంచీ దానికి పోషణను, పుష్టిని ఇస్తూ, సర్వ భారత దేశం లో నే గాక, విదేశాలలో గూడా దాని కీర్తిని పుంజీభవింప జేశారు. ఇందుకు ఆంధ్ర రాజులు,ఆంధ్రఆచార్యులు చేసిన కృషి అమేయమైనట్టిది అంతా గుర్తించే వున్నారు. గతంలో సంస్కృత భాషలో అపరిమిత పాండిత్యాన్ని కడించి, దానికి పుష్టిని చేకూర్చినవారి లో శ్రీ కృష్ణదేవరాయలు, శ్రీ విద్యారణ్యస్వామి, శ్రీ త్యాగరాజస్వామి, శ్రీమతి గంగాదేవి, శ్రీమతి తిరుమలాంబ, శ్రీమతి రామభద్రాంబ కొందరు మాత్రమే వీరి యందరి కృషివల్ల తెలుగు దేశంలో సంస్కృతం విశేషంగా వ్యాపించింది"

ఈ శతాబ్దపు మహా మహులు

"ఇక అగుపాతిన యిగానికి వచ్చి పరిశీలిస్తే, బ్రహ్మశ్రీ పడిమింటి మంగళేశ్వర శాస్త్రి, మహామహోపాధ్యాయ శ్రీమాన్ కపిలేశం వేంకటకృష్ణ శాస్త్రి, మహామహోపాధ్యాయ శ్రీమాన్ పరవస్తు రంగాచార్య, ప్రభృతులు కన్పిస్తారు వీరంతా 19 వ శతాబ్దం వారు. ఈ 20 వ శతాబ్దంలో మహామహోపాధ్యాయ బ్రహ్మశ్రీ తాతా సుబ్బరాయశాస్త్రి, మహామహోపాధ్యాయ శ్రీమాన్ వి. వేంకటాచార్య ప్రభృతులు కన్పిస్తున్నారు. భగవంతుని దయ వలన వీరిలో మహామహోపాధ్యాయ శ్రీ మాన్ వేటు మాధవాచార్యులవారు ఈ సభకు విజయంచేసి వున్నారు వీరందరు సంస్కృతాన్ని తమ మాతృభాషగా భావించి, ఉద్గ్రంథాలు రచించి ముందు తరాలవారికోసం వాటిని మనుగ్రహించి వున్నారు. ఈ విధంగా అవాదిసంధీ మాతా తెలుగు వారు సంస్కృత భాషయందు ఆదరణం కల్గివున్నవారని, వారిలో మహాపండితులు ఉద్భవించి, ఆ భాషకు అమేయమైన పుష్టిని చేకూర్చారని, ఈ విధంగా ఆంధ్రదేశాన్ని వీరు సంస్కృత భాషా వ్యవసాయానికి సారవంతమైన మాగాణంగా రూపొందిస్తూ వచ్చారని వ్యక్తం అవుతున్నది."

స్వతః రసోద్రిక్తులు

"ఆంధ్రప్రజలుస్వతః రసోద్రిక్తులు ఆదర్శ ధృతి కలవాళ్లు వారి మనస్సు ఆ ఆదర్శవాదం వైపునకే రసోల్బణంగా వంగుతూ వుంటుంది వీరి ఈ సౌజన్యం సంపత్తిలోంచే అజంతా, ఎల్లోరా, అమరావతీ అళ్ళశిల్ప మహా కావ్యాలు ఉద్భవించాయి ఇతర మానవులకు దుస్సాధ్యమైన ఈ శిల్ప భూమిని మరి వీరు సృష్టించ గల్గారు. ఆంధ్రుల చరిత్రను చూస్తే, అదిలోనే వీరు సంస్కృత భాషచేత, సభ్యతచేత ఆకర్షింపబడినట్లు తెలుస్తుంది. అందువల్లనే ఉత్తర దక్షిణ పథసుధుర సమన్వయం వారిచేతిమీదుగా జరుగుతుండటం సంభవించింది. మరి ఆంధ్రదేశం పాలీ భాషకు మాతృభూమి అని గూడా అంటారు ఇందువల్ల కల్గిన ఫలితాలు అమేయం మైనట్టివి గూడా కన్పిస్తాయి ఇందువల్ల సంస్కృత భాషాసభ్యతలు సయామ, జావా,బలీ అదిగాగల బహుదేశాలకు విస్తరించడం జరిగింది. తరోజుకు గూడా ఆంధ్రభాషలో, వాఙ్మయంలో, సాహిత్యంలో సంస్కృతం యొక్క ముద్ర ప్రకృష్టమై కన్పిస్తుంది"

వేదగానం మధురంగా చేయగలవారము

"ఈ సుధ్యవరకు సంస్కృత భాషకు ఒక్క ఆంధ్రదేశంలోనే గాక దక్షిణ భారతం అంతటా ప్రభుత్వాదరణము, ప్రజల ఆదరణకూడా వుంటూనే వుంది ఇందులో ఆంధ్రులు అదినుంచీ అగ్రగాములుగా వుంటూ వచ్చారు ఆంధ్రులు స్వతః స్వతంత్ర ప్రియులు. స్వస్వాతంత్ర్యరక్షకులు. పంక్రదాయ పాలకులు. ఇప్పటికికూడా వారి అలక్షణంలో మార్పులేదు. ముఖ్యంగా గోదావరీతీర కోనసీమ పండితులకు వేద పఠనంలోవున్న అఖిలభారత ప్రశస్తిని గూర్చి నేను వేర చెప్పనక్కరలేదు వేదాన్ని ఘన, జట, క్రమ, పదక్రమంలో వారికంటే మధురంగా వారికంటే ఉదాత్తంగా గానం చేయగలవారు ఈ దేశంలో లేరు. ఇంత పంక్రదాయబలం వుండటంవల్లనే పాణిక్రీ సత్యనారాయణులు, సలడమయాంతులు, హరికృష్ణేంద్ర చంద్రమడులు, నీలారామాలు, రాధాకృష్ణులు పుస్తకాలలోను, పటాలలోను గాక, నిత్యజీవితంలో మూర్తం పొంది కన్పించాలని లక్షిస్తూవుండటం పాడ గట్టుకున్నది"

ఇంగ్లీషు మానెత్తి అణచింది

"ప్రతిభాన్వితులైన ఈ ఆదర్శాలను దేశం యొక్క ఉన్నతికి, మానవులకు యొక్క కళ్యాణానికి సద్వినియోగ పరుచుకోవడం అవసరం అనిగూడా తోస్తున్నది. కాని బ్రిటిష్ వారి పరిపాలనలో ఈ సమన్వయం నిరుద్ధమై పోయింది వారు ఇంగ్లీషు భాషను ప్రభుత్వ భాషగా ప్రయోగించి సంస్కృత భాషను, దేశభాషలను అదిమివేశారు. దానితో సంస్కృతభాషా పాండిత్యం సన్నగిల్లుతూ వచ్చింది పండితుల సంఖ్య తగ్గిపోయింది. సంస్కృతం గతంగా సంస్కృతాన్ని అధ్యయనించే వారుగూడా, దాన్ని మరిచేశారు ఇంగ్లీషు తల ఎక్కితోక్కింది. అందు చేత దేశంలో సంస్కృత పాఠశాలలు, వేదపాఠశాలలు సన్నగిల్లిపోయినాయి."

ఐక్యతకు మూలం

"సంస్కృతం ఆదినుంచీ దేశంలో బలమత్యాన్ని పెంపొందిస్తూ వచ్చింది. ప్రజలు ఎక్కడివారైన వారి మనస్సులు కలియడానికి ఈ భాష సుమధురాదరం ఇచ్చింది. అందువల్ల తిరిగి స్వతంత్ర భారతంలో సమైక్యత సమీకరణకు, ఏకీకరణకు సంస్కృతాన్ని పునరుద్ధరించ వలసిన ఆవశ్యకం ఏర్పడుతున్నది ఇది జరగాలంటే ప్రభుత్వం విధానంలో మార్పురావాలి అమార్పులేక సంస్కృతోద్ధరణం లేదు హైస్కూళ్లలో, కాలేజీలలో, విశ్వవిద్యాలయాలలో సంస్కృతభాషకు ఉచిత స్థానాన్ని ప్రభుత్వం కల్పించాలి. దేశంలో సంస్కృతి పండితుల సంఖ్య తక్కువగా వున్నదన్న గోల ఒకటి విన్పిస్తున్నది మం సంస్కృతభాషను నిరాదరించి, ఆ భాష నేర్చినవారిని నిరాగ్రాచూడక, ఇంగ్లీషు చదివినవారినే మర్యాదచేసి పస్తుడు, నిజంగా సంస్కృతం చదువు కోనవసరమేమంటే విద్యార్థుల ఆదరణం తగ్గిపోతుంది అట్లాగే తగ్గింది"

హైదరాబాదు నివ్వాలి

ఇప్పుడువారికి, ఇంగ్లీషు చదువుకున్న వారితోసమానస్థానాన్ని ఇస్తే, హోదా నుకల్పిస్తే, సౌకర్యాలను చదువుకొస్తే, అంతా తిరిగి పక్కబడుతుంది సంస్కృతం చెప్పేవారినిగూడా ఇంగ్లీషు చెప్పేవారితో సమానంగా చూడాలి అప్పుడు వారిలో న్యూనభావం తొలగిపోయి ఉత్సాహాన్ని ఉద్భవిస్తుంది."

"కొంతకుంది సంస్కృతభాష పట్టమైనట్టిదని అంటూవుంటారు కాని అదంతా నిజంకాదు సరిగ్గా చెప్పేపక్షంలో అది తేలిగ్గా వస్తుంది. ఆ చెప్పడం కోసం అది భాషను తగ్గించడంకూడదు అట్లా చేస్తే దాని పట్టుత పచ్చిపోతుంది. మరి దాన్ని సంస్కృతం అక్షరాలు రాని వారుగూడా అదికాలంలో నేర్చుకోగల పద్ధతిలో ప్రచారం చెయ్యాలి అటువంటి ఈ పద్ధతిని త్రిపేద్రం శ్రీ శంకర సుబ్రహ్మణ్య అయ్యర్ అనుసరించి, దాని ప్రకృష్టత్వాన్ని నిరూపిస్తున్నారు"

ప్రతిభాషకూ శబ్దపుష్టి అవసరమవుతున్నది

"ప్రస్తుతం సంస్కృతి భాషోద్ధరణకు ఇదిగాక ఇంకో కారణంగూడా కన్పిస్తున్నది. అనుభవంచేత, తర్కంచేతగూడా ఆ కారణం దక్కుం అనిపించుకుంటున్నది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం ఇంగ్లీషుభాష విదేశభాషగా పరిగణించబడుతున్నది. అది సహజం గూడాను. మరి ఇప్పుడు దాని స్థానే రాష్ట్రభాషగా ఏదో ఒక భాషను దొన్నుకోవలసివస్తున్నది దేశభాషల్లో అట్టి స్థానం అలంకరించగలట్లు వృద్ధి చెందిన భాష కన్పించదు ప్రతి భాషకు శబ్దపుష్టి అవసరమై కన్పిస్తున్నది మరి దేశభాషలకు అట్టి పుష్టిని ఇచ్చే భాష సంస్కృతం తప్ప మరి ఇంకొకటి లేదు అది పట్టుత కలిగిన భాష సర్వతత్వమున్నభాష శాస్త్రవైభవము, ఊహాపోహ, అల్పాక్షరములలో అవల్పార్థ రచన, ఛందస్సౌందర్యము, ఇవి పుష్టిగల భాష యొక్క సైద్ధాంతిక గుణాలు మరి ఇవి సంస్కృతంలో అతి పుష్కలంగా వున్నాయి ఆంధ్రదేశాన్ని ఆంధ్రభాషలన్నీ సంస్కృతం ఆద్యభాషగా, మాతృకగా చేసుకుంటే వాటిల్లో ఏకత్వం గూడా ఏర్పడుతుంది"ఇది అంతా జరగాలంటే ప్రతి విశ్వవిద్యాలయంలోను సంస్కృత శాఖలు ప్రారంభించాలి అక్కడి ఆచార్యులు సంస్కృత భాషా కీలుకు కావడానికి పోత్సాహం ఇవ్వాలి ఆ భాషలో పరిశోధనలు జరిపించాలి పైకెండులు, స్కూలర్ షిప్పులు, గ్రాంటులు అట్టివారికి ఇచ్చి వారిలో ఉత్సాహాన్ని ఇనుమడింప జేయాలి సంస్కృతంలోవున్న శాస్త్రగ్రంథాల అర్థవర్ణ కృతులను అట్టివారి ఉపయోగం కోసం ప్రకటించాలి ఇది అంతా దేశీయమైన సంప్రదాయ బోధనా పద్ధతిని అనుసరించినప్పుడే పాధ్యమై వస్తుంది ఈ మహా కృషిని ఈ సంస్కృత విశ్వపరిషత్తువారు పూనుకుని పడిపించగలరని నేను ఆశిస్తున్నాను"

ఋషులవాక్కు

"ఇప్పటికే నేను చాలాసేపుమాట్లాడి విస్తారమైన కాలాన్ని అపహరించాను అయినా ఆంధ్రదేశంలో సంస్కృతం యొక్క ప్రాముఖ్యాన్ని అభివృద్ధిని పూర్తిగా వివరించనే లేకపోయాను మన అది ఋషులు ఇట్లు బోధించారు సత్యంవద; ధర్మంచర, పనినాభవత్తు మాతృదేవోభవ; పితృదేవోభవ; నిజాన్నే మాట్లాడాలి; ధర్మాన్నే చేద్దాం, సహజీవనాన్ని పెంపొందిద్దాం; విద్యాపాఠనమన్యజీవితం, ఇట్లు ఆ ఋషులు చెప్పారు. ఇప్పుడు మనం శాంతి, సంయుగభావాల సంఘర్షణలోవున్నాము. ఇట్టి ప్రపంచంలో "యుద్ధం వద్దు; శాంతికోసమే జీవిద్దాం; అవసరమైతే శాంతికోసమే మరిద్దాం" అని చెప్పి, ఆ మాటమీదనే నిలుపకగల దేశం మీదనే అందరిఆశలు నిలుస్తాయి మరి ఇక్కడ ఈదేశం అట్టి భావాన్ని పాటించాలంటే సంస్కృతభాషా పునరుజ్జీవనంవల్లను, అధ్యయనంవల్లను మాత్రమే సాధ్యమవుతుంది. ఇట్టి శాంతి ఉద్యమంలో మనజాతీయకులు, ముఖ్యంగా మన ప్రధానమంత్రి ఇప్పుడు నిమగ్నులైవున్నారు వీరికి జయంకల్గుతుంది గాతమని మనం ఆకాంక్షిద్దాం వారి కృషికి మన కర్తవ్యనుపారం దోహదం ఇద్దాం"

"తిరుపతి పుణ్యతీర్థమే అయినా, పవిత్రక్షేత్రమేఅయినా, చిన్నపట్టణం ఇట్టిపట్టణంలో దేవస్థానంవారు, విశ్వవిద్యాలయంవారు ఆదుకొని, నిలబడకపోతే ఈ మహా పరిషత్తు జరగడానికి స్థలమే దొరికి వుండేది కాదు వారు తాము ఇస్తుంతగలంత స్థలాన్ని ఇస్తుంచారు. ఇవ్వగలిగిన భవనాలను ఇచ్చారు. వారికి కృతజ్ఞత తెలియజేస్తున్నాను మా అతిథులకుఉన్నంతలో సర్వసౌకర్యాలు మన మా కర్తవ్యానికి ప్రయత్నించేశాము. ఇందులో ఏమన్నా లోపం జరిగితే క్షమించవలసిందిగా అర్థిస్తున్నాము."

"సంస్కృత విశ్వపరిషత్తు అన్యతులయిన మునీగారి పరిపక్వపారధ్యంలో అందులో పనిచేస్తున్న వారి అపేక్షారహితమైన అజ్ఞాత ఉత్సాహశక్తితో, ఈ పరిషత్తు ప్రపంచంలో సంస్కృత భాషాప్రచారంలో కృతార్థము, పరిశార్థము కాగలదని ఆశిస్తున్నాను అంతేగాక ఈ పరిషత్తు పవిత్రవస్త్ర,దూరస్థ పశలకేశాలలో మానవ్రేయస్సుకు, సాంస్కృతిక అధ్యాత్మిక విధూతికి మార్గదర్శకము కాగలదని గూడా ఆశిస్తున్నాను."

నాలుగేళ్లలో వైద్య శిక్షణ పూర్తిచేయవచ్చు
గుంటూరు సమావేశంలో హైదరాబాద్ మంత్రి ప్రకటన

గుంటూరు, నవంబరు 8: "విశేష ప్రతిభ కలవారిని మాత్రమే వైద్య విద్యార్థులుగా చేర్చుకోవాలి వైద్య విద్యా శిక్షణను నాలుగు సంవత్సరాలలో పూర్తిలయ్యేరీతిలో ఏర్పాటు చేయవచ్చు"అని హైదరాబాద్ రాష్ట్ర కార్మిక శాఖమంత్రి డాక్టరు మేల్కోటే నిన్న సాయంకాలం భారత వైద్యమండలి గుంటూరుశాఖ సమావేశంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టరు మునుస్వామిగారి అధ్యక్షతను జరిగిన సభలో ప్రసంగించారు

డాక్టరు మేల్కోటే మాట్లాడుతూ ఇట్లా అన్నారు. "వైద్యులు రాజకీయాలలో బాగా రాణిస్తారు. ముఖ్యంగా అర్థికశాఖను ఇతరుల కంటే బాగా నిర్వహించగలరు. వైద్య విద్య లేదు దానికి కారణం. శాస్త్రీయ దృక్పథంతో బట్టిల సమస్యలను వైద్యులు సులభంగా పరిష్కరించగలరు. ఇతరులు రోజుకు 8 గంటలు పనిచేస్తే వైద్యులు 16 గంటలు పనిచేయ గలరు."

తమ ప్రభుత్వ పర్యటనపథకాలను వివరిస్తూ అక్కడి విద్యావిధాన భారత దేశంలో కంటే ఎక్కువగా ఉన్నదన్నారు. భారతీయుడు బుద్ధి విశేషాలలో మరి చేయడానికి తగ్గడంటూ నిపుణులను మొదలైన వాటిని తోసివేసి విశేష ప్రతిభాగల విద్యార్థులను మాత్రమే వైద్యవిద్యా శిక్షణకు చేర్చుకోవాలన్నారు. విద్యార్థుల సదవడిని దర్శించి వారి ఆసక్తుల కనుగుణంగా విద్యాబోధన చెయ్యడానికి వీలుగా కలిసి రెండు సంవత్సరాలు విద్యార్థులను ఒక్కొక్క ప్రైవేట్ వైద్యుని అజమాయిషీకి ఒప్పగిస్తే బాగుంటుందన్నారు. వైద్యవిద్య భవిష్యత్తు గురించి మాట్లాడుతూ వైద్య సంఘాలు కొంతడబ్బు సేకరించి వీదవారైన యోగ్యత గల విద్యార్థులకు వైద్య విద్యలో శిక్షణ పొందడానికి సహాయ పడాలని సూచించారు ఆయన ఇంకా ఇట్లా అన్నారు "మన్న చెల్లించే జాతి అందరికీ అధికారులు. మనది వేదదేశం. వీదవారి డబ్బును తుదాలా చెయ్యరాదు. భవనాలపైభర్చుతగ్గించి కొనవలసిన వస్తువులను తెప్పించుకోవచ్చు వైద్యులు ప్రజలకు సన్నిహితులుగా వ్యవహరించాలి గ్రామాలు అభివృద్ధి చెందాలంటూ పట్టణాల అభివృద్ధికి డబ్బు ఖర్చు చెయ్యడం సమంజసంకాదు"

పాట్నా, నవంబరు 9: ఇటీవల పార్లమెంటుచే సవరింపబడిన క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ చట్టం భారతదేశమంతటా 1956 జనవరి 1 వ తేదీనుంచి అమలులోకి వస్తుందని తెలియవచ్చింది.

నమితి నుంచి ద. ఆఫ్రికా నిర్గమనం
ప్రతినిధివర్గ ఉపసంహరణ

న్యూయార్కు, నవంబరు 9: దక్షిణ ఆఫ్రికా నేడు సమితినుంచి తన ప్రతినిధి వర్గాన్ని, (శాశ్వత ప్రతినిధిని కూడా) ఉపసంహరించి వేసింది. ఈపాలు ఈ సమావేశంలో ఇక ఈ ప్రతినిధి వర్గం హాజరుకాని పద్ధతిని వారిని ఇంటికి పిలిచి వేసింది.

దక్షిణ ఆఫ్రికాలో జాతిద్వేష విధానాలను పరిశీలిస్తూనే ఉండాలని సమితి రాజకీయ సంఘం 89-7 ఓట్లతో నిర్ణయించిన అనంతరం ఆదేశం ప్రతినిధి వన్ స్టెర్ డ్యు ప్లెస్సిస్ ఈ ప్రకటన చేశారు. ఇక తీర్మానికి విరుద్ధంగా ఓటుచేసిన దేశాలలో బెల్జియం, సెహర్లాండ్సు తప్ప తక్కిన వన్నీ కామన్ వెల్త్ దేశాలు. అని తెల్ల ప్రభుత్వాలు పాలనుచున్న దేశాలు అమెరికా, టర్కీ, ఫ్రాంగ్ స్పెయిన్, పార

గంటల పంచాంగం

శ్రీ సుముఖ నామ సంవత్సరం ఆశ్వయుజ మాసం బహుళ పక్షం
1955- నంబరు నవంబరు 11 శుక్రవారం
ద్వాదశి ఉ॥10-38 తెల్ల 21-58 వర్జ్యం
రా॥ 7-15 మ.
మరి ప్రయోదశి నవంబరు 12 శనివారం
ప్రయోదశి రా॥ 14-35 చిత్ర 26-39
వర్జ్యం 6-36లకి-తెల్ల వర్జ్యం రా॥-38లకు

ఆంధ్రపత్రిక

ఒక రోజున దొంగరించిన
కనకపు తుపాకులను తన కుమారుడు కనిపించి
తాంబులం పట్టి పేరుకునికి
కూడాయిలు పరిపాలన పరమేశ్వరుడు
(మహాభారతము)

శ్రీ సుముఖ నామ సంవత్సరం ఆశ్వయుజ మాసం బహుళ పక్షం
శుక్రవారం

సమయోచిత నిర్ణయం

తెలంగాణా ప్రజలు సమ్మతించితే విశాలాంధ్రను, ఇతర రాష్ట్రాలతోబాటు ఏర్పాటు చేయడం మంచిదని కాంగ్రెసు కార్యవర్గం అభిప్రాయపడింది. భజాలీ సంఘం విశాలాంధ్ర విషయానికి వెల్లడించిన అభిప్రాయాలన్నింటినీ పరిశీలించిన తర్వాత ఎవ్వరికీ కూడా మరొక అభిప్రాయం కలగదు. భజాలీ సంఘం సూచించినట్లు 1961 వరకూ ఈ విషయం మీద తెలంగాణా ప్రజల అభిప్రాయం తెలుసుకోవడం వ్యవధానాన్ని పదలివేయడమూ, లేక ఇతరప్రాంతాలలో వలసే తెలంగాణా ప్రజల అభిప్రాయాన్ని ఇప్పుడే తెలుసుకోవడమూ అన్న విషయం మీదనే కాంగ్రెసు కార్యవర్గం ఒక నిర్ణయానికి వచ్చింది. ప్రస్తుత హైదరాబాదు శాసనసభలోని తెలంగాణా ప్రతినిధులు విశాలాంధ్ర ఏర్పడాలని తీర్మానించితే, కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణసందర్భంలోనే విశాలాంధ్ర స్థాపనకు అవసరమైన చర్యలను తీసుకుంటుంది. తెలంగాణా ప్రతినిధులు తెలంగాణా ప్రత్యేక రాష్ట్రంగానే ఉండిపోవాలని తీర్మానిస్తే, కేంద్ర ప్రభుత్వం అతీర్మానం ప్రకారం తెలంగాణా రాష్ట్రాన్ని 1956 అక్టోబరులో ఏర్పాటు చేస్తుంది 1961 లో తిరిగి ఈ విషయాన్ని తెలంగాణా శాసన సభ విచారించవలసిన అవసరం ఉండదు.

విశాలాంధ్ర ఏర్పడాలా, తెలంగాణా ప్రత్యేక రాష్ట్రంగా ఉండాలా అన్నది ఎవ్వరూ ఎన్నికల సమస్యగా రాదని ఇదివరకే హెచ్చరించి ఉన్నాము కాంగ్రెసు కార్యవర్గం విశాలాంధ్రను ఎన్నికల సమస్యగా చేయడంవల్ల తెలంగాణాలో ఎలాంటి విపత్కర పరిస్థితులు ఏర్పడతాయో గ్రహించి, ఈ సమస్య ఇప్పుడే పరిష్కారం కావడం అవసరమనే అభిప్రాయానికి వచ్చింది కార్యవర్గం ఈ సమయిత నిర్ణయానికి రావడానికి హైదరాబాదు ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణరావుగారి హెచ్చరికతోడ్పడినదని నిస్సందేహంగా చెప్పవచ్చును.

తెలంగాణా ప్రజలకు వారి భవిష్యత్తును నిర్ణయించుకునే స్వతఃసిద్ధమైన హక్కును కార్యవర్గ నిర్ణయంవల్ల భంగం కలగలేదు. అభిప్రాయసేకరణ విశాలాంధ్ర విషయంలో పరిశీలించవలసిన బాధ్యత చాలా ప్రధానమైనదే అయినా పరిమితమైనది తెలంగాణా నాయకులలో కొందరు విశాలాంధ్రకు విముఖంగా వున్నారు. తెలంగాణా ఎప్పటికీ ప్రత్యేకరాష్ట్రంగా వుండాలని వీరి కోరిక. ఈ నాయకుల మనస్సును మార్చించడానికి మూతాలా ఆజాద్, పండిత్ పంత్, పండిత్ నెహ్రూ, ధేబర్ లను ప్రయత్నించమని కోరుతూ కాంగ్రెసు కార్యవర్గం తీర్మానించింది. ఇందులో నిర్బంధం అనేది లేదు. ఈ ఉన్నత శిఖర సంఘం ఆంధ్ర-తెలంగాణాలు రెండు ఒకే రాష్ట్రంగా ఏర్పడ్డం అందరికీ లాభకరమని తెలంగాణా నాయకులకు నచ్చజెప్పడానికే ప్రయత్నిస్తుంది విశాలాంధ్రకు అనుకూలంగా తీర్మానించవలసిందని హైదరాబాదు శాసనసభలోని తెలంగాణా ప్రతినిధులకు ఈ సంఘం సూచించడం లేదు. సూచించదు కూడానూ. మైసూరు, పంజాబ్ రాష్ట్రాల విషయంలో కూడా అధిష్ఠానవర్గం ఇదే విధానాన్ని అనుసరించదలచినది. సమాధానానికి రమ్మని వివాదాలు పడుతున్నవారికి, ఈ సమస్యలను పదలివేయడం కంటే సమాధానం కుదర్చడానికి ప్రయత్నించడం అవసరమని ఇలాంటి సమస్య లుత్పన్నమైనప్పుడెల్లా సూచిస్తూ వచ్చాం. అధిష్ఠానవర్గం ఆబాధ్యతనుస్వీకరించినిశ్చయించినందుకు అభినందించవలసియున్నది అధిష్ఠానవర్గానికి విశాలాంధ్రవాదులు కృతజ్ఞులై వుండగలరు.

సంస్కృత విశ్వపరిషత్

రాష్ట్రపతి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన నేడు తిరుపతిలో ప్రారంభమైన సంస్కృతి విశ్వపరిషత్తు చతుర్థ సమావేశం చరిత్రాత్మకమైనది. దేశం స్వాతంత్ర్యాన్ని పొందిన తరువాత, ప్రాచీన సంస్కృతి పునరుద్ధరణకు, జాతివికాసానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తూనే వున్నవి. ఈ కృషి ఫలప్రదం కావడానికి, భారతీయులలో జాతీయాభిమానం-జాతీయ తత్వంగాదు-పెంపొందడానికి, ప్రజలు సంస్కృతి కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనేటట్లు చేయడానికి ఇలాంటి సభలు ఎక్కువగా ఉపయోగపడతాయి.

సంస్కృత భాషా జ్ఞానం భారతీయసంస్కృతిని గ్రహించడానికి అవసరమనే విషయం మీద అభిప్రాయభేదాలున్నవి కాని అభిప్రాయభేదాలు కూడా పరిశీలనకు నిలబడతవు. సంస్కృత భాషను అభ్యసించడం ప్రస్తుత విద్యావిధానం. మార్పు పొందక తోడే కష్టమనే అభిప్రాయాన్ని సంస్కృత ప్రచారానికి, బోధనకు కొన్ని ప్రాంతాల్లో, కొన్ని వర్గాల్లో ప్రాతికూల్యం ఏర్పడింది సంస్కృతభాషను అభ్యసించడం ఏమి కష్టంకాదని, నేటి సంచికలో శ్రీయుతులు వేలూరి శివరామశాస్త్రిగారు విశ్వనాథ సత్యనారాయణగారు, కోరాడ రామకృష్ణయ్యగారు ప్రాసిన వ్యాసాలు నిరూపించుచున్నవి

బ్రిటిష్ పరిపాలనాకాలంలో సంస్కృతానికి కలిగిన అడరణ లేకుండుటవల్ల, సంస్కృత భాషపై తిరిగి అభిమానం కల్గించడానికి, భాషలో అభివృద్ధి కల్గించడానికి పెద్ద ప్రయత్నం అవసరం చేయుచున్నది అంధ్ర ప్రభుత్వం సంస్కృత భాషా బోధనకు, అభ్యాసానికి పాఠశాలల్లో ప్రత్యేక సదుపాయాలు కల్పించడానికి నిశ్చయించింది 'పునరుద్ధరణ' చేయడానికి నిర్ణయించింది. రాష్ట్రంలో కొంత ప్రాతికూల్యం ఏర్పడింది అయినా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మార్చుకోలేదు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని, ముఖ్యంగా తిరుపతి పట్టణ నిర్వహణ బాధ్యతను వహిస్తున్న మంత్రి చంద్రశేఖరగారిని అభినందించవలసి యున్నది.

దేశంలో ప్రభుత్వాదరణ పొందని సంస్కృత విద్యాపీఠాలు ఎన్నో వున్నవి అందులో విద్య నభ్యసించే విద్యార్థులకు తగిన ప్రోత్సాహం లేదు. సంస్కృత పండితులకు వారి పాండిత్యానికి తగిన గౌరవం లేదు. సంస్కృత విద్యా పీఠాలన్నింటినీ ప్రభుత్వం గుర్తించాలి. సంస్కృత పండితులకు గౌరవమైన ఉద్యోగాలు అప్పించేటట్లు చూడాలి. రాష్ట్రంలో కేంద్ర పరిశోధన సంస్థను నెలకొల్పాలి సంస్కృత భాషలో పాండిత్యం, ప్రవేశం గల వారి పట్ల ప్రభుత్వ పత్రికలో చూపు వచ్చి, ఉద్యోగ సంపాదనకు సంస్కృత భాషా పాండిత్యం ప్రత్యేకఅర్హతగా పరిగణిస్తే పాఠశాలల్లో, కళాశాలల్లో సంస్కృత బోధనకు అవరోధాలు ఏర్పడవు నిర్బంధించవలసిన అవసరం లేదు ప్రతిఒక్కరూ సంస్కృత భాషలో శూన్యమైన ప్రవేశాన్నయినా కల్గించుకోవడం అవసరమని గ్రహించుకోవటం అవసరం. ఇందులో అధికారులు ఎవరూ ఎవ్వరూ తక్కువ కాదు. అధికారులు ఎవరూ ఎవ్వరూ తక్కువ కాదు. ఇందులో అధికారులు ఎవరూ ఎవ్వరూ తక్కువ కాదు. ఇందులో అధికారులు ఎవరూ ఎవ్వరూ తక్కువ కాదు.

కొత్త రాష్ట్రాల ఏర్పాటుపై కాంగ్రెసు తీర్మానం

పునర్వ్యవస్థీకరణ సూత్రాల్లో "భాష" ఒక అంశం మాత్రమే

న్యూఢిల్లీ, నవంబరు 9: రాష్ట్రాల పునర్ వ్యవస్థీకరణ సంఘం నివేదికపై కాంగ్రెస్ కార్యవర్గం చేసిన తీర్మానం శనివారం రాత్రి కార్యవర్గం క్రిందటి సారి ఆలోచన 13, 14 తేదీలలో సమావేశమైన అనంతరం రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం నివేదికల గురించి అసంపూర్ణంగా చర్చించటం జరిగింది కాంగ్రెసు అధ్యక్షుడు కార్యవర్గ సభ్యులు ఇతరులూ చాలా రాయబార వర్గాలను కలుసుకున్నారు దేశం వివిధ భాగాలలోని తమ పరిచయస్థులతో చర్చించారు. వివిధ సంస్థలు, వ్యక్తులు, పత్రికలు వెల్లడించిన అభిప్రాయాలను కూడా వారు గమనించారు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రదేశ్ కాంగ్రెస్ సంస్థల అధ్యక్షులు కూడా సమావేశాలు జరిపి వారి వారి అభిప్రాయాలను వెల్లడించారు

సంఘం నివేదికలను విశ్లేషణగా సమీక్షించిన మీదట కొంత కాలమైనా వాటిని అమలుపరచవచ్చునని స్థూలంగా కార్యవర్గం అభిప్రాయ పడుతున్నది. ఈ నివేదికలన్నింటి ఎక్కువ అభిప్రాయాలు సమయోచితమైనవని కాంతిరాలు నిన్న సందర్భాలు పరిశీలించి సమస్యల పరిష్కారానికు సంబంధించిన కొన్ని సందర్భాలు మాత్రం ఇందులో అవసరం

కొన్ని విషయాలలో ఈ సంఘం తుది నిర్ణయాలకు వచ్చింది. మరికొన్ని విషయాలలో శాశ్వతమైన నిర్ణయాలకు వచ్చింది. వాటిని త్వరలోనే నివేదిస్తుంది. ఇంకా పరిశీలన విషయాలను తుది నిర్ణయాల నిమిత్తం ఒక ఉపసంఘానికి పరిశీలనకు నివేదించడమైనది.

భాష ఒక అంశం మాత్రమే

భారతదేశ రాజ్యాంగం స్వతంత్రాన్ని నిర్ణయించేటప్పుడు దేశ ఐక్యత, జాతీయభద్రతను అడ్డంకి ప్రధానమయినవిగా ఎంచాలని ఈ సంఘం ఎప్పుడూ చెబుతూనే వస్తున్నది రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సందర్భంలో కూడా ఇవి తప్పక పరిగణించాలి ముఖ్యంగా ఎంచవలసిన జాతీయ భాష ఒకటనేది నిస్సందేహం అయినా అంత ముఖ్యమయిన ఇతర అంశాలనుకూడా దృష్టిలో పుంచుకోవాలి.

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ ఒక లక్ష్యాన్ని సాధించడానికి సాధనం మాత్రమే. ప్రధానలక్ష్యం దేశ ఐక్యత, ప్రజల సౌభాగ్యము, ఈ ఐక్యతలో దేశంలోని ప్రతి ప్రాంతీయులూ స్వీయాభివృద్ధికి సంపూర్ణ అవకాశం కలిగి వుండాలి ఈ దృష్టిలో, భజాలీ సంఘం నివేదిక 4-వ భాగంలో, భాషాధారంగానూ, ఇతరత్రాకూడా అల్పసంఖ్యాకులు అనుభవించే కష్టాలను చర్చించి వాటి పరిష్కారానికి సూచనలు చేయడానికి ఈ సంఘం పనిచేస్తుంది. అందుచేత ఈ సంఘం అందరికీ ఎప్పుడూ సమన్యాయమే అనుకోవలసి వస్తుంది. ఇతరత్రాకూడా అల్పసంఖ్యాకులు అనుభవించే కష్టాలను అర్థం చేసుకోవడం కూడా రాష్ట్రాల ఏర్పాటు కొనసాగని అభిప్రాయపడింది. అంటే (1) మహారాష్ట్ర ఇందులో, తిరుపతి నిర్వహించిన ప్రకారం బొంబాయి నగరం, బొంబాయి రాష్ట్రంలో ని మరాఠీ ప్రాంతాలు, హైదరాబాదులోని మరాఠ్వాడా జిల్లాలు, మధ్యప్రదేశ్ విదర్భలోని మరాఠీ ప్రాంతాలు వుండాలి అనగా ప్రస్తుతి మధ్య ప్రదేశ్ లోని మరాఠీ ప్రాంతాలన్ని కూడిన మహారాష్ట్రంలో చేరవలసిందిగా అభ్యర్థించింది. అట్లాగే ప్రజల అభిమతాన్ని తెలుసుకోవడం కోసం ఈ సంఘం ఆ ప్రాంతాలను ప్రతి జాతికి విడివిడిగా పరిశీలించాలి.

జాగ్రత్తగా పరిశీలించారు

బొంబాయి రాష్ట్రం విషయంలో మహారాష్ట్ర, గుజరాత్, కర్నాటక, బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ సంఘాలు వెల్లడించిన అభిప్రాయాలను బట్టి సంఘం జాగ్రత్తగా పరిశీలించింది మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు వెల్లడించిన అభిప్రాయం దృష్ట్యా, బొంబాయిని మహారాష్ట్రంగా వుంచాలని భజాలీ సంఘం చేసిన సూచన కూడ ఆలోచించదలచినదని ఇప్పటికే చెయ్యడం జరిగింది. ఈ విషయంలో ఈ సంఘం ఆలోచించి నిర్ణయానికి వచ్చింది. అందుచేత ఈ సంఘం అందరికీ ఎప్పుడూ సమన్యాయమే అనుకోవలసి వస్తుంది. ఇతరత్రాకూడా అల్పసంఖ్యాకులు అనుభవించే కష్టాలను అర్థం చేసుకోవడం కూడా రాష్ట్రాల ఏర్పాటు కొనసాగని అభిప్రాయపడింది. అంటే (1) మహారాష్ట్ర ఇందులో, తిరుపతి నిర్వహించిన ప్రకారం బొంబాయి నగరం, బొంబాయి రాష్ట్రంలో ని మరాఠీ ప్రాంతాలు, హైదరాబాదులోని మరాఠ్వాడా జిల్లాలు, మధ్యప్రదేశ్ విదర్భలోని మరాఠీ ప్రాంతాలు వుండాలి అనగా ప్రస్తుతి మధ్య ప్రదేశ్ లోని మరాఠీ ప్రాంతాలన్ని కూడిన మహారాష్ట్రంలో చేరవలసిందిగా అభ్యర్థించింది. అట్లాగే ప్రజల అభిమతాన్ని తెలుసుకోవాలి

(2) గుజరాత్. ఇందులో ప్రస్తుత బొంబాయి రాష్ట్రంలోని గుజరాతీ ప్రాంతాలు, కొత్త రాష్ట్రం, కచ్ఛి వుండాలి

(3) బొంబాయి. ప్రస్తుతం బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు సంఘం అభిప్రాయంలోవున్న ప్రాంతం ఈ రాష్ట్రంలో వుండాలి.

బొంబాయి నగరానికి సంబంధించి మంత్రివర్గం ఈ మూడు రాష్ట్రాలూ చాలాకాలంగా పరస్పర రాజధానులుగా వుంటాయి. అట్టి పరస్పర రాజధానికి విధానం కలగకపోవడం తమ ఏర్పాట్లు చేయాలి.

మహారాష్ట్ర, వింధ్యప్రదేశ్, మధ్యభారత్, భోపాల్ చేరి కొత్త మధ్యప్రదేశ్ ఏర్పడాలని భజాలీ సంఘం చేసిన సూచన ఆమోదించబడింది. ఈ కొత్తరాష్ట్రం రాజధాని విషయంలో ఆ సంఘం సూచన ఆమోదించబడలేదు అనవసరమైనట్లే స్వల్పంగా సరిహద్దు సర్దుబాట్లు చేయవచ్చు.

ఉత్తరప్రదేశ్ సర్దుబాట్లు

ఉత్తరప్రదేశ్, అవసరమనిపించే స్వల్ప సరిహద్దు సర్దుబాట్లకు లోబడి, ప్రస్తుతమున్నట్లే వుండాలి

ప్రస్తుత హైదరాబాదు రాష్ట్ర విభజన సర్వసాధారణంగా ఆమోదించబడింది. ఆ ప్రాంత ప్రజలు ఒప్పుకొంటే, తెలంగాణా ప్రాంతం ఈ పునర్వ్యవస్థీకరణం ప్రారంభంలోనే ఆంధ్రరాష్ట్రానికి అనుసంధానం కావచ్చు కాంగ్రెసు కార్యవర్గం తీర్మానమని ఈ సంఘం అభిప్రాయపడుతున్నది. ఆ ప్రకారం కనపడితే ఇస్తున్నది

కొత్త శేషరాష్ట్రం విషయంలో సరిహద్దుల సర్దుబాట్లు, కేంద్రపాలిత ప్రదేశాలు, జాతీయ భద్రతకు అడ్డంకి ప్రధానమయినవిగా ఎంచాలని ఈ సంఘం ఎప్పుడూ చెబుతూనే వస్తున్నది రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సందర్భంలో కూడా ఇవి తప్పక పరిగణించాలి ముఖ్యంగా ఎంచవలసిన జాతీయ భాష ఒకటనేది నిస్సందేహం అయినా అంత ముఖ్యమయిన ఇతర అంశాలనుకూడా దృష్టిలో పుంచుకోవాలి.

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ ఒక లక్ష్యాన్ని సాధించడానికి సాధనం మాత్రమే. ప్రధానలక్ష్యం దేశ ఐక్యత, ప్రజల సౌభాగ్యము, ఈ ఐక్యతలో దేశంలోని ప్రతి ప్రాంతీయులూ స్వీయాభివృద్ధికి సంపూర్ణ అవకాశం కలిగి వుండాలి ఈ దృష్టిలో, భజాలీ సంఘం నివేదిక 4-వ భాగంలో, భాషాధారంగానూ,

"భయ సంకోచాలు వీడి విశాలాంధ్ర తక్షణ అవతరణకుతోడ్పడండి"

ప్రత్యేక తెలంగాణా వాదులకు ముఖ్య మంత్రి శ్రీ గోపాలరెడ్డి విజ్ఞప్తి

రాష్ట్రాల తుది స్వరూపం

పది రోజులలో నిర్ణయం

ఢిల్లీవర్గాల భావన

న్యూఢిల్లీ, నవంబరు 9: విశాలాంధ్ర ఉమ్మడి రాష్ట్రం ఏర్పడటం, పంజాబులో పునర్వ్యవస్థీకరణం ప్రతిపాదనల గురించి యింకా సమూలంగా చించటానికి కాంగ్రెసు కార్యవర్గం నిర్ణయించినట్లు ఢిల్లీనుంచి వార్త రావడం చాలా సంతోషంగా ఉన్నది. అగ్రనాయకుల సంఘం పనే నిర్ణయించుకొనే పని లేకుండా, ఆంధ్ర, తెలంగాణా నాయకులు, వెంటనే ఒప్పందానికి రాగలిగితే, మరీ సంతోషంగా ఉంటుంది" అని ముఖ్యమంత్రి గోపాలరెడ్డిగారు కాంగ్రెసు కార్యవర్గ నిర్ణయాలపై తమ అభిప్రాయం చెప్పారు.

కాశ్మీర్ సమస్యపై కెనడా వైఖరి

పియర్సన్ సూచన

కరాచీ, నవంబరు 9: కాశ్మీరు సమస్యను తిరిగిభిద్రతామండలికి గాని, కాదు స్వేచ్ఛల్లరాజ్యాలకు గాని, పాకిస్థాన్ నిచేదించే సందర్భంలో, పాకిస్థాన్ పట్టకేడా "కశ్మీరీల న్యాయ" పై ఖరీని అవలంబించకలదని కెనడా విదేశాంగ మంత్రి పియర్సన్ నేడు పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ అన్నారు. దీని అర్థం వివరించమనడంగా విలేఖరులు ప్రశ్నలవర్షం కురిపించిన మీదట, శ్రీ పియర్సన్ ఇందులో ఏ తప్పొప్పులూ లేవనీ లేదు. ఉభయులు తూర్పు నొక్కి తమ తమ పై వాదనలే మీకు కొత్తదే. ఇద్దరూ కలిసిమెలిసి వుండాలనే మేము కోరేది. ఘర్షణనిస్తూ సమస్యను పాకిస్థాన్ ఉద్రిక్తతను గురించి ప్రస్తావిస్తూ, పాకిస్థాను పరిస్థితను భంగపరిచే ప్రయత్నాలను తాము ఎంతమాత్రం సమర్థించడం లేదన్నారు. పైగా కనుమను నేను సందర్శించాను. అక్కడ నేనూ కూడాదికి కన్పించలేదు."

గోపాలరెడ్డిగారు తెలంగాణా ప్రజలకు యీవిజ్ఞప్తి చేశారు:

"విశాలాంధ్ర విషయంలో తెలంగాణా ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని వారికి సత్వరపడ్డంతోనం, కాంగ్రెసు కార్యవర్గం అగ్రనాయకులతో ఒక ఉపసంఘాన్ని నియమించడం జరగాలున్నది. విశాలాంధ్ర యేర్పడినట్లయితే తమకు కలవస్థాలు వాటిల్లుతవని, తెలంగాణా ప్రజలు భయపడుతూ చాలా పెట్టుకొనడం అవసరం. విశాలాంధ్ర నిస్తీర్ణంలో, తెలంగాణా శిక్షణ వంటు ఉంటుంది. ఉద్యోగాలలో విధిగా వారికి మూడవవంతులభిస్తుంది. అదిగాక చిన్న తెలంగాణా రాష్ట్రానికి రాజధానిగా ఉండేకన్నా, రేపోట్ల జరిగిన విశాలాంధ్రకు రాజధానిగా ఉండేటం, హైదరాబాదునగర ప్రాముఖ్యం గొప్ప తనం, ఎంతో పెరుగుతుంది.

"తెలంగాణా ప్రజల భవిష్యత్తు గురించి, ప్రజలిక అనుమానాలు తప్ప, ప్రత్యేక తెలంగాణా కావాలనడానికి వేరే సరైన మైన కారణాలు ఏమీలేవు. కాంగ్రెసు కార్యవర్గం ఉపసంఘం విషయమించడం విశాలాంధ్ర అవతరణకు శుభసూచన" అని గోపాలరెడ్డిగారన్నారు.

శ్రీ వెంకటరావు హర్షం

ప్రజాశిక్షణ మంత్రి కళా వెంకటరావుగారు యిలా అన్నారు:

కాంగ్రెసు కార్యవర్గ తీర్మానం, చక్కగా ఆలోచించి, విభిన్న అభిప్రాయాలను సమన్వయించుటకు మంచిన పరిష్కార మార్గమని, నా భావన. అందలి కొన్ని ప్రత్యేక విషయాలపై నా అభిప్రాయాలు చెప్పవలచుకోలేదు. ఎందుకంటే నన్ను అపార్థం చేసుకొని, ఆంధ్రరాష్ట్రం యిదివరకే ఏర్పడి ఉండగనుక, యిన్నాళ్ళదం కటువుగా కూర్చాడు తున్నాడని, లేదా మీరాచ్చుతున్నాడని, అనుకోవచ్చు."

80 వీళ్లగా భాషా రాష్ట్రాలు కావాలని అడుగుతూ ఉన్న మనం, ఆ సిద్ధాంతం అంగీకరించబడింది గనుక, సంతోషించాలి. మిగతా రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ విశాలాంధ్రనుగూడా యేర్పాటు చేయడం కాంక్షనీయమని, చర్చలు జరపడమైనదని డాక్టర్ సుబ్బరాయన్ కూడా నేడు ఇక్కడనుంచి తూగా బెల్లిపోయేముందు చెప్పారు. అలాగే మిగిలినయం, ఎరువులు, ఉక్కు, విద్యుచ్ఛక్తి, ఉత్పత్తి పథకాలను తిమ ప్రభుత్వం రూపొందించిందని, దీని కంతకు తగిన ధనం కావాల్సి వున్నదనీ అన్నారు "మొదట యీ డబ్బును అమెరికానుంచి, కానీ లేక సోవియట్ యూనియన్‌నుంచి సేకరిద్దామని తలిచాం. కాని ఇటీవల యీ పెట్టుబడి ధనాన్ని అంతర్జాతీయ ద్రవ్యనిధినుంచి తీసుకోవాలని నిశ్చయించాం" అని తెలియజేశారు. అంతకుముందు హిందూస్థాన్ వినూత్న కర్మాగార కార్మికుల సమావేశంలో శ్రీ హట్టా ప్రసంగిస్తూ, దేశ పునర్నిర్మాణానికి జరుగుతున్న బహుముఖమైన అభివృద్ధి కార్యక్రమాలపట్ల హర్షం ప్రకటించారు. దేశాభివృద్ధికై కార్మికులు త్యాగం చేయాల్సి వున్నదని, ఆవేయాదేశాలలో గొప్ప వాటిల్లో ఒకటిగా భారతదేశం పేరు తెచ్చుకోగలదని ఆశాభావం వెలిబుచ్చారు. భారతీయ శాస్త్రవిజ్ఞాన సంస్థ, హిందూస్థాన్ యంత్రపరికరాల ఫ్యాక్టరీ, బిలాయ్ పరిశ్రమ సంస్థలను శ్రీ హట్టా సందర్శించారు.

సింగపూరు శాసనసభలో బలాబలాలు

సింగపూరు, నవంబరు 9: ప్రధాని లీమీకి మార్షల్ కు ఎదురించి ఆయన పక్షంలోని ఇద్దరు సభ్యులు నేడు ప్రతిపక్షంతో చేరడంతో బలాబలాలు మారి సమానమైనాయి. ఉభయ పక్షాలకు 16 పోట్లసంఖ్యన పక్షే మారినట్లయినది. ఇటువంటి సందర్భంలో ప్రభుత్వం పోడిపోయినట్లు భావించకుగాని, తీర్మానం పోడిపోయి ఓడినదని మాత్రమే భావిస్తారు. "వాళ్లు పల్లి పోయారు. పోయి గాలుంది. నా శేచించాలేదు. కార్మిక సంఘటనకుంచివాళ్లు పల్లి పోవాలి - రాజీనామా చేసినా సరే, చెయ్యకపోయినా సరే," అని విలేఖరులతో మార్షల్ అన్నారు.

అతివృష్టి వల్ల పంటలు పాడు

పశ్చిమ గోదావరి రైతుల గోడు

పూళ్లేరు, నవంబరు 9: పూళ్లేరు, ఆకివీడు, తణుకు మండలాలు పరిధిలో ఇటీవల కురిసిన వర్షాలవల్ల చాలా పరిధిలో పక్షమైనవి. పండుబోతుగా చాలా పురపడంవల్ల పక్కన ఆ కాలవపొంగి పంట పాడైంది. రైతులు చాలా నష్టపడ్డారు.

కొందరు రైతులు పనంగి 2 పనులు పనులు బస్తా రూ 6 కూడా అమ్మారు. ఈ సమస్య చాలుగైదు రోజులు కొంచెం తెరిపినిచ్చింది. చేలలో నీరు తీయడానికి పరిశోధించి పనులు చేపట్టారు. అంతలో కలి ఆదివారాలు సంధిపర్వం మరి నీంది. పనిమీదున్న జనంగిలాంటి నేల పాలయింది. కృషికాటుకలు, అప్పుకృతులు కూడా కొంత కొట్టు తగిలిందని రైతుల ఆందోళన. తక్కుగానం పుళ్ళి పోయింది.

రైతుల పరిస్థితి ఇట్లా ఉండగా పంట తడిసిందనే మిషతో మిల్లు యజమానులు బస్తా రూ 12 నుంచి రు 15 వరకూ ధాన్యం కొంటున్నారు. అసలే నాని నాని ఉన్న ఇలాంటి ధాన్యం జాగ్రత్త కొనడం లేదనుక రైతుల ధాన్యం అమ్మకం తప్పని పరిస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితి కొంచెం ఎండపడ్డాక.

దేశంలో యంత్ర పరికరావసరాలు

పరిశీలించటానికి ప్రభుత్వ సంఘం

న్యూఢిల్లీ, నవంబరు 9: దేశంలో యంత్ర పరికరాల అవసరాల వివరాలు, యీ పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం ఏ విధంగా పూనుకోవాలి, వ్యక్తిగత వాణిజ్యానికి ఎంతవరకు హద్దులు నిర్ణయించాలి, మొదలగు సమస్యలనుగూర్చి తగు సిఫారసులు చేయడానికి ప్రభుత్వం ఒక సంఘాన్ని ఏర్పరుస్తున్నది. యంత్ర పరికరాల పరిశ్రమ ప్రాధాన్యత పర్యవేక్షణ యీ పరిశ్రమ అభివృద్ధికి చాలా అవకాశం వున్నదని తెలిసింది.

దక్షిణభారత దేశంలో, రెండు "లాంపర్ కొలిమిలు" నెలకొల్పాలని కేంద్ర వాణిజ్య పరిశ్రమలశాఖ ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. జర్మన్ సాంకేతిక నిపుణులతో యీ విషయమై సంప్రతిస్తున్నారు.

నాలుగవ ఉక్కు యంత్రాగారం

ఖుఖారో ప్రాంతంలో నాలుగవ ఉక్కు యంత్రాగారాన్ని కెనోస్లవేకియా నెలకొల్పేందుకు తమకేమీ అభ్యంతరం లేదని వాణిజ్యమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి యీ ఉదయం తమను కలుసుకున్న కెనో ప్రతినిధివర్గానికి తెలియజేశారు. సిద్ధాంతరీత్యా ఉభయ దేశాల వ్యవస్థల మేరయినా దేశక్షేమం, అభివృద్ధి దృష్ట్యా సహకారం ఎంతవరకు అవసరమో అంతవరకు ఇతరులతో సహకరించవలసినదని చెప్పారు.

చల్లబరిచిన రైళ్ళు

త్వరగా చల్లబరిచిన పెట్టెలుగల రెండు రైళ్లు వచ్చే ఏడాదినుంచి ప్రయాణాలకు అందుబాటులో వుంటాయి. కలకత్తా-ఢిల్లీ-బొంబాయిలమధ్య వారానికి రెండుసార్లు యివి నడుస్తాయి. ఇతర మెయిలులబండ్లకన్న చాలా వేగంగా నడుస్తాయి. కలకత్తా-ఢిల్లీ మధ్య ప్రయాణ కాలం 16 గంటలు వుంటుంది. బహుశః రాత్రి వేళల జయలు దేరే విధంగాలతో యివి పోటీ చేయవచ్చు. స్వ. వి.

బళ్ళారి విషయంపై శ్రీ హనుమంతయ్య వైఖరి

ఏమాత్రం సమంజసమైనది కాదని ఆంధ్ర శాసనసభ్యుల విమర్శ

అనంతపురం, నవంబరు 9: "బళ్ళారి ప్రజలు మైసూరు లోనే ఉండాలని కోరుకొంటున్నారు. కోలారు ఆంధ్రులు ఆంధ్రరాష్ట్రంలో కలవడానికి ఇష్టపడడం లేదు" అని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ కె. హనుమంతయ్య చేస్తున్న ప్రకటనలను ఖండిస్తూ 11 మంది ఆంధ్ర శాసనసభ్యులు ప్రకటన చేశారు.

ప్రకటనలో ఇట్లా ఉన్నది: "తన సమస్యపై ప్రజల అభిమతం తెలుసుకోవాలని మైసూరు ముఖ్యమంత్రికి ఉంటే, కేంద్రప్రభుత్వం అభ్యర్థన ప్రజాభిప్రాయ సేకరణను ఏర్పాటు చెయ్యడానికి అంగీకరించడమే ప్రజాస్వామ్యమవుతుంది. వర్గీకరించడానికి ప్రముఖ్యత ఒకరు పక్షే, ఆయా ప్రాంతాలలోని ప్రజల అభిప్రాయం గౌరవించి అధికారం కేంద్రప్రభుత్వానిదే. ఆయన రాజకీయాభిప్రాయాలు ఆయన ప్రజలు బలపరుస్తున్నారని భావించడం పొరపాటు."

"పరిపాలనా సౌకర్యం దృష్ట్యా కోలారు, భాషా కారణాలదృష్ట్యా బళ్ళారిని మైసూరులోనే ఉంచాలని శ్రీ హనుమంతయ్య అనడం నిందగా ఉన్నది. కోలారుజిల్లాలో ఆంధ్రులే అధిక సంఖ్యాకులని ఆయన అంగీకరిస్తున్నారు. కాని వారు ఆంధ్రలో చేరడానికి ఇష్టపడడం లేదనడం సత్యదూరం. రెండు సంవత్సరాలు మైసూరు ప్రభుత్వ పరిపాలన తరువాత బళ్ళారిలోని కన్నడిగులు తిరుగుబాటు చెంది బళ్ళారిని ఆంధ్రలో కలపాలన్న రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం సిఫారసులను హర్షించారన్న వార్తను మైసూరు ముఖ్యమంత్రి విస్మరిస్తున్నారు.

"బళ్ళారి కన్నడ పరిస్కారమైపోయింది. ఇక దానిని తిరిగి తోడరాదని మరొక వాదన. మీగ్రా నిజానికి చివరి మాటయితే అంతకుముందు వచ్చిన నివేదికలు సంగతేమిటి? రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం చేసిన మిగతా సిఫారసు లన్నింటి విషయంలోనూ కూడా మైసూరు ముఖ్యమంత్రి ఇట్లాగే అభిప్రాయపడుతున్నారా?

"సంగతభద్ర ప్రాజెక్టు నిర్మాణం విషయంలో శ్రీ హనుమంతయ్య చెప్పే వాదన కూడా సమంజసంగా లేదు. ఆ ప్రాజెక్టు కింద మాగాణి కావలసిన భూమిలో సుమారు 80 వంతులు ఆంధ్రలో ఉన్నది. తుంగభద్ర ఎగువకాలువ అవసరమని ప్రాజెక్టు నిర్మాణ సంఘంలోని మైసూరు ప్రతినిధులు చాలా అసంతృప్తి కలిగించింది.

"రాయలసీమకు మైసూరు జలవిద్యుచ్ఛక్తి సరయిచేస్తామని వాగ్దానం చేసి, అతిరథాలు అవాగ్దానాన్ని విస్మరించి తుంగభద్రాప్రాజెక్టులోని కన్నడిగ జిల్లాలకు నీళ్లు చెయ్యడానికి ఇట్టి మైసూరు ప్రభుత్వవైఖరి విస్మయపరుస్తున్నది.

"ఆంధ్రవాయకులమాదిరిగా మైసూరు రాష్ట్రప్రభుత్వ మంత్రులుకూడా పోలీసుల సహాయంలేకుండా బళ్ళారిలో బహిరంగసభ ఏర్పాటుచేసి ప్రసంగిస్తే అక్కడి ప్రజల అభిప్రాయం మేమిటో తెలుస్తుంది.

"మైసూరులోని కోలారు మొదలైన ప్రాంతాలను గురించి ఆంధ్రులు మిన్నకున్నారంటే ఆంధ్రులకు అడిగేహక్కు లేక కాదు. సహజీవనమాత్రం ప్రాతిపదికగా శాంతిశాంతీస్తున్నారు కనుకనే ఆంధ్రులు అవినయమై అందోళన చెయ్యడంలేదు.

ఈ ప్రకటనపై శ్రీయుతులు పి. రామాచార్యులు, కె. వి. పేరూరెడ్డి, ఎస్. పి. శేషాద్రి, పి. ఆంతోనిరెడ్డి, కె. కాయప్ప, ఎస్. నారాయణప్ప, పి. వెంకటరామప్ప, ఎ. చిదంబరరెడ్డి, బయ్యప్పరెడ్డి, యస్. కాశారాం, శ్రీమతి లక్ష్మీదేవి గారలు సంతకాలు చేశారు.

బళ్ళారి కన్నడిగులకు విజ్ఞప్తి

కాకూర్లు పునర్వ్యవస్థీకరణ సంఘం సిఫారసు చేసినట్లు బళ్ళారిని ఆంధ్రలో కలిపివేస్తే తమ సంస్కృతి మొదలైన వాటికి ప్రమాదం కలుగుతుందన్న భయం అవసరమని బళ్ళారి కన్నడిగులకు హామీఇస్తూ తెలుగు ఆంధ్రసమితి అధ్యక్షుడు ముట్లంగి దోడ్డ బసప్పగారు ఒక ప్రకటనచేశారు. కన్నడిగుల సంఘం చేసిన సిఫారసు బళ్ళారి ప్రజలకు పీడిధంగా సంతోషం కలిగించిందీ వివరించి కొంతమంది అవసరంగా కాళ్ళ కాకరితంగా చేస్తున్న అందోళన ప్రచారాలను ఖండించారు. "కన్నడిగులకు విద్యా సౌకర్యాలు మొదలైనవన్నీ కలిగించడానికి కాయకర్తలు ప్రయత్నిస్తాం. విజయనగర సామ్రాజ్యకాలం నుటినుంచీ ఆంధ్రులూ, కన్నడిగులుమధ్య అర్థికాది రంగాలలో ఈ ఉభయభాషల వారిమధ్య పెంపొందుతూ వచ్చిన పరస్పర సహకార సౌహార్దత్వ భావాలను అభివృద్ధి చెయ్యడానికి కృషి చేస్తాం. మైసూరులో ఉంటే బళ్ళారికి ప్రాముఖ్యమేలేదు. ఆంధ్రలో అయితే ప్రస్తుతం నుదధానాలో ఉంటున్న ప్రభుత్వ కార్యాలయాలను మొదలే బళ్ళారికి మార్చే అవకాశం ఉన్నది. తద్వారా పట్టణం సర్వతోముఖంగా అభివృద్ధి చెందగలదు. బళ్ళారి ఆంధ్రులు, కన్నడిగుల మధ్య పరస్పర సద్భావం పెంపొందడానికి తగు సూచనలు చేయవలసిందిగా కోరుతున్నాను. అవసరమైతే ఒకరోజు ముందుండరం కూడా సమావేశాలు జరుపుకుందాం" అని కూడా ప్రకటనలో ఉన్నది.

నివేదిక అమలు వాయిదా

భూసంస్కరణలు: ప్రభుత్వ వైఖరి

కర్నూలు, నవంబరు 10: భూమి సంస్కరణలసంఘం చేసిన సిఫార్సులపై ఆంధ్రప్రభుత్వం తక్షణం ఏమీ చెయ్యబోవటంలేదని ఇప్పటి మూడవలక్షకారులు తెలుస్తున్నది. 1954 ఆగస్టులో 6 గురు పక్షాలతో ఆంధ్ర ప్రభుత్వం భూమిసంస్కరణల సంఘాన్ని నియమించారు

ఆ సంఘం తమ నివేదికను ఈ వారములో ప్రభుత్వానికి సమర్పించారు.

ఇప్పటికే రాష్ట్రంలో వ్యవసాయ సంస్కరణలేమైనా అమలు జరిపితే, విశాలాంధ్ర ఏర్పడేవరకు వాటి, కొత్తరాష్ట్రములో అన్నిప్రాంతాలలో ఒకేవిధమైన సంస్కరణలు అమలు జరగవానికి వీలుగా ముల్లీ అధ్యక్షుడు వాటిని సవరించవలసివస్తుందని అభిప్రాయపడుతున్నారు.

ఈ నెలలో జరిగే ఆంధ్రశాసనసభ సమావేశంలో భూమి సంస్కరణల సంఘం నివేదిక పరిశీలనకు రాకపోవచ్చు.

ఇజ్రేలీ సరిహద్దు సంఘర్షణలు

అరబ్ నాయకుల చర్చలు

కైరో, నవంబరు 9: తమకూ, ఇజ్రేలీకూ ముఖ్య సరిహద్దుల్లో తీవ్రం అవుతున్న సంఘటనలిని, ఉద్రేకస్థితిని సూచిస్తూ నేడు అరబ్ రాజ్యాల నాయకులు చర్చించారు. ఈ సందర్భంలో జరాబీ పరిస్థితాన్ని గురించి కూడా అరబియా బ్రిటిషుల మధ్య కేసు తున్న తగాదాను గూడా వీరు సమీక్షించారు. అరబ్ లీగు రాజకీయ సంఘం సమావేశం నిమిత్తం వచ్చిన వీరు తమలో తాము ఈ చర్చలు జరుపుకున్నారు.

జెనీవాలో వైదేశిక మంత్రుల చర్చలు

ఇది ఇట్లా వుండగా, అక్కడ జెనీవాలో బ్రిటిష్ విదేశాంగమంత్రి హెరాల్డ్ మాక్మిలన్, అమెరికా విదేశాంగమంత్రి జాన్ ఫాస్టర్ డుల్లెస్‌లు ఈ అరబ్ రాజ్యాల వ్యవహారాలను గూడా మంతనాలు జరుపుతున్నారు. మాక్మిలన్ బ్రిటిష్‌నుంచి వచ్చిన అనంతరం ఇదే విధి మెసపటేమియా సమస్య, లండన్‌లో ఆయన ప్రధానమంత్రి ఈడెన్‌తోను, ఇతర మంత్రులతోను జరిపి వచ్చిన సమావేశాలలో దృష్ట్యా ఈ మంతనాలు పూర్తిగా భావించబడుతున్నాయి. వీరి సమావేశాలు నడుస్తూ వుండగా, ఫ్రాంచి విదేశాంగ మంత్రి గూడా వచ్చి వీటిలో పాల్గొన్నారు. ఇది మాక్మిలన్ విడిదిలో జరిగాయి.

వీరి సమావేశాలు ఇట్లా జరుగుతూ వుండగా, ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెన్‌గూరియన్ తమవైపు ఒక కొత్త పరిష్కార మార్గాన్ని సూచించారు. సమితి పర్యవేక్షక సంఘం అధ్యక్షునిద్వారా దీన్ని అందజేస్తూ, తమవైపు గనక మా పరిష్కారాలు పాటిస్తే, తమ సమస్యలు పరిష్కరించడానికి కూడా సిద్ధమని తమ అభిప్రాయపడుతున్నారు.

కోయంబత్తూరులో కాగితం మిల్లు

కోయంబత్తూరు, నవంబరు 9: తమ జిల్లాలో మెట్టుపాలెయంవద్ద ఒక కాగితపు ఫ్యాక్టరీని స్థాపించాలని మద్రాసు ప్రభుత్వం పథకం వేస్తున్నట్లు తెలియించి మద్రాసు, ప్రాయోజనాలకు పనికిరాని రకాలు కాగితం రోజుకు 50 టన్నుల మేరకు కాగితం తయారు అవుతుంది. నీలగిరి ప్రాంతంలో యీ పరిశ్రమ కనపరమైన వెనుకకు మొదలుకు పరంపరా అంతా పుష్కలంగా లభ్యమవుతుంది. విద్యుచ్ఛక్తి, నీటిసరఫరాలకు లోటులేదు. ఈ పథకానికి అవసరమైన పెట్టుబడి ధనం రు. 8 కోట్ల 18 లక్షలు. పొలీజా అయ్యే రు. 88 లక్షలు. ప్రభుత్వమే దీనిని నిర్వహిస్తుంది. రాష్ట్రంలో ఇంత వరకు కాగితపు మిల్లు ఎక్కడా లేదు. ప్రభుత్వానికి పనికి కూడా రు మేలు టన్నుల కాగితం కావలసివస్తున్నది.

జర్మనీలో విదేశీ సేనలను సగానికి తగ్గించివేయాలి

జెనీవా చర్చలలో రష్యా ప్రతిపాదన

జెనీవా, నవంబరు 9 జర్మనీలో వున్న విదేశీ సేనల సంఖ్యను సగానికి సగం తగ్గించడమేగాక, తూర్పు పశ్చిమ జర్మనీల ఆయుధాబలాల సంఖ్యనుగూడా తగ్గించాలని నేడు రష్యా అగ్రరాజ్య విదేశాంగ మంత్రుల సమావేశంలో సూచించింది.

ఇట్లా ఉపసంహరించిన సైన్యాలను, ఆయా రాజ్యాలు అట్లాంటిక్ తీరక, సైన్యంలోంచి ఇళ్లకు పంపించి వెయ్యాలనిగూడా రష్యా ఈ సందర్భంలో విశదం చేసింది. అందుకు ఉదాహరణగా కాకు ఆస్ట్రేలియా నుంచి ఉపసంహరించిన సైన్యాలను ఏమిచేసింది చూపించింది. వాటిని ఉపసంహరించి, ఆ సైనికులను రష్యా ఇళ్లకు పంపించి వేసింది.

దీనితోపాటు తూర్పు పశ్చిమ బెర్లిన్ నుంచి కూడా ఇదే విధంగా అధికారిక సమావేశంలో చేపట్టిన తీర్మానం ప్రకారం అఖిల బెర్లిన్ ప్రదేశం పురస్కరించుకుని మరి ఇంకో ప్రతిపాదనను గూడా నేడు ఈ సభలందు వుంచింది. ఈ ప్రతిపాదనలకు అర్థం ఇది. అటు పశ్చిమరాజ్యాల ఉత్తర అట్లాంటిక్ సంకీర్ణమున్నా, పశ్చిమ బెర్లిన్ రాజ్యాల సంఘమున్నా, ఇటు వార్సాసంకీర్ణం వారున్నా, ఒకరిమీద ఒకరు బలప్రయోగం చేసుకోరాదు. ఇంతమాత్రంతో, దురాక్రమణ జరిగినప్పుడు సమిష్టి రక్షణ పద్ధతిని అనుసరించి, ఆ దురాక్రమణను ఎదిరించడ కావన్న విశ్వాసం ఏమీ ఇందులోలేదు. ఇక తమ రాజ్యాలమధ్య విదేశాన్ని తిగాదా వచ్చినా, తలపెట్టు వచ్చినా వాటినిగూర్చి ఒకరితో ఒకరు సంప్రదించుకొని పొసుగూర్చవ పద్ధతిలో సేనుకోవాలని ప్రయత్నించారు. ఈ రకంగా పరిదుర్వుకున్న సంధి కొంత కాలం అమలులో వుండింది. క్రమంగా అఖిల బెర్లిన్ రక్షణకుంటిలం రూపు పొందుతుంది.

అయితే పశ్చిమ రాజ్యాలవారు చేసుగూడా జర్మనీలో "స్వతంత్ర" ఎన్నికల మాట ఏమిటి అనే మూల టాక్‌తో వారాలు చేసినట్లు తెలుస్తున్నది. ఇకముందుగూడా ఈ విధంగానే ఈ సభలో మాట్లాడానికి తమ పశ్చిమ రాజ్యాలవారు నిశ్చయించుకున్నట్లు తెలుస్తున్నది. ఇట్టి నిర్ణయానికి వీరు రావడానికి ముందు ఇక్కడ జరిగిన పశ్చిమరాజ్యాల సంప్రదింపులలో పశ్చిమ జర్మనీ విదేశాంగా మంత్రి హాల్. హాన్. రిక్‌ఫాన్ బ్రెంటానో మాట్లాడారు.

ఇండోనీషియా అభివృద్ధి పథకాలు

డా॥ హట్టా వివరణ

బెంగుళూరు, నవంబరు 9: ఇండోనీషియాను భారతదేశం చేయవలసిన అర్థిక, సాంకేతిక సహాయం గురించి సాధారణ చర్చలు జరపడమైనదని డాక్టర్ మహమ్మద్ హట్టా నేడు ఇక్కడనుంచి తూగా బెల్లిపోయేముందు చెప్పారు. అలూమినియం, ఎరువులు, ఉక్కు, విద్యుచ్ఛక్తి, ఉత్పత్తి పథకాలను తిమ ప్రభుత్వం రూపొందించిందని, దీని కంతకు తగిన ధనం కావాల్సి వున్నదనీ అన్నారు "మొదట యీ డబ్బును అమెరికానుంచి, కానీ లేక సోవియట్ యూనియన్‌నుంచి సేకరిద్దామని తలిచాం. కాని ఇటీవల యీ పెట్టుబడి ధనాన్ని అంతర్జాతీయ ద్రవ్యనిధినుంచి తీసుకోవాలని నిశ్చయించాం" అని తెలియజేశారు. అంతకుముందు హిందూస్థాన్ వినూత్న కర్మాగార కార్మికుల సమావేశంలో శ్రీ హట్టా ప్రసంగిస్తూ, దేశ పునర్నిర్మాణానికి జరుగుతున్న బహుముఖమైన అభివృద్ధి కార్యక్రమాలపట్ల హర్షం ప్రకటించారు. దేశాభివృద్ధికై కార్మికులు త్యాగం చేయాల్సి వున్నదని, ఆసియా దేశాలలో గొప్ప వాటిల్లో ఒకటిగా భారతదేశం పేరు తెచ్చుకోగలదని ఆశాభావం వెలిబుచ్చారు. భారతీయ శాస్త్రవిజ్ఞాన సంస్థ, హిందూస్థాన్ యంత్రపరికరాల ఫ్యాక్టరీ, బిలాయ్ పరిశ్రమ సంస్థలను శ్రీ హట్టా సందర్శించారు.

జాతీయ పథకాలు

అగ్రనాయకులు చెప్పనవసరం లేకే ఒప్పందానికి రావడం మంచిదని సలహా

కర్నూలు, నవంబరు 9: "ఇప్పుడీ విశాలాంధ్ర యేర్పాటు చేయడం కాంక్షనీయమని అఖిలభారత కాంగ్రెస్ కార్యవర్గం నిర్ణయించినట్లు ఢిల్లీనుంచి వార్త రావడం చాలా సంతోషంగా ఉన్నది. అగ్రనాయకుల సంఘం పనే నిర్ణయించుకొనే పని లేకుండా, ఆంధ్ర, తెలంగాణా నాయకులు, వెంటనే ఒప్పందానికి రాగలిగితే, మరీ సంతోషంగా ఉంటుంది" అని ముఖ్యమంత్రి గోపాలరెడ్డిగారు కాంగ్రెసు కార్యవర్గ నిర్ణయాలపై తమ అభిప్రాయం చెప్పారు.

కాశ్మీర్ సమస్యపై కెనడా వైఖరి

పియర్సన్ సూచన

కరాచీ, నవంబరు 9: కాశ్మీరు సమస్యను తిరిగిభిద్రతామండలికి గాని, కాదు స్వేచ్ఛల్లరాజ్యాలకు గాని, పాకిస్థాన్ నిచేదించే సందర్భంలో, పాకిస్థాన్ పట్టకేడా "కశ్మీరీల న్యాయ" పై ఖరీని అవలంబించకలదని కెనడా విదేశాంగ మంత్రి పియర్సన్ నేడు పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ అన్నారు. దీని అర్థం వివరించమనడంగా విలేఖరులు ప్రశ్నలవర్షం కురిపించిన మీదట, శ్రీ పియర్సన్ ఇందులో ఏ తప్పొప్పులూ లేవనీ లేదు. ఉభయులు తూర్పు నొక్కి తమ తమ పై వాదనలే మీకు కొత్తదే. ఇద్దరూ కలిసిమెలిసి వుండాలనే మేము కోరేది. ఘర్షణనిస్తూ సమస్యను పాకిస్థాన్ ఉద్రిక్తతను గురించి ప్రస్తావిస్తూ, పాకిస్థాను పరిస్థితను భంగపరిచే ప్రయత్నాలను తాము ఎంతమాత్రం సమర్థించడం లేదన్నారు. పైగా కనుమను నేను సందర్శించాను. అక్కడ నేనూ కూడాదికి కన్పించలేదు."

శ్రీ రామకృష్ణదాల్మియా జామీను తగ్గింపు

న్యూఢిల్లీ, నవంబరు 9: సేక్ రామకృష్ణదాల్మియా బదేసీ లక్షలరూపాయల రెండు జామీనుపత్రాలయిస్తే చాలని పంజాబ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఫాల్ మా నేడు ఉత్తర్వు చేశారు. శ్రీ దాల్మియా పెట్టుకున్న దరఖాస్తుపై ఈ నిర్ణయం జరిగింది.

శ్రీ దాల్మియా సెప్టెంబరు 25 న అరెస్టయినారు. భారతీ భీమాసంస్థ కాజాకు రు. 3 కోట్ల 22 లక్షలు దుర్వినియోగం చేశారని తీయబడి నేరారోపణ జరిగింది. అరెస్టయినప్పటినుంచీ ఒక్కొక్కటే రు. 36 లక్షలతో రెండు జామీనుపత్రాలు, వ్యక్తిగతంగా రు. 1 కోటి 50 లక్షలకు మరొక జామీనుపత్రాలు ఇచ్చినదీవు, జిల్లా మేజిస్ట్రేటు విడిచి విడుదలచేశారు. జిల్లా మేజిస్ట్రేటు ఉత్తర్వుపై శ్రీ దాల్మియా రివిజన్ దరఖాస్తును హైకోర్టులో వాదులుచేసిన మీదట పై తీర్పు ఇవ్వడం జరిగింది.

మోటారు బండ్ల చట్టసవరణ

తిరువనంతపురం, నవంబర్ 9: మోటారుబండ్లకు సంబంధించిన కేంద్ర చట్టమును, భారతప్రభుత్వం సవరించవలసి వుంది. ఇక రాష్ట్రంలోని మోటారు బండ్లు మిగతా రాష్ట్రాలకు ఇక్కడి నుంచి అనుమతిపత్రాలు యివ్వడానికి వీలుగా యీ చట్టం సవరించాలని ఉద్దేశ్యం.

భారతప్రభుత్వ రవాణాశాఖ ఉన్నత కార్యదర్శి శ్రీ డి. శ్రీ. నూరి యీ విషయం యిలాగే ఇక్కడ తెలిపారు.

శ్రీ రామకృష్ణదాల్మియా జామీను తగ్గింపు

న్యూఢిల్లీ, నవంబరు 9: సేక్ రామకృష్ణదాల్మియా బదేసీ లక్షలరూపాయల రెండు జామీనుపత్రాలయిస్తే చాలని పంజాబ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ ఫాల్ మా నేడు ఉత్తర్వు చేశారు. శ్రీ దాల్మియా పెట్టుకున్న దరఖాస్తుపై ఈ నిర్ణయం జరిగింది.

శ్రీ దాల్మియా సెప్టెంబరు 25 న అరెస్టయినారు. భారతీ భీమాసంస్థ కాజాకు రు. 3 కోట్ల 22 లక్షలు దుర్వినియోగం చేశారని తీయబడి నేరారోపణ జరిగింది. అరెస్టయినప్పటినుంచీ ఒక్కొక్కటే రు. 36 లక్షలతో రెండు జామీనుపత్రాలు, వ్యక్తిగతంగా రు. 1 కోటి 50 లక్షలకు మరొక జామీనుపత్రాలు ఇచ్చినదీవు, జిల్లా మేజిస్ట్రేటు విడిచి విడుదలచేశారు. జిల్లా మేజిస్ట్రేటు ఉత్తర్వుపై శ్రీ

ఉత్తమమైన దీపావళి బహుమతి

అప్పులు. రు. 1,500/-ల వరకు స్వంత పూచీమీద యివ్వబడును. ఇంగ్లీషులో మీ ఉత్తరాలు వ్రాయండి.
Bharat Finance Agency,
Shakti Nagar, Delhi-6

తెలుగు జిల్లాలకు, నైజాముకు ఏజంట్లు
శ్రీ సీతారాం జనరల్ స్టోర్సు,
రెజిమెంటు, సికింద్రాబాదు

రాష్ట్ర వార్తలు

తిరుపతి

శ్రీ వెంకటేశ్వర కళాశాలలో సంస్కృత విశ్వవిద్యాధ్యక్షుడు శ్రీ టి. గోపాలస్వామి అధ్యక్షతన జరిగిన సభలో సంస్కృత విశ్వవిద్యాలయ వ్యవస్థాపక కార్యదర్శి శ్రీ ఎస్. బి. వర్మికర్ 'భారత వైభవ్య' అనే రంగంపై సంస్కృతంలో ప్రసంగించారు. సంస్కృతం నేర్చుకోవడం భారతీయుల విధి అన్నారు. వి. జగన్నాథంగారు కృతజ్ఞతాభివందనాలు చెప్పారు.

శ్రీకాకుళం

స్థానిక హిందీ ప్రేమీమండలియాధ్వర్యాన జిల్లా కాంగ్రెసు కార్యాలయంలో హిందీ తరగతులకు ఆంధ్ర రాష్ట్ర హిందీ ప్రచారసభ సంచాలకుడు (అర్గనైజరు) చిట్టూరి లక్ష్మీనారాయణ శర్మగారు ప్రారంభోత్సవం చేశారు. ప్రాథమిక, ప్రవేశిక తరగతరగతులు నిర్వహించారు.

తాడేపల్లిగూడెం

సబ్ యిన్స్పెక్టరు, సద్యనిషేధశాఖ సిబ్బంది కలిసి ఈ నెల 5 వ తేదీ తెల్లవారు ఝామున ప్రత్తిపాడు మండలి శాఖపల్లిగూడెం వస్తున్న ఒంటెద్దు బండిని, రిక్షాలను పెయిన్కిల్లర్లు మీద అతి పోజాచేసి 125 సీసా కాపుపారా పట్టుకొన్నారు. 9 మందినిఅరెస్టుచేశారు.

కడప

కడప, నవంబరు 6 వ మహాకవి వారోత్సవాలను కలెక్టరు శ్రీ పాండు మూర్తి విజ్ఞ ప్రారంభించారు. శ్రీ వి. లక్ష్మణరావు సహకార పతాక ఆవిష్కరణ జరిపారు. శ్రీ పాండు మూర్తి ప్రారంభిస్తూ అంతర్జాతీయ సహకారోద్యమంలో యిప్పటికి 11 కోట్ల 80 లక్షల మంది సభ్యులున్నారని తెలిపారు.

శ్రీ వి. వెంకట సుబ్బయ్య, శ్రీ ఎ. ఆదివారాయణ సహకారోద్యమ గేయాలు గానం చేశారు. శ్రీమతి లీలావతి పాంబమూర్తి ప్రదర్శన ప్రారంభించారు. శ్రీ యస్. సుబ్రహ్మణ్యం సందేశాలు చదివారు.

కొత్తగూడెం

బొగ్గుగనుల సహకార సంఘం సహకారదినోత్సవాన్ని జరిపింది. శ్రీ యల్. ఆర్. శర్మ పతాకం ఆవిష్కరించారు. శ్రీ యం. రాజారావు సందేశాలు చదివారు శ్రీ శర్మ ప్రసంగించారు.

14 వేల మంది కాందిశీకులు

గత మాసం తూర్పు బెంగాలు నుంచి రాక

కలకత్తా, నవంబరు 9 అక్టోబరులో సుమారు 14 వేల మంది శరణార్థులు తూర్పు బెంగాల్ నుంచి పశ్చిమ బెంగాల్‌కు వచ్చివేశారని, ఇది పెనుగడి నెల కంటే 4 వేలు ఎక్కువని అధికారవర్గాల ద్వారా తెలిసింది. ఇక అస్సాం త్రిపుర, మణిపూర్‌లకు వచ్చిన వారి సంఖ్య తెలియదు.

ప్రత్యేక తెలంగాణా సమితి కార్యకర్తలు

వరంగల్లు, నవంబరు 7: ప్రత్యేక తెలంగాణా సమితి కార్యకర్తల సమావేశం దుర్గేశ్వరాలయంలో నిన్న జరిగింది. పురపాలక సంఘం ఉపాధ్యక్షుడు చెరుకు కొండయ్యగారు అధ్యక్షత వహించారు. దాదాపు 200 మంది కార్యకర్తలు వచ్చారు. తమ లక్ష్యసాధనకు అనుసరించదగిన కార్యక్రమం చర్చించారు. తెలంగాణా ఉద్యమానికి ఇతోధికంగా సమకూర్చడానికి 12 సభ్యుల సమితిలో సభ్యులుగా చేర్చుకున్నారు.

వరంగల్ నియోజకవర్గంనుంచి ఎన్నికైనారు కనుక వరంగల్లు ప్రజల అభిప్రాయాలకు అనుకూలంగా వ్యవహరించవలసిందిగా ఎస్. రాజలింగంగారిని కోరుతూ ఒక తీర్మానం చేశారు ప్రత్యేక తెలంగాణాను ఏర్పాటుచేయవలసిందిగా కోరుతూ చేసిన తీర్మానం ప్రతులను శ్రీ నెహ్రూ, పండిత పంత్ ధేబర్ గారలకు పంపించారు.

విద్యార్థులకృషి

వరంగల్లు కళాశాల విద్యార్థిసంఘం కార్యదర్శి సమావేశకర్తగా నగరంలోని అన్ని ఉన్నతపాఠశాలలనుంచి ఇద్దరిద్దరు విద్యార్థులు సభ్యులుగా కొత్తవ రణాసంఘం ఏర్పాటైంది తెలంగాణాలోని విద్యార్థులలో ప్రత్యేక తెలంగాణాకు సుముఖంగా ఉన్నవారి అభిప్రాయాలను తెలుసుకోవడం సేకరిస్తుందని విద్యార్థిసంఘం అధ్యక్షుడు వెంకటరామరెడ్డిగారు ప్రకటించారు.

వాస్తవికతను గుర్తించాలి

అవకాశవాదులకు లోనుకాకుండా ఫజలాలీసంఘం నివేదికలో వివరించిన వాస్తవికతను విశాలాంధ్ర వాదులు గుర్తించాలనీ, ఉభయరాష్ట్రాలలో విభిన్నంగా ఉన్న సద్యనిషేధం, భూసంస్కరణల వంటి కీలకమైన దృష్ట్యా కూడా విశాలాంధ్ర వెంటనే ఏర్పాటు చేయడం మంచిదని కొదవని వివరిస్తూ తెలంగాణా ప్రజాపరిషత్తు కార్యదర్శి ఎమ్. వీరాస్వామి గారొక ప్రకటన చేశారు.

సమూలమైన అభివృద్ధిని సాధించే వరకూ ఒకభాగ మాట్లాడేవారు రెండు రాష్ట్రాలుగా ఉన్నంతమాత్రాన తెలుగు సంస్కృతి దెబ్బతినదనీ, తెలంగాణ ప్రజల అభిప్రాయాలను మన్నించి ఫజలాలీసంఘం నివేదికలను అమలు జరపడం మంచిదనీకూడా ఆ ప్రకటనలో ఉన్నది.

అనవసరమైన తికమకలు

"ప్రత్యేక తెలంగాణ మేర్పడితా, శేష విశాలాంధ్ర ఏర్పడితా సత్వరం విశాలాంధ్రను ఏర్పాటుచేయడ మవసరమని ప్రకటిస్తున్న హైద్రాబాద్, ఆంధ్ర రాష్ట్రాలలోని వాయకులకు కలిగే ప్రయోజనా లేమీలేవు. కాని ఈ ప్రకటనవల్ల తెలంగాణా ప్రజలు తికమకలు పడుతున్నారు" అని హైద్రాబాద్ ప్రదేశ్ కాంగ్రెసు సభ్యుడు శ్రీ బేతి శేషరెడ్డి ఒక ప్రకటన చేశారు.

విశాలాంధ్ర సమస్యపై తుదినిర్ణయం తెలంగాణా ప్రజలదే. తెలంగాణా ప్రజలు ప్రశాంతంగా ఆలోచించి నిర్ణయానికివచ్చే అవకాశం ఇవ్వవలసిన బాధ్యత ఆంధ్రవాయకుల పైనే ఎక్కువగా ఉన్నదనికూడా ఆ ప్రకటనలో ఉన్నది.

బిర్లాలకు మరి కొన్ని కంపెనీలు

హైద్రాబాద్, నవంబరు 8. అల్విన్ సిటల్ వర్క్స్, ఆస్బెస్టాస్ సిమెంట్ ప్రొడక్ట్స్, కెమికల్ అండ్ ఫార్మా సెజర్స్ అనే మూడు సంస్థలు బిర్లా బ్రదర్స్ కంపెనీకి ఒప్పగించడానికి అనుమతించాలని రాష్ట్రప్రభుత్వం ఇవాళ నిర్ణయించారు. ఇవి,రూ 3 కోట్లు చేస్తాయి.

అల్విన్ మెటల్ వర్క్సుకు నిజాం రు. 56 లక్షలు, స్టేట్ బ్యాంకు 26 లక్షలు అప్పుగా ఇచ్చాయి. ఈ ఫ్యాక్టరీ సర్వ సమగ్రమైనది. ఇందులో రిక్షాలు, రైలు పెట్టెలు కూడా తయారుచేయడానికి పనులు పాయాలు ఉన్నాయి.

బురా విరాత గాదా అరేబియా విజ్ఞప్తి

కైరో, నవంబరు 9: బురా విరా ఎడారి మధ్యన తగాదాను అరేబియా ప్రజా సంఘానికి నివేదించిందని అరేబియా ప్రతినిధి షేక్ యూసఫ్ యాసిన్ నేడు అరబ్ లీగ్ రాజకీయ సంఘ సమావేశంలో తెలియజేశాడు. అరబ్ రాజ్యాలన్నీ ఈ విషయమై కలసికట్టుగా వుండాలని కోరాడు. బ్రిటిష్ దర్యాప్తారా, శాంతియుతంగా పరిష్కారానికి [illegible]

ఆంధ్రాభ్యున్నతికి ముస్లింల కృషి

మంత్రి సలహా

కంభం, నవంబరు 4: "ఈ జిల్లా నాది. జిల్లాభ్యున్నతికి నేను కాయకష్టాలు కృషి చెయ్యాలనే భావం ముస్లింలు అలవరచుకోవాలి. అల్పసంఖ్యాకులు అల్పసంఖ్యాకులను తమతో సరిసమానులుగా పరిగణించి వ్యవహరించకపోతే దేశాభ్యున్నతికి కొదవ చేసినవారవుతారు," అని సహకారశాఖమంత్రి పంజేవయ్యగారు ఇక్కడ జరిగిన ముస్లింలసభలో విజ్ఞప్తి చేశారు.

మిలాద్-ఉన్-నబీ పండగ సందర్భంలో ఈ పట్టణంలోని జామ్మసీదువద్ద జరిగిన ఈ సభలో శ్రీయుతులు వెండెకంటి వెంకటసుబ్బయ్య, పిడతల రంగారెడ్డి, సుద్దూరి సుబ్బారెడ్డిగారలు ప్రసంగించారు.

కిందటి సంవత్సరం ఈ పట్టణంలో జరిగిన హిందూ ముస్లిం కొట్లాటల విషయం వాయకులు ప్రస్తావించి అటువంటి వాటి వల్ల పట్టణ అభివృద్ధికి ప్రమాదమని హెచ్చరించారు.

మిలాద్-ఉన్-నబీ పండగ ఆశయాలను వివరిస్తూ శ్రీయుతులు ముస్లీ అబ్దుల్ రహీంసాహెబ్, ఖాజీ అబ్దుల్ రహీం సాహెబ్, డాక్టరు ఎమ్. గఫార్ సాహెబ్ గారలు మాట్లాడారు. హిందూ ముస్లిములు సమైక్యమై ప్రభుత్వంతో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీయుతులు అబ్దుల్ రహీం, కరీం ఖాన్ గారలు వాయకులకు స్వాగతం చెప్పారు.

డాక్టరు గఫూర్, అబ్దుల్ సాహెబ్ గారలు విందులు చేశారు.

తిలక్‌వర్ధంతి

జరపాలని కాంగ్రెసు నిర్ణయం

బొంబాయి, నవంబరు 8: లోకమాన్య బాలగంగాధరతిలక్ శతవర్ధంత్యుత్సవాలను 1956 జూలైలో జరపాలని అఖిలభారత కాంగ్రెసు నిర్ణయించాడు ఈ సందర్భంలో తిలక్ జీవితచరిత్రను ఒక గ్రంథంగా ప్రచురింప నిశ్చయించారు.

ఈ ఉత్తమ పద్ధతిలో వ్రాసిన గ్రంథాన్ని ఏరి, ప్రచురించడానికి శ్రీయుతులు డా॥ రాధాకృష్ణన్ యు. జి. ఫోర్ ఆచార్య నరేంద్రదేవ్ లతో ఒక సంఘాన్ని నెలకొల్పారు. ప్రచురణకు తీసుకొనే రచనకు రు 10 వేల పారితోషికం ఇస్తారు.

రచన హిందీలో గాని ఆంగ్లంలో గాని ఉండవచ్చు రచయితలు, ప్రాత ప్రతులను 1955 డిసెంబరు 1వ తేదీలోగా అఖిలభారత కాంగ్రెసు కార్యాలయానికి (నెం. 7, జంతర్ మంతర్ రోడ్, న్యూఢిల్లీ) పంపాలి.

ఈ 25 న ఆంధ్ర శాసనసభ

కర్నూలు, నవంబరు 9: ఆంధ్ర శాసనసభా సమావేశం ఈనెల 25 వ తేదీన ప్రారంభమవుతుంది.

మొదటి రెండు రోజులు, ఫజలాలీ సంఘ నివేదికపై చర్చజరుగుతుంది.

ఆ తరువాత, కొత్తి పన్నుల ప్రతిపాదనలు శాసనసభలో ప్రవేశపెట్ట బడతాయి. జిల్లాబోర్డుల స్పెషల్ ఆఫీసర్ల పదవీకాలం పొడిగించే బిల్లుకూడా చర్చకురావచ్చు.

అయ్యదేవర కాళేశ్వరరావుగారి వరకట్నాల నిషేధపు బిల్లుకూడా ఈ సమావేశంలోనే చర్చకువస్తుందని అనుకొంటున్నారు

జంతు ప్రదర్శనశాల శత వార్షికోత్సవాలు

మద్రాసు, నవం 9. జంతు ప్రదర్శనశాల శతవార్షికోత్సవాలు నవంబరు 14 వ తేదీతో అంతం కానున్నవని ఉత్సవాల స్పెషల్ ఆఫీసరు శ్రీ ఎస్. సత్యమూర్తి నేడిక్కడ తెలియజేశారు.

ఈ ఉత్సవాలకు అక్టోబరు 31 వ తేదీన గవర్నరు శ్రీ ప్రకాశగారు ప్రారంభోత్సవం జరిపారు. కడపటి రోజున ప్రత్యేక పిల్లల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సంగీతము, నేపథ్యగాన బోటీలు జరుగుతవి.

శెనివి సర్కసుకు చెందిన 4 సర్కసులు నేడు విద్యుల్లుచేసి చూపాయి.

పెద్దతాబేలు

మదరాసు జంతు ప్రదర్శనశాలకు కర వార్షికోత్సవములలిమిత్తం శాస్త్రీయంగా మైసూరునుంచి తెచ్చిన భూమి మీద నివసించే ప్రత్యేకమైన తాబేలు విస్తారంగా ప్రేక్షకులకు ఆకర్షిస్తోంది. దీని వయస్సు 150 ఏళ్లని తెలుస్తున్నది. 220 పౌండ్ల బరువు గల ఈ తాబేటిని మైసూరు ప్రభుత్వం కరవార్షికోత్సవాల కొరకే శాస్త్రీయంగా పంపింది. ఉత్సవాల అనంతరం దాన్ని స్వస్థానానికి చేరుస్తారు.

వ్యాధులస్థితి

మదరాసు, నవంబరు 9: ఆంధ్రరాష్ట్రంలో అక్టోబరు 22 వ తేదీతో అంతమైన వారంలో మొత్తంమీద 66 మంది కలరా తగిలింది. 30 మంది మరణించారు. మశూచి కి మందికి పోలి మశూచికి మరణించారు.

రంగారావుగారి విగ్రహ ప్రతిష్ఠా పనకు పశ్చిమ కృష్ణాలో ఇంతమటుకు రు 20 వేలకరకూ విరాళాలు సమకూరినట్లు తెలి[illegible]

కంభం చెరువు వద్ద వంతెన

ప్రజలు సగం ఖర్చు భరించాలి

శ్రీ సంజీవయ్య హితవు

కంభం, నవంబరు 8. కంభం చెరువు వద్ద వంతెన నిర్మాణానికి స్థానిక ప్రజలు రూ 10 వేలు విరాళంగా సమకూర్చితే, ప్రభుత్వం మరో రూ 10 వేలు ఇచ్చేవిషయమై కృషి చేస్తానని ఇక్కడ జరిగిన సభలో స్థానిక పరిపాలనా శాఖ మంత్రి శ్రీ పంజేవయ్యగారు అన్నారు.

కాబూకా కాంగ్రెసు యాజమాన్యాన జరిగిన ఈ సభకు కానపర్తి సర్పంచు పిడతల రంగారెడ్డిగారు అధ్యక్షత వహించారు జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వెండెకంటి వెంకటసుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి సుద్దూరి సుబ్బారెడ్డి, సహకార శాఖ మంత్రి శ్రీ పంజేవయ్య, కానపర్తి సర్పంచు పిడతల రంగారెడ్డి గారలకు కాబూకా, పట్టణ కాంగ్రెసు సంఘాలు విజ్ఞాపనపత్రాలు, సన్మాన పత్రాలు సమర్పించారు.

శ్రీ వెండెకంటి వెంకటసుబ్బయ్య కాంగ్రెసు ప్రభుత్వాలు అనులు జరిపిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించి అభ్యున్నతి కార్యక్రమాలకు కలవారు ధనసహాయమూ లేనివారు శ్రమదానమూ చెయ్యాలని విజ్ఞప్తిచేశారు.

పంజేవయ్యగారు మాట్లాడుతూ ప్రజల స్థితిగతుల అభివృద్ధికి పరిమత్యం అత్యవసరమన్నారు. కంభం ప్రాంతంలో హిందూ ముస్లిం తగాదాలుండడాన్ని విమర్శించివిశ్వమత్యిపమరవ భావాన్ని పెంపొందించుకోవాలని విజ్ఞప్తిచేశారు. రాష్ట్రప్రభుత్వ ఆదాయంలో తరుగుదలను వివరించి అభివృద్ధి కార్యాలంటే పన్నుల బాగా చెల్లించక తప్పదన్నారు.

కమ్యూనిస్టులవ్యతిరేకధోరణిని జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి సుద్దూరి సుబ్బారెడ్డిగారు విమర్శించారు.

ప్రజలు రూ 3 లక్షలు విరాళంగా వసూలుచేస్తే కళాశాల నెలకొల్పే విషయమై ప్రయత్నిస్తామని కానపర్తి సర్పంచు రంగారెడ్డిగారు అన్నారు. మట్టా వెంకటసుబ్బయ్యగారు వందనాలు సమర్పించారు.

కాబూకా కాంగ్రెసు అధ్యక్షుడు మెదాబత్తిన రంగయ్యగారు వాయకులకూ కాంగ్రెసు కార్యకర్తలకూ విందు చేశారు.

కంభం కాబూకా ప్రజలకు అత్యవసరమైన వసతులను శ్రీయుతులు గొల్లకుబ్బరత్నంశెట్టి, బొంతల సత్యనారాయణగుప్త, డా॥ఎమ్ గఫూర్ మొదలైనవారు మంత్రికి వివరించారు.

పశ్చిమగోదావరి సోషలిస్టుపార్టి

తణుకు, నవంబరు 7: పశ్చిమగోదావరిజిల్లా ప్రజాసోషలిస్టుపార్టీ సభ్యులలో కొంతమంది జిల్లా సోషలిస్టుపార్టీని ఏర్పాటుచేశారు. రాష్ట్ర సోషలిస్టుపార్టీ సమావేశకర్త యమ్. సుబ్బారెడ్డిగారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు పి. వి. జి. రాజు, సత్తా రాజారావుగారలు సభకు వచ్చారు.

ఆరుసంవత్సరాలవరకూ పాయి పాచెయ్యకుండా వెంటనే విశాలాంధ్రను ఏర్పాటు చేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం చేశారు. "తక్షణాంధ్రిల్లును" అన్నిరకాల తగాదాభూములకూ వర్తింపజెయ్యాలని తీర్మానించారు.

జిల్లాపార్టీ సమావేశకర్తగా శ్రీ పిసిరాకూరాలు, శ్రీయుతులు జాన పాగేశ్వరరావు, కె. పటరాజేశ్వరరావు, కె. గజపతిరావు, పి. వి. రత్నం పి. అప్పారావు, సుందరరామిరెడ్డి, కె. వెంకటరావు, జి. సూర్యయ్యగారలు కార్యవర్గసభ్యులుగానూ ఎన్నికైనారు.

ఢిల్లీలో శ్రీరంగా జన్మదినోత్సవం

న్యూఢిల్లీ, నవంబరు 7: గ్రామీణ ప్రజా సంఘాల సమాఖ్య, భారత విదేశీ వ్యవహారాల సంఘం, భారతీయ సహకార సంఘం, అఖిలభారత లఘు పరిశ్రమల సంఘం, గృహ పరిశ్రమల సమాఖ్య ఇవాళ శ్రీ ఎన్. జి. రంగా 56 వ జన్మదినోత్సవాన్ని జరిపారు.

ఉదయం పలువురు మిత్రులువచ్చి దండలు వేయబోగా, రంగాగారు నుండుగా గాంధీజీ పటానికి తాము పుష్పమాలవేశారు. అనంతరం మంత్రులిచ్చిన పూలదండలు స్వీకరించారు.

తరువాత లక్ష్మీనారాయణ్ నుండి రావికి బిల్లి కృష్ణమిశ్రగారికి పూలదండ వేశారు. పాయంత్రం మిత్రులతో కలిసి రాజమోటు పుట్టిన మహోత్సవానికి శ్రద్ధాంజలి ఘటించారు.

జన్మదిన సందర్భంలో పలువురు రంగాగారికి శుభాకాంక్షల తెలుపుతూ సందేశాలు పంపారు.

ఆంధ్ర ప్రజాసోషలిస్టుసభ

రాజమండ్రి, నవంబరు 9: ఆంధ్ర ప్రజాసోషలిస్టుపార్టీ మహాసభ, డిసెంబరు మాసం, శాలుగు రోజులలో, యిక్కడ జరుగుతుంది.

ఆచార్య జె. బి. కృపలాని, అశోక్ మెహతా, హెచ్. వి. కామత్ ప్రభృతులను మహాసభకు ఆహ్వానించి[illegible]

హరిజనోద్ధరణ కృషికి బహుమతి

రాజ్యాంగ విరుద్ధమని ప్రభుత్వ అభిప్రాయం

మదరాసు, నవంబరు 9 హరిజనోద్ధరణకై విశిష్టమైన కృషి చలిపిన వారికి ప్రత్యేకం బహుమతి యివ్వడం, రాజ్యాంగ చట్టం ఆరవ యిన విరుద్ధమని భారత ప్రభుత్వం భావిస్తున్నది.

భారత ప్రభుత్వ దేశీయ వ్యవహార మంత్రిత్వశాఖ నుండి, మదరాసులో పంపుచేసిన సంస్థ అశోక్ హైస్కూలు కార్యదర్శికి వచ్చిన జాబులో యిలా ఉన్నది.

"హరిజనోద్ధరణ కార్యకర్తలకు ప్రత్యేకంగా పతకం యివ్వడం అవసరమని, అలాటి విశిష్టతను పాటించి పతకమివ్వడం రాజ్యాంగ చట్టం ఆరవ యిన భిన్నంగా ఉంటుందని భారత ప్రభుత్వం భావిస్తున్నది"

ముద్రణలో పోటీలు

స్టేట్స్‌మన్ పత్రికకు మొదటి బహుమతి

న్యూఢిల్లీ, నవంబరు 8: ముద్రణలోనూ, అలంకరణ (డిజైనింగ్)లోనూ యీ మధ్య జరిపిన పోటీలలో, ఇంగ్లీషు దినపత్రికలలో స్టేట్సుమన్ పత్రికకు, దక్షిణాసియా పత్రికలలో 'నవభారత టైమ్సుకు' లభించినది.

ఇంగ్లీషులో మంచి ఆకర్షణీయంగా పుస్తకం ముద్రించినందుకు రిజర్వ్ బ్యాంకు బహుమతి కొంతమందికి లభించగా భాషలలో, మంచి పుస్తకం తయారుచేసినందుకు కలకత్తా విగ్నెట్ ప్రెస్ బహుమతిపొందింది. 10 ఏళ్లలోపు పిల్లలకోసం తయారుచేసిన పుస్తకాలలో మొదటి బహుమతులు రెండూ, కలకత్తాలోనిసరస్వతీ ప్రెస్‌కు లభించాయి.

చిత్రకళా పుస్తకాలలో, మొదటి బహుమతి లలితకళా అకాడెమీకి, మూడు కైస్‌లో బొంబాయి 'మార్' పత్రికకు పోస్టర్లు, ఆఫ్‌సెట్ కార్పొరేషన్లు తయారుచేయుటలో ఎయిర్ ఇండియా ఇంటర్నేషనల్‌కు బహుమతులు లభించాయి.

ఈ విధంగా మొత్తం 60 బహుమతులను, ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ నిన్న, జారీచారికి పంచిపెట్టారు. భారత ప్రభుత్వ సమాచార బ్రాడ్‌కాస్టింగ్ శాఖవారు యీ పోటీలు యేర్పాటు చేశారు. ఇలాంటి పోటీలు యేర్పాటు చేయడం యిదే ప్రథమం. బహుమతులు పంచిపెడుతూ, పుస్తకం మొదటిపేజి మొదలు కడాపేజివరకూ, ఉత్తమమైన పారస్వతం నింపిఉండాలని, గ్రంథపఠనం, విద్యావంతులకు, ఒక యోగ్యతగా పరిగణించాలని సలహా యిచ్చారు పుస్తకాలు అందంగా తయారుచేస్తే చదివేవారి సంఖ్య ఎక్కువతుందని పుస్తకాల 'రైటింగ్' విషయంలో, మనపటి ప్రావీణ్యతను పునరుద్ధరించాలని సలహాయిచ్చారు.

మొత్తం బహుమతులలో 'టైమ్సు ఆఫ్ ఇండియా' వర్గానికి ఎక్కువ (11) లభించాయి. సరస్వతీ ప్రెస్‌కు 8 బహుమతులు లభించాయి.

మొదటి బహుమతి "సర్వే జనా సుఖినోభవంతు" అని శ్లోకపాదం చెక్కబడినది.

బహుమతులు పొందిన తదితరులకు యోగ్యతాపత్రాలు యిచ్చారు.

జానపద సంగీత రీతులు

ఆకాశవాణి అధికారులశ్రద్ధ

న్యూఢిల్లీ, నవంబరు 9: జానపద సంగీత శాఖలను ప్రత్యేకంగా నెలకొల్పి, వివిధ ప్రాంతాలలో స్వతస్సిద్ధమైనజానపద సంగీతరీతులను పరిరక్షించాలని ఆలిండియా రేడియో ఉద్దేశిస్తున్నది. ముందు శాఖలను శాఖలను నెలకొల్పుతారు; (1) అస్సాం, దాని పరిసర ప్రాంతాలు, (2) మధ్యప్రదేశ్, బీహారు, ఒరిస్సాలలోని కొండజాతి ప్రాంతాలు, (3) పశ్చిమ, రాజస్థాన్, (4) కేరళ, కర్నాటక సమాచార, ప్రచారశాఖ సంగీత విభాగపు కేంద్ర సలహాసంఘ సమావేశంలో ఒక కార్యక్రమాన్ని నేడు ఆమోదించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ కేస్కర్ ప్రసంగిస్తూ, విభిన్న పర్యటకులు, కేంద్ర వివిధ ప్రాంతాలలో జానపద సంగీతాన్ని రికార్డుచేయడం జానపదకళల పునరుద్ధరణకు తోడ్పడగలదని అన్నారు.

ఆకాశవాణి సంగీత కార్యక్రమాల అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలను చర్చించారు. రేడియో కేంద్రాల పద్ధతులను శ్రోతలను ఆహ్వానించినమనే శాఖలు జరపడానికి ఏర్పాట్లుచేసే విషయమైనూ చర్చించారు.

నేపాలురాజు పర్యటన

న్యూఢిల్లీ, నవంబరు 9 నేపాలు రాజు, రాణి ఇవ్వాళ కేరాదూన్ వెళ్లారు. వీరికి రాష్ట్రపతి ప్రభవనమంత్రి ఉపాధ్యక్షుడు మొదలైన పెద్దలు పలువురు విడ్కోలిచ్చారు.

విశ్వ శాంతకోసం ప్రధానమంత్రి సుబ్బయ్యశాస్త్రి సూచనకంగా దంతపుచదరంగంబల్లు, పావులు, కాశ్మీరీ శివాలీలు మొదలైనవి బహుమతి చేశారు సుధ్యాన్నం ప్రధాని రాష్ట్రపతి విందవానికి వెళ్లి ఆ రాజదంపతులతో కాసేపు గడిపారు. పాయంత్రం వారి గౌరవార్థం విందు యేర్పాటు[illegible]

క్రీడారంగం

విజయవాడ క్రికెట్

విజయవాడ, నవం 7. రక్షణ శాఖ ఇచ్చిన విజయవాడ క్రికెట్ 'బి' టీములకు రహీం క్రికెట్టుజట్టుకు జరిగిన క్రికెట్ పోటీలో విజయ 'బి' టీము రహీం జట్టును 6 వికెట్ల తేడాతో ఓడించినది.

విజయ టీములోని మోహన్ కాలింగులోను, బ్యాటింగులోను అద్భుత ప్రజ్ఞను ప్రదర్శించెను. తత్ఫలితం 7 వికెట్లకు 20 పరుగులతో జట్టువరకెను బ్యాటింగులో 84 పరుగులు, అవుటు కాలేదు.

స్కోర్లు వివరములు:- రహీంజట్టు: 52 పరుగులు (మోహన్ 7 వికెట్లకు 20 పరుగులు.)

విజయ 'బి' టీము: 58 పరుగులకు జ వికెట్లు (మోహన్ 34 అవుటు కాలేదు.)

మదరాసు ధరలు

మదరాసు, నవంబరు 10:

బంగారు పండి చేటి మధ్యాహ్నం 1 గంటకు పవరము 1-8 ఎడ్డు బొమ్మ పేల్సుటాప్సులో పసిడి రు. 61-10-0

పెట్రోలు బంగారం తులం రు. 96-4-0

యూస బంగారు రు. 98-8-0

పిమరకండి తులం 100కి రెడి రు. 178-0-0

చిల్లర ధర రు. 1-12-6

వెండి

(581 పాళీ 1-8 ఎడ్డుతోస్తా గిడ్డంగులు మెడిసిన్ పేల్సుటాప్సుతో సహా)

రు. 101-102

వేయిపిచకమూకా ఎడ్సు పెల్లర్ విలో 8% 500పా.) రెడిచిల్లరధర

రు. 213-0-0

197 పెంకాయమూకా (87½ పౌనులు అంబుమూర్కు రు. 25-0-9

ఎం. ఎస్. బ్రాండి డబ్బా 25-4-9

రాజా రు. 24-12-9

పండదార

బ్రిటిష్ మూగరు (3 క్వాట్స్)

85-1-9-85-6-9

సైజాము (228 క్వాట్స్)

86-0-9

పామర్లకోట (3 క్వాట్)

85-4-9-85-6-9

న్యూయార్క్ దూది

డిసెంబర్ వాయిదా ధరలు

న్యూయార్క్, నవంబరు 9: న్యూయార్క్, కాటన్ మార్కెట్ ధరలు నేడీ విధంగా ఉన్నవి:

నేటి ప్రారంభ ధర	88 68
నేటి ముగింపు ధర	88.72

బొంబాయి మార్కెట్

బొంబాయి, నవంబరు 10.

పండి (100 కు.)	171-0-0
బంగారం (1 కు.)	95-12-0
పామరిన్	61-0-0
వెలుపలిన రెడి	22-12-0
అవిసె విత్తులు రెడి	26-6-0
అవిసె మూకె రెడి	15-12-0
ఆముదము రెడి	20-0-0
వేరు శనగమూకె రెడి	12-5-0
సెనగ విత్తులు	26-8-0

ఉప్పుధర పెరుగుదల

రాజమండ్రి, నవంబరు 9: ఇక్కడి ఉప్పుధర పెరిగిపోతున్నది. కేండు నెలల్రకం రు. 8/-లు-8-6-0 అమ్మిన 18 పంచదనులబస్తా యిప్పుడు రు. 7/-ల నుంచి రు. 7-12-0 దాకా ఉన్నది.

శేరు ఆణా రెండు ఆణాలమధ్య ఉన్న చిల్లరధర యిప్పుడు 0-2-6 ఆణాలు అయింది.

ఇక్కడికి కాకినాడనుంచి ఉప్పు వస్తుంది. కాకినాడ ప్రాంతంలో, కేండు నెలలనుంచి తెరపిలేకుండా వర్షాలు పడుతుండడం, ఎప్పటికప్పుడు ఉప్పుమళ్లు కొట్టుకొనిపోవడం ఉప్పు ధర పెరగడానికి కారణమని తెలుస్తున్నది.

ఆకాశవాణి

శనివారం నవంబరు 12

విజయవాడ

ఉ 6-50 స్వాగతము 6-55 ప్రసార వివరాలు 7 తెలుగు వా. 7-15 మదరాసు (బి) వరె 8 ఆంగ్ల వా. 8-15 ప్రసార సమాప్తి

మ 1 మదరాసు (బి) వరె 1-30(ఎ) వరె 1-40 హిందీ వా. 1-50 తెలుగు వా. 2 ప్రసార సమాప్తి 8 సంగీత సమ్మేళనం 8 ప్రసార సమాప్తి

సా 5-30 కేవరకొండ శ్రీలక్ష్మి 6 ఉద్యోగస్థులలోపరి శ్రోతల ఉత్తరాలకు జవాబులు 6-10 విశాఖపంగీతం 6-15 ప్రాంతీయ వా 6-25 స్థానిక (పశ్చిమ) జాతీయ కరణము 6-30 గ్రామస్థుల కార్యక్రమము 7 తెలుగు వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 సంగీత సమ్మేళనం 9 ఆంగ్ల వా. 9-15 ఆంధ్ర రాష్ట్రం లో అభివృద్ధి ప్రణాళికలు 9-30 సంగీత సమ్మేళనం 11 ప్రసారసమాప్తి.

మదరాసు (ఎ)

ఉ॥ 6-50 స్వాగతము 6-55 నేటి కార్యక్రమ వివరణ 7 వా ద్య సమ్మేళనం 7-15 తిరుమిళిమల వా. 7-30 కె. అరుణాచలం 8 వేణువు నిలయవిద్వాంసుడు 8-15 ప్రసారసమాప్తి-

మ॥ 1 మహిళా మండలి 1-30 గీత మంజరి 1-40 హిందీలో బాలికలు 1-50 గానమంజరి 2 తిరుమిళిమల వా. 2-10 మద్రాస్ వి. వరె 2-15 ప్రేమ కుమారి 2 45 గానమంజరి 3 తిరుమదరాసు వి. వరె 4 పిల్లల కార్యక్రమము 4-30 పాశ్చాత్యసంగీతము రి ప్రసార సమాప్తి 5-30 వి. వంజళం 6 సంగీత పాఠాలు 6-15 ప్రాంతీయ వా. 6-25 వేలూరు కృష్ణన్ 7-15 తిరుమిళిమల వా. 7-30 మద్రాసు వి. వరె 9 లలిత గీతం 9-30 హిందుస్థానీ సంగీతం 10 పాశ్చాత్యసంగ

సంస్కృతం

-విధిగా అభ్యసించాలి

శ్రీ మల్లాది సూర్యనారాయణ శాస్త్రి

స్వరాజ్యము లభించినదిమొదలు పర్వరాష్ట్రములందును సంస్కృతి భాషనుగూర్చి బహు విధముల ప్రసక్తి కలుగుచున్నది. సంఘర్షణయు మున కిది చక్కని సుధినూదుచ నగదా. ఆ సుధ్య కొందరు ప్రముఖుల సంస్కృతము రాజభాషగా (జాతీయభాషగా) నుండ వలసిన్న యభిప్రాయము జాతి స్కరించుచు వచ్చిరిగాని, అది కొద సాగని. కారణమేమనిన, తలంపులో, తరువాతి దానికి వ్యక్తిచెప్పి రవచ్చును. ఆ సౌలభ్యం తయా ఇదము చిత్రమే. ఏమనగా?

మహర్షులచే సంస్కరణ

ఏది నేటి దేశభాషలెల్ల తల్లియో, ఏది నేటి సంస్కృతము పెంపుటిరూపమో, తొల్లి యార్యుల వ్యవహారము నుండెడి యాశబ్దాలకి లోకము, భాష యనెడి పంజ్జలం జెడిని. అజా జాతి శబ్దాలకి యార్యజాతుల బాడుకలో నుండె వనుట కి పంజ్జ లే ప్రమాణము. లోకమునెడి యీ శబ్దాలను భిన్నత ఖండిమ కలగడల ప్రజల నోళ్ళలో పడి నలిగిపోయి క్రమముగా వికృతి రూపము దాల్చుచు వచ్చి, అయా దేశముల పేర కొనసేని, మాగధి మొదలగు పేళ్లను పొందినది. లోకము లేక తమ మొదటే భాష యట్లు మారిపోవుచుండుట కలిపెట్టి కాళిదాస, భోటాయన, భారద్వాజాది మహర్షులా శబ్దములకు నిలకడ కలిగించుట యావశ్యక మని భావించి సంస్కరించుచు వచ్చి రి. అట్లు సంస్కరింపబడుచు వచ్చిన యా శబ్దాలను సంస్కృత మున వరగినది. ఈ గాథయంతియు శ్రీమద్రామాయణ కర్త యగు వాల్మీకి మహర్షికి కొన్ని వందల యేండ్ల క్రిందటిది. ఆ కాలానికి జనభాషలో కాలమ వంతు మాత్రమే, ఉండెనో లేదో! అనాటి నేటి మన సంస్కృతము మొదటి రూపము దేశమున నిలవలేకపోయినది గదా! అట్టిరెండు నీ భరత ఖండమున మన్నవి యా ఆంగ్లోట్ల పైందవులకు సంస్కృతమును జాతీయభాషగా నిలుపుట కశ్యమనుకా? కాపున పట్టికలంపునకు వ్యక్తిచెప్పుట మంచికే వచ్చినదనవచ్చును.

నిర్బంధ బోధన

ఇప్పుడు పాఠశాలలయందు విద్యార్థు లందరును తమ మాతృభాషతో పటుగ ఘంగా సంస్కృతమును విధిగా నధ్య సింపవలెనన్న నియమ మేర్పఱుచు కొన్ని యితరప్రభుత్వములవలెనే మన యాంధ్రప్రభుత్వము కళిలిపిం చు చున్నది. ఈ యభిలాష మంత చక్కని ధ్యేయమే కాదు. సమ-చితము పనుము. కాని, అంగ్లప్రభుత్వ మేనాడో తమ కార్యాలయములనుగూర్చులను తరువాత చేసికొనుట కేర్పఱచిన యా విద్యా విధాన మిట్లే కొనసాగుచున్నదో నీ కోరికయు మెలనేఱదు. విధానము భూతేజా మాతృభాష చదివించి పట్లే విధిగా సంస్కృతమును చదివింప జేసినను ఈ కోరిక సఫలము కాపేరదు ఈ సందర్భమున జా నలువది సంవత్సరముల పాఠశాలానుభవమునుబట్టి రెండు మాటలు చెప్పుచున్నాను.

సాధారణముగా తెలుగు తీసికొన్న విద్యార్థులకంటె సైద్ధాంతికముగా సంస్కృతము తీసుకొన్న విద్యార్థు లెక్కువ తెలివి గలవారుగానే యుండెవారు. పూరిపలకి వీరును ప్రతిదిన మెంకగంట తమ పాఠములు చదువుచుండెవారు. కారిపలకి వీరును మెట్రిక్యులేషన్ దేశ కూర్చులపైనలు పరీక్షలో కృతార్థులగు చుండెడివారు. అయి తే, వాళ్లలోని మేధావులు కొందఱయినా చక్కని వ్యాసములు వ్రాయగలిగేవారు, పద్యములు రచియింపగలిగేవారు, కాని, పిల్లలో కొక్కడుకూడా, అందుకు సమర్థు డనిపించుకొన్నవాడే కనబడే వాడు కాడు; వాళ్లమాటలేల? ఎవరో ప్రత్యేక శ్రద్ధగలవాడు తప్ప, బి. ఏ పరీక్షలో కృతార్థుడయిన సంస్కృత విద్యార్థియనంటే సంస్కృతములో యమ. ఏ. పరీక్షయిచ్చిన విద్యార్థులు మాత్రము కళాశాలలలో మన ఇంటను ప్రత్యేక శ్రద్ధ వహించి సంస్కృత సాహిత్యము చక్కగా నలవడుకొని యుండిరిగాని, తక్కిన విద్యార్థుల సంస్కృత జ్ఞానము కాను మాత్రమే యనుట నిజము. అయితే, తదితర సంస్కృతకవులుగా, ప్రశ్నోత్తరము లాంగ్లములో జరుగుచుండు టచే వారి జ్ఞానము, వికసింపక యట్లు కాకుమాత్ర మైనదందురేమో కాని, ఇపు డా విధానము-తెలుగులోనో, అరవములోనో, మాతృ భాషలో జరిగినను ఫలముంటే యనును. అట్లుగాక ప్రశ్నోత్తరములు సంస్కృతములనే జరుగు పద్ధతి ప్రవేశ పెట్టవచ్చునుగాని, విద్యార్థు లందు కర్తృతి కార్జించుటకు పాఠశాలలలో తగిన పనుము మెట్లు వచ్చును? ఒక శాస్త్రగ్ధ పారం విద్యార్థి ప్రతి దినము పాఠశాలలో నేర్చుకొన వలసిన పనులు వేలు విషయములై దున్న వంగను ఇపుడీ సంస్కృతిముతో కాకుండు. ఇపు డితరులు మన సుఖిలపించి పట్లు సం స్కృతము నేర్చు కొనుటకు తగిన యవ కాశమున్నదనగలరా? ఇందలి విద్యార్థి మాట యటుండినిండు —

అభిలాష వుండాలి

అంతకుమున్ను కొన్ని దేశంబులు కావ్యపఠనమున గడపి, తరువాతకాలు నట్లు భాషాప్రవీణ, శేషసాహిత్యవిద్యా ప్రవీణ పొందలను పరీక్షలకు వినముం తయం వినియోగించుచు వచ్చిన సంస్కృతవిద్యార్థులు కొందరు తుదకు నూటికి నలుపదిమార్కులు మాత్రమే కాక పరీక్షలో కృతార్థత పొందలేకపోవుట ప్రత్యక్షమగుచుండె, ఉన్నతపాఠశాల కళాశాలలలో పెక్కువిధ యాంతరము లలో కలిసి సంస్కృతము చదువు విద్యార్థికంతమాత్ర మాభాషలో విజ్ఞానములకు సో యాయిం పవలసినదే ఇట్లనుట పాఠశాలలందు సంస్కృతము నిర్బంధింపబడ్డనుటకుగాదు. సంస్కృతము తప్పక సర్వవిద్యార్థి సామాన్యము గావలెనని కోరువారిలో నేనొకడను.

సంస్కృత విశ్వ పరిషత్తు

శ్రీ పి.వి.రామానుజస్వామి

పరిషత్తు సహాయ కార్యదర్శి

సంస్కృత విశ్వ పరిషత్తును 1951 మే నెలలో పోచమాపాఠశాలయందు లింగ ప్రతిష్ఠాపన మహోత్సవ సందర్భమున స్థాపించారు. భారతీయుల విజ్ఞానికి, విజ్ఞతకు మూలకందమైన సంస్కృత భాషాభ్యాసాన్ని ప్రోత్సహించడం ఈ పరిషత్తు ఆశయం. భారతదేశ ప్రాచీన ప్రాభవముంతా సంస్కృత భాషలోనే మూర్తిగొన్నది. అధునిక భాషల వికాసం పాలిటికి కల్ప తరువై సహాయ పడ్డది కూడా సంస్కృత భాషే. స్వాతంత్ర్య సమరపూర్వదశాంతరం దేశం పరిణమిస్తున్న సర్వతోముఖ అభివృద్ధికి సక్రమమైన ప్రాతిపదికను, సుస్థిరమైన పునాదులను వేసుకోవలసుంటే, సంస్కృత భాషా పరిజ్ఞానాన్ని కలిగి వుండడమేగాక, అందులో మూర్తిగొన్న విజ్ఞాన సంపదను అవగాహన చేసుకోవడం కూడా అవసర మవుతుంది. మన ప్రాచీన సంస్కృత సాహిత్యంలో కనుపించే విజ్ఞాన విశేషాలకూ, ఇతర భాషలలో కనుపించే వాటికి ఎక్కడా పోలికే లేదు. ప్రపంచం మొత్తంమీద చెలిసిన ప్రక్రియను పారస్యతవిభాగం మనకు గన్పించకుండా ఏవిషయంలోనూ ముందంజ వేయు లేదు," అని తమ అధ్యక్షోపన్యాసంలో ఆవాడు రాష్ట్రపతి ప్రబోధించారు. పరిషత్తు తృతీయ వార్షిక మహాసభలు 1954 లో జాగమూరులో జరిగినవి. ఆ సభలకుకూడా కాశెనకాలు శ్రద్ధతీసుకొని హాజరైన కారణం చేత, మహోత్సాహం పెల్లుబికింది. జాగమూరు సమావేశం జరిగేనాటికి, దేశంలో పలుచోట్ల సంస్కృత విశ్వ పరిషత్తుకు యాశాఖలు ఏర్పడి పని చేయ సాగినవి ఆ సభలు పూర్తి అయిన తర్వాత మరికొన్ని శాఖలుకూడా స్థాపితమైనవి ప్రస్తుతం మొత్తం 17 ప్రాంతీయశాఖలు, 80 శాంబ్రాల దేశం మొత్తంమీద పని చేస్తున్నవి. దేశం మొత్తం ఏకచ్ఛత్రాధిపత్యంక్రింద వున్న పరిపాలన యాంత్ర బహుకొద్ది అనిపించదా దోషదకమగుచున్నది.

పరిపాలనా వ్యవస్థ ఏకస్థానాధిపత్యంక్రింద వున్నా, దేశపాలయినా, భారతదేశం మిగతా ప్రపంచంవానికి ఒక విశిష్టసమైక్యభావాన్ని సర్వదా ప్రదర్శిస్తూవచ్చింది. సంస్కృతభాషవల్లనే ఇందుకు ముఖ్యమైన కారణం సంస్కృతభాష మూలస్తరమైన ఏకీకరణ సాధనంగా ఉపయోగపడిందన్న మాట. ఈ భాషవల్లనే ప్రజాబృందయంలో సమైక్యతాభావం జాటుకొని స్థిరపడిపోయింది. అందుచేత, స్వతంత్ర భారతదేశాన్ని సువంభుటిగం చేసుకోవలెనంటే, సంస్కృతభాషను పునరుద్ధరించుకోవడం అవసరం. గత శతాబ్దారంభినుంచీ దురదృష్టవశాత్తూ సంస్కృతభాషపట్ల నిర్లక్ష్యభావం ఎక్కువైపోయింది. విద్యావిధానంలో దానికి సముచితమైన స్థానాన్ని మనం ఇవ్వలేకపోయినాము. సంస్కృతి భాషా బాధులను చిన్న చూపు చూశాము. దేశీయ శాస్త్రాలను, భాషలను త్రోసిరాజని పాశ్చాత్య భాషలను, పాశ్చాత్య శాస్త్రాలను ప్రోత్సహించాము. తత్కారణంగా మనప్రాచీన భాషా సంస్కృతుల ప్రమాణం విపరీతంగా పడిపోయింది. తత్ఫలితంగా మన పడపడిశలోనూ, సైకిక జీవితం లోనూ కూడా ప్రమాణం క్షీణించి పోయింది.

ఇటీవల మన ప్రాచీన భాషను, సంస్కృతిని పునరుద్ధరించడానికి కొంత ప్రయత్నం జరిగింది. రాజకీయ స్వాతంత్ర్య స్థాపనతో దేశప్రజల జాతీయ దృక్పథంలో కూడా కొంత మార్పు వచ్చింది; ఇది శుభసూచకమే. ప్రాచీన జాగరితను, విజ్ఞానాన్ని పునరుద్ధరించి కొనడాలనే హృదయపూర్వకాభిలాష పలుపుపడిగలకొన్ని వర్గాలలోనైనా జాగృతిం చడంకుంచిన సంస్కృతభాషను అభ్యసించాలనే ఆసక్తి! ఇది దోహదంచేకూర్చింది భారతీయ విజ్ఞానమంటే సంస్కృతభాషా విశ్వాసమే అనే విషయాన్ని మరచిపోకూడదు

రాష్ట్రాల ఆసక్తి

సంస్కృతభాషోద్ధరణ అఖిల మన ఫలితంగానే దేశంలో పలుచోట్ల అనేక నూతనసంస్థలు వెలుస్తున్నవి. కొన్ని రాష్ట్రప్రభుత్వాలుసైతం ఈ ప్రాచీన భాషాసేవ్యాప్తిపనియందు తీవ్ర రంగా ఆలోచించడం జరుగుతున్నది

సంస్కృతభాషాభ్యాసాన్ని ప్రోత్సహించి, ఇందుకు గాను మన దేశంలోనూ, విదేశాలలోనూ కృషిచేస్తున్న వివిధవ్యక్తులను, సంస్థలను ఏకవ్యవస్థగా దూరాంతంటట్లు చేయడమే సంస్కృత విశ్వపరిషత్తు ప్రధానలక్ష్యం. నూతన జీవిత వ్యవస్థకు పునాదులను రచయిం చేస్తున్న ప్రస్తుత సమయంలో సంస్కృతి భాషోద్ధరణకు పూనుకున్న వివిధవ్యక్తులను, సంస్థలను సమీకరించవలసిన అవసరం వున్నదని చేకనెరప్పవలసిన పనిలేదు. ఈ కొత్త వ్యవస్థకు పేరే పునాదులు, పాతదిత్రత ప్రతిభోన్నతులతో ముడిపడి వుండాలి.

రాజేంద్రబాబు ప్రబోధం

సంస్కృతపరిషత్తు ద్వితీయవార్షిక మహాసభలు 1952 - లో వారణాశిలో రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగినవి. "ఏజాతీ తన పూర్వచారిత్రక పరిస్థితులను గమనించకుండా ఏవిషయంలోనూ ముందంజ వేయు లేదు," అని తమ అధ్యక్షోపన్యాసంలో ఆవాడు రాష్ట్రపతి ప్రబోధించారు. పరిషత్తు తృతీయ వార్షిక మహాసభలు 1954 లో జాగమూరులో జరిగినవి. ఆ సభలకుకూడా కాశెనకాలు శ్రద్ధతీసుకొని హాజరైన కారణం చేత, మహోత్సాహం పెల్లుబికింది. జాగమూరు సమావేశం జరిగేనాటికి, దేశంలో పలుచోట్ల సంస్కృత విశ్వ పరిషత్తుకు యాశాఖలు ఏర్పడి పని చేయ సాగినవి ఆ సభలు పూర్తి అయిన తర్వాత మరికొన్ని శాఖలుకూడా స్థాపితమైనవి ప్రస్తుతం మొత్తం 17 ప్రాంతీయశాఖలు, 80 శాంబ్రాల దేశం మొత్తంమీద పని చేస్తున్నవి. ఆహమ్‌లో మరిన్ని శాఖలున్నవి. అమెరికాలో మరికొన్ని శాఖలు స్థాపించారు.

కాలక్రమ వార్షికమహాసభ ఆంధ్రముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారి ఆహ్వానాన్ని పురస్కరించుకొని తిరుపతి క్షేత్రంలో జరుగుతున్నది. పరిషత్తు అధ్యక్షుడు డా॥ రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహిస్తున్నారు. భారత జాతీయ జీవితవిధానంలో సంస్కృత భాషకు ఇవ్వవలసిన సముచితస్థానం ఏమిటనే విషయాన్ని తిరుపతిసభలో మరొకసారి పరిశీలిస్తారు. సంస్కృతభాషాభ్యాప్తికి సంబంధించిన అనేక ఇతర సమస్యలనుకూడా దీని తోపాటుచర్చించాలనేమనూదనలున్నవి ప్రాథమిక, కాలేజీ, కళాశాల విద్యావిధానదశలలో సంస్కృతభాషకు ఏవిధమైనస్థానం వుండాలి, సంస్కృతభాషాభ్యాసానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఏవిధంగా సహాయపడాలి అనే విషయాలను తేల్చవలసి వుంటుంది.

సంస్కృతభాషాభివృద్ధికి, సంస్కృత విశ్వకళాపరిషత్తుస్థాపనకు, తత్సంబంధమైనఇతరసమస్యలకు ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ఏ విధంగా స్థానం కల్పించాలనే విషయాలను సైతం సదస్యులు తిరుపతి సభలలో పరిశీలిస్తారు.

గీర్వాణ వాణి

శ్రీ జటావల్లభుల పురుషోత్తము

సుధాస్రవన్తీ సురభాషితా యా
సూచ్చారణా సూక్తిసుధాధునీ సా।
సుకావ్యనందోహనిధి శ్చ వాణీ
సా సంస్కృతాఽఖ్యా సుకృతైకలభ్యా.

నిశ్శ్రేణికా మోక్షపదస్య సాక్షా
స్వర్గస్య సోపానతతి శ్చ రూఢా।
శృంగార వీరాది రసస్య గంగా
సైకాశ్రయో భిన్నరుచే ర్జనస్య.

సుఖాను సర్వాను యథైవ మాతు
ర్గుణా భవన్త్యేవ మమర్త్యవాణ్యాః।
సర్వాను భాషాను చ సన్తిలోకే
తతశ్చ తస్యాఃఖలు మాతృలోక్తా.

యథా పరాణాం పరిశుద్ధజన్మ
జ్ఞాయేత పిత్రోః పరిదర్శనేన।
తథైవ గీర్వాణ పదాభిజాత్య
మనన్యభాషాఽగతధాతుమూలమ్.

మాతాఽస్తి భాషానిచయస్య లోకే
మాతేవ రక్షత్యపి చాఽశ్రితాన్హి।
సా మాతృభాషా భువి సంస్కృతాఖ్యా
వాచ్యాః కథం మాతృపదేన చాఽన్యాః?

కీదృ క్షు శక్తి ర్వద సంస్కృతేఽహో!
వాణ్యాం హి తస్యాం కుశలాః పఠిత్వా।
శ్లోకా న్సురాణా న్మఘురా న్నవీనం
తన్వన్తి లజ్జాలు మనంస్కృతజ్ఞమ్.

జీవన్నపి ద్రష్టు మశక్త ఏవ
జీవత్త్వ మద్యాఽపి చ సంస్కృతస్య।
యశ్శంకతే గ్రంథతతిం చ పశ్యన్
విక్రీయమాణాం బహులక్షసంఖ్యామ్.

వివాహకాలే పితృదేవకార్యే
కవిత్వవేదాన్త ముఖాదిగోష్ఠ్యామ్।
దేహే యథా ప్రాణ ఇహాఽస్తి యావాక్
త్యక్త్వా కథం తాం వయ మావసామ?

భూతం సమస్తం మృతతుల్య మాహుః
పూతం సతీనాం మహతాం మునీనాం।
భూతం చరిత్రం పరిదర్శయన్తీ
జీవ ద్యథాఽద్యాఽపి కథం మృతాసా?

రమ్యం కవిత్వం భువి ధర్మదూరం
ధర్మ్యం కవిత్వం న హి రమ్యమేవ।
స్వర్ణం సుగంధి ద్విగుణం కవిత్వం
గీర్వాణవాణ్యా ఇతరత్ర కుత్ర?

సంస్కృతంలో మన సంస్కృతి

శ్రీ ఆర్. ఆర్. దివాకర్

బీహార్ గవర్నర్

తిరుపతిలో జరుగుతున్న విశ్వ సంస్కృతి పరిషత్ మహాసభ సందర్భాన్ని పురస్కరించుకొని సంస్కృత భాషా ఉద్యమాన్ని ప్రోత్సహించే నిమిత్తం ఆంధ్రప్రతిక ప్రత్యేక సంచికను ప్రచురిస్తున్నందుకు చాలా సంతోషిస్తున్నాను. భారతదేశంలో సంస్కృత భాష ఎంత ప్రధానమైనదో చెప్పి దాని గుణగణాలను ప్రశంసించవలసిన అగత్యం లేదనే భావిస్తున్నాను. సంస్కృతభాష ప్రాశస్త్యం, విశిష్టత అందరికీ బాగా తెలిసినవే. దాదాపు నాలుగువేల సంవత్సరాల పాటు సంస్కృతభాష భారత విజ్ఞాన వాహినిగా పని చేసింది. దేశభాషలలో దాదాపు అన్నిటికీ అది మాతృ మూర్తి వంటిది. నేటి మన సంస్కృతి పాలిటికి అది పెంపుడు తల్లివంటిది. అనేకమంది కవిపుంగవులకు, సుప్రసిద్ధ రచయితలకు అది ఉత్సాహశక్తులను సమకూర్చి జ్ఞానజ్యోతివలె పనిచేసింది. దేశమైక్యతకు పాదించడంలో అత్యద్భుత సాధనంగా ఉపయోగపడింది వేదాంతియోగశాస్త్రాలను, వైద్యశాస్త్రమత సిద్ధాంతాలను, భాషాశాస్త్రాన్ని ఒక్కముక్కలో చెప్పవలసి వస్తే భారతి విజ్ఞానశాస్త్రాలలో దేన్ని అధ్యయనం చేయదలచినా, సంస్కృతభాషను అధ్యయనం చేయవలసిందే, ఆయాశాస్త్రాల అధ్యాయం సంపూర్ణమైనట్టిదని అనిపించుకోదు.

సంస్కృతానికి పరిమితులు

అయితే, ప్రస్తుత పరిస్థితులలో సంస్కృతభాషకుపున్న పరిమితులను కూడా మనం దృష్టిలోపుంచుకోవాలి సర్వభాషాభివృద్ధికనకు ఉపయోగపడే భాషగా సంస్కృతం ఏనాడో అంతరించింది. సంస్కృత భాషలో గ్రథితమైవున్న ఉదాత్త భావాలను ఉద్దీపన మనుపనుమహా కావ్యకులు "చాలామంది తీర్చించున్నప్పటికీ, వాటి తమ భావప్రకటనకు నిత్యవ్యవహారాలలో ఆంగ్లభాషను గాని, ప్రాంతీయ భాషనుగాని ఆసరా రించడమే పరిపాటి అయింది. సంస్కృత పండితుల సభలకు పరిమిత సంఖ్యలో మాత్రమే ప్రేక్షకులు హాజరవుతుంటారు. అనాటి కాశాడు ఈ సంఖ్య మరీ క్షీణించిపోతున్నది. పైగా, యీ మధ్య సంస్కృతభాషలో వచ్చిన స్వతంత్రరచనలు కూడా అత్యల్పమనే, అనలేకపోనే చెప్పాలి.

విజ్ఞానఖని

ఇన్ని అవధులు, పరిమితులు వున్నప్పటికీ, సంస్కృత భాషను అందరూ విధిగా అధ్యయనంచాలనే జాబితాకు. సంస్కృత భాష భారతజాతి పాలిటికి అమూల్యమైన విజ్ఞానఖని మన మన సమస్త సంస్కృతి అందులో మూర్తిగొన్నది. సంస్కృత సాహిత్యంలో వర్ణించిన సంఘటనలు, సౌజనులు, అలంకారాలు నీతి భారతీయుడి మనోభావాలను ప్రోగుతో లూగిస్తవి. ఈ విధంగా సంస్కృతం నేటికి మనదేశంలోని ఇతర భాషల వికాసానికి, అభివృద్ధికి ఎంతో సహాయపడుతున్న అమూల్యమైన ఖని అనే చెప్పాలి.

ఈనాడు మనం ఆరాధిస్తున్న దేవతలు, దేవుళ్లు అందరూ పురాణాలలో పేర్లొన్నవే. సాంస్కృతికంగా, భాషా విషయికంగా, మూలికంగా, మన విషయంగా ఈనాటికి సంస్కృతం భారతీయులందరికీ అత్యంత ఉపయుక్తమైన భాష అన్నది నిస్సందేహం. ఇంతి ప్రయోజనకరమైన సంస్కృతభాషను అధునిక సాంస్కృతిక వ్యవస్థతో ఏ విధంగా సమన్వయం చేయడమన్నది ప్రశ్న, అసంస్కృతభాషకు ఏ స్థానం ఇవ్వవలసివుంటుందన్నది మరో ప్రశ్న.

ప్రధానసిద్ధాంతాలు చెడరాదు

వైజ్ఞానిక రంగానికి చెందిన ప్రతి శాఖలలోనూ పాత సంప్రదాయాలను, కొత్త పోకడలను మధ్య ప్రస్తుతం ఒక విధమైన వైరుధ్యం ఏర్పడివున్నది. భారతీయ సంస్కృతిలోని ప్రధానమైన మూలసిద్ధాంతాలకు భంగంరాకుండా పాతకొత్తల మేలుకలయికను సాధించడానికి మనం కృషిచేయాలి. ఈ కృషిలోనే సంస్కృతి భాష అధ్యాత్మిక సంబంధమైన ప్రముఖ పాత్రను నిర్వహించవలసి వుంటుంది.

సంస్కృతభాష మన గౌరవించే మన సత్యాన్ని ప్రతి భారతీయుడూ ఇష్టపడా అలవరచుకోవాలి. దాని అమూల్య ప్రభావాన్ని గమనించి దాని ప్రయోజనాన్ని అనుభవానికి తెచ్చుకోవాలి.

సంస్కృత భాషా భాగ్యం పట్ల, వ్యాప్తిపట్ల ఎక్కువమంది శ్రద్ధవహించాలి మన సంస్కృతిలో సంస్కృత భాషది అతిశిష్ట స్థానమనే భావ మైత్రి వ్యాప్తిని అందరి మనస్సులలో మనం కలకాలం నిలిపి వుండేటట్లు చేయాలి.

సంస్కృతభాషాభ్యాసం ఒక్కమన శ్రేయస్సుకేగాక పరలోకానికి శ్రేయస్సుకూడా కలగజేయగలదనే విషయాన్ని మరవకూడదు. ఇట్టి భాషాభ్యాసానికి సులభతరమైన, అధునిక పద్ధతులను అవలంబించడం అవసరం. సంస్కృత భాషాభ్యాసం చాలా కష్టతరమైనదనే పాత భావానికి తావులేకుండా చేయాలి

జయకర భాషా సంఘర్షణ

ఈనాడు భాషా సంఘర్షణ భయంకరమైన ధోరణిలోనే పొగుతున్నది ఈ సంఘర్షణలో సంస్కృత భాషకూడా చిక్కుబడి వున్నది. సంస్కృతభాష విశిష్టమైనదనీ, నేటి విద్యావిధానంలో స్థానం పొందించడానికి పెనగులాడుతున్న ఇతర భాషలను, ఈ సంస్కృత భాషనూ ఒకే విధంగా పరిగణించకూడదనీ అభిప్రాయం గ్రహిస్తున్నట్లు కనబడదు. మన అవగాహనపంపదలో సంస్కృతభాష ఒక భాగమనే విషయాన్ని మన ప్రాంతీయ భాషలకు గౌరవ ప్రదమైన ప్రతిపత్తిని, భావకళలతను, మనసంపదను, ఉద్విగ్నతను ప్రసాదించిన భాష అనీ మరువకూడదు. దేశభాషలలో రచన చూగించే ప్రతిరచయితా సంస్కృత భాషా జ్ఞానంతో తప్పక ఉత్తేజం రచయితగా రాణించగలుగుతాడు. సంస్కృత భాష పై ఆధారపడి వర్ధిల్లే వివిధ దేశ భాషలమధ్యా సోదర సమైక్యభావాలు, పన్ని హిత సంబంధాలు మరింత గా అభివృద్ధి పొందడానికి అవకాశం వుంటుంది. అందుచేత విద్యావిధానంలో సంస్కృత భాషకు స్థానం కల్పించడమనే విషయాన్ని ప్రతిభావంతులు ఇవ్వడమేవలే చిన్న మాటతో చూడకూడదు. ఈ దృక్పథంతో విషయాన్ని పరిశీలించినటయి లేదా సమంజసమైన నిర్ణయానికి సులభంగా రాగలదనే నా విశ్వసించవచ్చును"

భండార్కార్ ప్రాచ్యవిద్యా పరిశోధనా పరిషత్తు

ప్రాచ్య విద్యలలో పరిశోధనలు చేసిన వారికి అవసరమైన పుస్తకాలు కల్పించుకూ॥ శ్రీ ఆర్. జి. భండార్కర్ కు స్మారక చిహ్నంగా ప్రాచ్య విద్యాకేంద్రాన్ని నెలకొల్పాలనే అభిప్రాయం 1915 జూలై 6 వ తేదీ పూనాలోని అనంద్రాశ్రమంలో జరిగిన సభలో మొట్టమొదట వచ్చింది. ఈ కృషికి ప్రజలప్రోత్సాహం, ప్రభుత్వం పాను భూతి శతాలు" కైవసలుగుల మహకారమూ లభించి॥ వి. కె. రాజ్వాడే అధ్యక్షతన కార్యరూపం దాల్చింది. శ్రీ భండార్కర్ 80 జన్మదినోత్సవమైన 1917 జూలై 6 వ తేదీన ఈ విద్యాలయానికి లార్డ్ విల్లింగ్డన్ ప్రారంభోత్సవం చేశారు. అయనే ఈ కేంద్రం మొదటి అధ్యక్షుడుగా ఎన్నుకున్నారు.

గ్రంథాలయం పుట్టుక

శ్రీ రామకృష్ణగోవింద భండార్కర్ కృషులు మిత్రుల తరఫున లార్డ్ విలింగ్డన్ శ్రీ భండార్కర్ కోరి వ్యాపకపంపుటిని బహుమానంగా చేసారు. అంగుకు కృతజ్ఞతగా శ్రీ భండార్కర్ సొంత ప్రాచ్యగ్రంథాలూ పత్రికలనూ ఇంకా మరికొన్ని పుస్తకాలూ ఆ కేంద్రానికి ఇచ్చివేశారు. ఆవిధంగా కేంద్రం కాలాను గ్రంథాలయానికి పాండి ఏర్పడింది.

ఈ కేంద్రంలో ప్రాచ్య విద్యా విషయక పరిశోధనలు అభివృద్ధి చెందనవి. క్రమంగా ప్రాచ్యవిద్యా పరిశోధనా కేంద్రంగా రూపొందింది.

గత 37 సంవత్సరాలుగా యీ కేంద్రంలో భారతీయ పండితులు మహాభారతం గురించి పరిశోధన చేసి విలువైన కాగ్రత్తలతో కూడిన వ్యాఖ్యానాన్ని సమన్వితమైన మహాభారత గ్రంథం వెలువరించడానికి అవిరళ కృషి సాగిస్తున్నారు.

ఈ కృషి సఫలమైతే ప్రాచ్యవిద్యా పరిశోధనా రంగంలో ఈ కేంద్రం అపూర్వకృషి చేసినది కాగలదు ఈ కృషి పూర్తిఅయితే డాక్టర్ వి. ఎస్. సుక్తాంకర్, డాక్టర్ ఎస్. కె. బేల్వాల్కర్ మొదలైన మేధావంతులనూ, ఇందుకు చేయూతనిస్తున్న దాతలను ప్రశంసించవలసి ఉంటుంది. ఈ పరిశోధన కృషికి సుమారు రూ 15 లక్షలు అవుతుంది. అయోధ్య రాజా పాహెబ్ యూ లక్ష విరాళం ఇచ్చారు. అందుకాయనను ప్రశంసించాలి అంతే గాక అయన ఈ కృషికి అండదండగా నిలచి 1919 ఏప్రిల్ మొదటి తేదీన శ్రీ భండార్కర్ చేత దీనికి ప్రారంభోత్సవం చేయించారు. అయా ధ్యక్షబాబు 1951 ఏప్రిల్ లో మరణించగా అయన జ్ఞాపకం చేసిన మొత్తంలో ఇంకా ఇవ్వవలసిన రూ 40 లక్షలూ వాయిదాలు వారీగా భారత ప్రభుత్వం ఈ కేంద్రానికి ఇస్తున్నారు.

ఇంతవరకూ ఈ కేంద్రం 9190 పేజీల మహాభారతాన్ని ప్రకటించారు. ఇంతవరకూ వెలువడిన పర్వాల వివరాలివి:

(1) ఆదిపర్వం డా॥ వి. ఎస్. సుక్తాంకర్ (2) సభాపర్వం డా॥ ఎఫ్. ఎడ్గర్టన్ (3) అరణ్యపర్వం డా॥ వి. యస్. సుక్తాంకర్ (4) విరాట్‌పర్వం డా॥ రఘువీర్ (5) ఉద్యోగపర్వం డా॥ ఎస్. కె. బే (6) భీష్మపర్వం డా॥ యస్. కె. బేల్వాల్కర్ (7) ద్రోణపర్వం డా॥ యస్. కె. బే. ఇందులో 3 భాగాలు ప్రచురితమైనవి. మరో భాగం ప్రచురింపవలసి ఉన్నది. (8) కర్ణపర్వం డా॥ పి. యల్. వైద్య (9) శాంతిపర్వము డా॥ ఎస్. కె. బేల్వాల్కర్. ఇందులో 3 భాగాలు ప్రచురించారు. మరో భాగం ప్రచురింపవలసి ఉన్నది.

ఈక్రింది పర్వములు యింకా అసంపూర్తిగా ఉన్నవి.

(1) శల్యపర్వము-డా॥ ఆర్. ఎన్. దండేకర్-అచ్చవుతున్నది. (2) పేషిక పర్వము- ఆచార్య హెచ్. డి. వెలంకర్-సిద్ధమౌతుంది. (3) స్త్రీ పర్వము-డా॥ వి. జి. పరంజపే-అచ్చవుతున్నది. (4) అశ్వమేధిక పర్వం-శ్రీ ఆర్. డి. కర్మార్కర్ అచ్చువేయ్యటానికి సిద్ధంగా ఉన్నది. (5) అనుశాసన పర్వము డా॥ ఆర్. యన్ దండేకర్-అచ్చువ ఇవ్వవలసిన ప్రతిని సిద్ధంచేస్తున్నారు.

హరివంశము

ఈ విధంగా వచ్చే అయిదారు సంవత్సరాలలో మనుగ్రహమైన మహాభారతం ఈ కేంద్రం నుంచి వెలువడుతుంది. మహాభారతంలోని భీష్మ పర్వమని వినుకొక్కన హరివంశమును ప్రచురించాలని పరిశోధకాశేంద్రం నిర్వాహకులు ఇటీవలనే నిర్ణయించారు. ఈ కృషికి 1954 నవంబరు 19 వ తేదీన రాష్ట్రపతి డాక్టరు రాజేంద్రప్రసాద్ ప్రారంభోత్సవం చేశారు.

1919 నుంచి 1955 వరకూ మహాభారత గ్రంథానికిగాను ఈ కేంద్రం రూ. 10,59,800 ఖర్చు చేశారు. ఇందుకుగానూ రూ. 10,18,550 పేర కిందటగలిగారు. అంటే రూ. 40840

[7-వ పేజీ తరువాయి]

అందరకూ శ్రేయస్కరమయినది అందరకూప్రియముకాకపోవచ్చు

అభ్యాస వశమున సంస్కృతమును తలికవునని శ్రీ వేలూరిశివరామశాస్త్రి భావం

వ్యవహారము నడవను సంస్కృతి పల్లయను యావత్ భారతమును మన ఒక భాషకావలయా వనుట నిర్వాదము, కాని 'ఆభాష యేదో' అని ప్రశ్నించు నెడల తెలుగువారు తెలుగందురు, అరవవారరవమందురు, వంగీయులు వంగమందురు. ఈరీతిగా ఏదేశము వా రాదేశభాషయే భారతభాష కావలయునని సమాధానము చెప్పుదురు. ఇటువలె చెప్పుటకు మమత్వ మొక కారణము, అన్యభాషపరిశ్రమవలన భయమింకొక కారణము.

హిందీ

బ్రిటిషువారి యేలుబడిక్రింద దేశమంతయు దిక్కులేని స్థితిలో నున్నప్పుడు తాను సుజరాతీయైనను గాంధీజీ 'హిందీ రాష్ట్రభాషయగుటకు మేలని చెప్పెను. దీనికనుసరించి వెంటనే తొలుకారణం హిందీ మాటలాడువారి సంఖ్య బాహుళ్యము. కాని మనవల్లనుల విశ్వమునకనుసరించి అంతర్జాతీయవ్యవహార సిద్ధిని గూడ ఇది కారణమని తరువాత మనకు తోచకపోదు. జాతి స్థితిగతులను బట్టి కాలాధిక జాయక లందినను గాంధిజీ మాటలోనిసారమును గ్రహించిరి. దాక్షిణాత్యులలో కడుకొలదిమను కొత్త రాష్ట్రములలో కొంచె మెక్కువమను దీనికి కృషిజరిగెను. నేటికిని ఇది సాగుచున్నది.

స్వాతంత్ర్యానంతరము

బ్రిటిషువారు తొలగిరి, భారతము స్వతంత్రమాయెను. పరిపాలనకు చట్టమేర్పడెను. క



నేపాల్ రాజు శ్రీ మహేంద్ర వీర్ విక్రం, ఆయన భార్య ఈనెల 7 వ తేదీన రాజఘాట్‌కు వెళ్లి మహాత్ముని పుష్పాంజలి ఘటించారు.



నేపాల్ రాజు శ్రీ మహేంద్ర, ఆయన పతి, ఈనెల 6 వ రాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్‌ను కలుసుకొన్నారు.

తిరుపతి వైశ్యసంఘం ఇటీవల శ్రీ శెట్టూరుల వెంకటేశ్వర గుప్తకు రు 1116 ఇచ్చి సన్మానించారు (కుడినుండి ఎడమకు) శ్రీయుతులు వెంకటేశ్వరగుప్త, అధ్యక్షులు శ్రీ బి. ఆర్. పలపతిరావు (అడిషనల్ జడ్జి), పంకా వెంకటేశ్వర్లు, కుందూరి పార్థసారథి

కర్నూలులో జరిగిన అఖిల భారత సహకార వారోత్సవసభను గవర్నర్ శ్రీ సి ఎం త్రివేది ప్రారంభించారు. సహకారమంత్రి శ్రీ సంజీవయ్య అధ్యక్షత వహించారు ఈ చిత్రంలో నిలచియున్నవారు ఆంధ్రరాష్ట్ర సహకార సంఘాధ్యక్షుడు శ్రీ పల్లి శివరావు

గుంటూరు ఎన్ వి. ఆర్ అండ్ సన్స్ క్లబ్‌లో కంట్రాక్ట్ బ్రిడ్జి టూర్నమెంటులో నెగ్గినవారికి జిల్లాకలెక్టరు పరి శ్రీమతి ప్రమీలా భగవాన్ దాస్ బహుమతులు పంచిపెట్టారు.

రాధాకృష్ణులు-ఉద్యానవనంలో 18 వ శతాబ్దపు కాంగ్రా చిత్రం.



షిరాయినగర్ (మద్రాసు)లో ఇటీవల సాయిబాబా సమాధి దినోత్సవం జరిగింది. భక్తకోటయ్యగారివద్ద మద్రాసు గవర్నరు శ్రీ శ్రీ ప్రకాశ ఊది, తీర్థం పుచ్చుకున్నారు.

గుంటూరు 'త్యాగబ్రహ్మ గానసభ' శ్రీ పి. రాజమన్నారును సన్మానించిన సందర్భంలో భరతనాట్యం చేసిన కుమారి కొంపిరాజకుమారి.

భండార్కర్ పరిశోధనా పరిపత్తు

తిక్కు పగుయున్నమాట

ప్రాచ్యవిద్యా మహాసభలు

ఏటేటా అఖిలభారత ప్రాచ్యవిద్యా మహాసభలను ఏర్పాటు చేయుటం ద్వారా గూడా ఈ కేంద్రం ప్రాచ్య విద్యలకు ప్రోత్సాహమిస్తున్నది. మొదటి అఖిలభారత ప్రాచ్య విద్యా మహాసభ 1919 లో సర్ భండార్కర్ అధ్యక్షతన జరిగింది. 18 వ మహాసభ డిసెంబరులో అన్నామలైలో జరగనున్నది. ఈ మహాసభలు దేశంలోని వివిధ ప్రాంతాలలోనూ జరపడం ద్వారా ఆయా ప్రాంతాలలోని పండితులకు ఒకరితో మరొకరికి పరిచయం ఏర్పడుతున్నది. ఈ మహాసభ కేంద్ర కార్యాలయం ప్రాచ్య విద్యాపరిశోధన కేంద్రంలోనే ఉన్నది. ఇటువంటి మహాసభలవల్ల దేశంలోని పండితులు ఒకరి పొకరు తెలుసుకొని, ఒకరు చేస్తున్న పరిశోధన మరొకరు చేయకుండా పరోక్ష అంశంపై పరిశోధన సాగించే పొకర్యం ఏర్పడింది.

వ్రాతప్రతుల శాఖ

ఈ పరిశోధనా కేంద్రంలోని పండితుల ఉపయోగార్థం 1918 లో బొంబాయి రాష్ట్రప్రభుత్వం 30 వేల సంస్కృత ప్రతులను ఈ కేంద్రానికి ఇచ్చారు యోగ్యులైన పరిశోధన చేయగోరే పండితులకు అరువుగా వాటిని ఇస్తారు ఈ వ్రాతప్రతుల వివరాలను తెలిపే పట్టిక గ్రంథాలను అచ్చువేయిస్తున్నారు ఇంతవరకూ 16 పుస్తకాలు అచ్చయినవి మొత్తం 45 పుస్తకాలవుతవి డబ్బు వీలునుబట్టి మిగతా భాగాలు అచ్చువేయిస్తారు మిగతా భాగాలను అచ్చువెయ్యడానికి రూ 1 లక్ష 60 వేలు అవుతుందని అంచనా ఇంతవరకూ అచ్చయిన భాగాలకు సుమారు రూ. 87 వేలు అయింది 7 వేల పేజీలు అచ్చువేయించారు. భారత ప్రభుత్వ ప్రాచ్య గ్రంథ శాఖ డైరెక్టరు మరో 400 వ్రాతప్రతులను ఈ కేంద్రానికి ఇచ్చారు ప్రొఫెసర్ డి డి కోశాంబి తిరోగిండి జాపకార్థం ఇటీవలే 50 టికెట్ భోష వ్రాతప్రతులను బహూకరించారు.

ఈశాఖ నిర్వహణకు బొంబాయి రాష్ట్రప్రభుత్వం పాలుకు రూ 3 వేలు ఇస్తున్నారు.

ప్రచురణ శాఖ

బొంబాయి ప్రభుత్వం విద్య సంస్కృతి-ప్రాకృతి ప్రచురణ శాఖను 1918 లో ఈకేంద్రానికి స్వాధీనం చేశారు ఆశాఖ అధ్యక్షుడు అనేక గ్రంథాలు వెలువడినవి ఈశాఖ 'అనల్స్' అనే త్రైమాసిక పత్రికను ప్రకటిస్తున్నారు ఇంతవరకూ 85 సంపుటాలు వెలువడినవి 86 వ సంపుటం అచ్చవుతున్నది. 1925 లో నే ఈకేంద్రం సాంతి ముద్రణాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈశాఖకు బొంబాయి ప్రభుత్వము పాలుకు రూ 12 వేలు ఇస్తున్నారు.

తన పేరున ఈ కేంద్రానికి అతిథిగృహం కట్టించేందుకు సైదాంపవాలు రూ 82 వేలు ఇచ్చారు. ఆడబ్బుతో నిర్మించిన అతిథిగృహంలో ఈ కేంద్రంలో పరిశోధన చెయ్యడానికి వచ్చే పండితులు బసచేస్తారు.

ఈ కేంద్రంలో అచ్చయ్యే గ్రంథాలన్నింటినీ భిద్రం చెయ్యడానికి ముద్రణాలయానికి అనుబంధంగా 1931 లో రెండు కొత్తదిక్కవాలను నిర్మించారు

ఈ కేంద్రం ఆశయాలకు అనుగుణంగా పట్టభద్రానంతర విభాగం పరిశోధన విభాగాలను 1927 లో ఏర్పాటు చేశారు 1927 నుంచి 1948 వరకూ ఈ విభాగం బొంబాయి విశ్వవిద్యాలయంతో సహకరించి సంస్కృతి, ప్రాకృతి భాషలలో పరిశోధనలు, ప్రాచ్యసంస్కృతి పరిశోధనల కొరకు వాలను ఏర్పాటుచేశారు

1948 లో పూనా విశ్వవిద్యాలయం ఏర్పడినందుతో ఈ భాగాలు ఆ విశ్వవిద్యాలయంలో చేరిపోయినవి. ఆ శాఖ డైరెక్టరుగా డా॥ ఎస్ కె బెల్వాల్కర్, ప్రాచ్యసంస్కృతిశాఖాధ్యక్షుడుగా డా॥ పి కె. గోడే నియమితులైనారు 1931 సూర్పిలో డా॥ బెల్వాల్కర్ పదవినుంచి విరమించి విశ్రాంతి తీసుకొనగా ప్రొఫెసరు కర్మార్కర్ ఆ శాఖ డైరెక్టరయినారు ఈ శాఖ పరిశోధనలు చేసిన విద్యార్థులకు పి హెచ్. డి. పట్టాలూ, ప్రభుత్వ విద్యావేతనం, సన్మాన వేతనాలు మొదలైనవి లభించినవి

పూనా ప్రాంతంలోని వ్రాతప్రతులను సేకరించి చేరుకుటంలో కొత్త శాఖను ప్రారంభించారు అపూర్వ ప్రతులను వివరించే పట్టికను అచ్చువేయించే ప్రతిని తయారు చేస్తున్నారు. ఈశాఖలభివృద్ధికి పూనా విశ్వవిద్యాలయం రూ 1 వేలు అదనంగా మంజూరు చేశారు. పుస్తకాలు కొనడానికి ఈ శాఖ సుమారు రూ 10 వేలు వెచ్చించారు. భారత ప్రభుత్వము, బొంబాయి రాష్ట్రప్రభుత్వమూ, పూనా విశ్వవిద్యాలయమూ ఈ శాఖకు ధన సహాయం చేస్తున్నాయి.

శ్రీమతి సుధా జోషికి పదేళ్ల శిక్ష

జాపంత్వాడీ, నవంబరు 8: గోవా జాతీయ కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి సుధాజోషీకి సైనిక విచారణ సంఘం పదేళ్ల కఠిన కారాగార శిక్ష విధించినట్లు వార్త వచ్చింది

జోషికు 20 ఏళ్ళ క్రితం జోయ్ చొప్పున రెండేళ్లు జరిమానా (సుమారు రు 2400 విధించారట. శ్రీమతి జోషి తరలే గోవా వర్తక కుమారి కుముదిని పైంగాంకర్, శ్రీ శ్రీపాద్ ధోండ్ లకు, మరి ముగ్గురికీకూడా ఈ విచారణ సంఘం 6 నుండి పదేళ్ళ వరకూ కఠిన కారాగారం విధించారనీ, పదిమందికి 15 ఏళ్ల వరకూ రాజకీయ హక్కులు లేకుండా చేశారనీ కూడా తెలిసింది.

ఈ ఎనిమిదిమందీ కూడా, ఈ నిర్ణయాలపై విచారణ సమయంలో ఉన్నత సైనిక విచారణ సంఘానికి అప్పీలు చేసుకో నిశ్చయించారని గోవా రేడియో ఇవాళ ప్రకటించింది.

కుమారి పురిసీలోకర్‌కు 8 ఏళ్ల కఠిన కారాగారశిక్ష పడిందనికూడా ఈ రేడియో తెలిపింది.

శ్రీమతి సుధాజోషి, అస్వస్థతవల్ల ప్రస్తుతం పాంజిం ఆస్పత్రిలో ఉంటున్నట్టు ఇవాళ వార్త వచ్చింది.

శ్రీ వేలూరు శివరామ శాస్త్రి అభిప్రాయం

(7 వ పేజీ తరువాయి

కాపిగాని బిందు కొమరి యేదేనిగాని మూడు స్థూత్రములతో ముడిపడుచుకా?

వ్యాకరణము కరగును

కృతిద్ధిత లింగమించు నిఘంటువు అనియే వ్యాకృతిలో పాఠాలు ధాతు ధాతుభాగములు కూడి సంగ్రహింపవలను సంస్కృతము నవశ్య పాఠ్యము చేయుచో వ్యాకరణము కరగిపోవును. ఇదియేరహస్యము ఈవిషయము ప్రజలకు తెలియవలెను. తెలుపవలెను ఎక్కువమంది ప్రజలు ఇందుల కంగీకరింపరని అనుకొనరాదు అటులని దీనిని వారిమెడకును తగిలింపరాదు. క్రమశిక్షణచే అలవరిచికొనదగిన విషయములను ప్రజలలో ఎక్కువమంది స్వీకరింతురా? 'నిక్కము పలుకుము, నీపాటుల వాడు నీతోపాటువాడు' అను సత్యార్థములను ఎక్కువమంది ప్రజలచే అవలంబింపజేయ నెవరికరము? ఏప్రభుత్వము తరము? అటులని దీనిప్రచారము చేసుమహాత్ముడేకాదు—మరిగూడ ఏ పనూ గుడు మాత్రముమాత్రమే? ఇట్లీయడి మనము చూడవలయున దెక్కువమంది శ్రేయముకొరకు అందరియు శ్రేయము సంస్కృతము నవశ్యపఠనీయము గా చేయునిది ఎక్కువమందికి దీనిమాతృమూర్తిగోదరముకొరకు దీనిలక్ష్యతి తెలియునిదే ఎక్కువమంది దీని జాడ దింపరు పెండ్లికొనిదే పిచ్చికుదరదు. పిచ్చికుదరనిదే పెండ్లికొరదు.

Printed and Published for Nageswara Rao Estates Ltd by S RadhaKrishna at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty St, Madras-1. Editor: S. Sambhu Prasad.

అమ్మ ఇట్లు చెప్పుచున్నది

డ్యూమెక్స్ సువాసనైనది మరియు తాజా మైనది ఎందుకనగా అది వేక్యూం ప్యాక్ డబ్బాలలో నింపబడి వచ్చుచున్నది తెలివైన పని బిడ్డలు డ్యూమెక్స్‌నే కోరుదురు!

వారికి డ్యూమెక్స్‌ను యిచ్చి వారెట్లు పెరుగుదురో చూడండి!

DY 8 TEL

యీ తరుణికి శిశువుయొక్క జలుబులను త్వరితముగా నివారించును!

మీ బిడ్డయొక్క జలుబును త్వరితముగా నివారించుడు! వరుసగనున్నవి విక్స్ వేపోరబ్ను రొమ్ము మీదను, గొంతు మీదను రుద్దుడు హాయిగానుండు యీ ఆయింట్ మెంటునుండి వెడలు కొనగల వాయువులను మీ బిడ్డ పీల్చుట ద్వారా, ఆపిరి ధారాళముగా ఆడుతూ, దగ్గు శాంతించును అదేసమయములోనే చర్మము ద్వారా వేపోరబ్ వ్యాపించి, రొమ్ము బిగింపును, బాధను తగ్గించును ఇట్లు ద్విగుణీకృతముగా పని చేయుటవలన జలుబు తరుచుగా మరువాతికి వస్తుగమగును!



విక్స్ వేపోరబ్

NAS 108